



తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక






హైదరాబాద్ సంపుటి:05 సంచిక :17 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ శుక్రవారం- 19 - సెప్టెంబర్- 2025


## నేపాల్ నూతన ప్రధానికి మోదీ ఫోన్.. అండగా ఉంటామని హామీ



- నేపాల్ తాత్కాలిక ప్రధాని సుశీల కర్కితో ప్రధాని మోదీ ఫోన్ సంభాషణ
- ఇటీవల ప్రాణనష్టంపై తీవ్ర సంతాపం వ్యక్తం చేసిన మోదీ
- శాంతి స్థాపన ప్రయత్నాలకు భారత్ మద్దతు ఉంటుందని స్పష్టం
- నేపాల్ జాతీయ దినోత్సవం సందర్భంగా ముందుగానే శుభాకాంక్షలు
- సంభాషణ ఆత్మీయంగా జరిగిందని 'ఎక్స్' వేదికగా వెల్లడి

2

# రాష్ట్ర విద్యా వ్యవస్థకు 2047 వరకు దిశా నిర్దేశం

పేదరికం లేకుండా చేసేందుకు కొత్త ఆయుధం పట్టుకున్న సీఎం రేవంత్ రెడ్డి!

- విద్యను అందించే లక్ష్యంతో రాష్ట్ర విద్యా విధానాన్ని రూపొందించాలని సీఎం
- రాష్ట్రంలో విద్యారంగంలో ఇప్పటివరకు చేసిన దానితో తాము సంతృప్తి చెందడం లేదు
- విద్యాభివృద్ధికి తీసుకునే రుణాలను ఎఫ్ఆర్బీఎం పరిమితి నుంచి తొలగించాలని కేంద్రాన్ని కోరాం
- ఇంజనీరింగ్ విద్యార్థులు లక్ష మందికి పైగా ఉత్తీర్ణులు అయితే వారిలో 10 శాతం మందికి కూడా ఉద్యోగాలు రావడం లేదు
- డిసెంబర్ 9న ఆవిష్కరించనున్న తెలంగాణ దార్శనికత పత్రం 2047 లో దీనికి కూడా ఒక అధ్యాయం కేటాయిస్తాం



హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు కొత్త ఆయు ధంగా విద్య తప్ప మరో ఆయుధం లేదని తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీ నివేదిక రూపకల్పన పైన మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి క్షేత్రస్థాయి పరిస్థితులకు, భవిష్యత్తు అవసరాలకు మిగతా..2లో

## స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది : మంత్రి సీతక్క



2లో

ప్రజల సంక్షేమం, అభివృద్ధి అందించడమే ధ్యేయమన్న మంత్రి

రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నప్పటికీ ప్రభుత్వాన్ని బద్నాం చేస్తున్నారని ఆగ్రహం

గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులమయం చేసిందని ధ్వజం

# చంద్రబాబు గారూ... మీకు అధికారం ఇచ్చింది ఇందుకేనా?: జగన్

- పేదల ఇళ్ల పట్టాల రద్దు చేస్తున్నారంటూ వైఎస్ జగన్ తీవ్ర విమర్శలు
- రిజిస్ట్రేషన్ చేసిన స్థలాలను వెనక్కి తీసుకునే అధికారం ఎవరిచ్చారని సూటి ప్రశ్న
- తమ హయాంలో 31 లక్షల పట్టాలిస్తే, ఇప్పుడు వాటిని లాక్కుంటున్నారని ఆరోపణ
- మిగిలిన ఇళ్ల నిర్మాణాన్ని ఎందుకు నిలిపివేశారని ప్రభుత్వాన్ని నిలదీత
- ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా నిరసనలకు సిద్ధం కావాలని పార్టీ శ్రేణులకు పిలుపు

ప్రభుత్వం పేదలపై కక్ష సాధింపు చర్యలకు



పాల్పడుతోందని, గతంలో తాము పంపిణీ చేసిన ఇళ్ల స్థలాల పట్టాలను రద్దు చేస్తోందని వైసీపీ అధినేత, మాజీ ముఖ్య మంత్రి జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పేదల సొంతింటి కలను నాశనం చేయడానికే చంద్ర బాబుకు ప్రజలు అధికారం ఇచ్చారా అని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఇది పేదలకు ఇచ్చే ప్రభు త్వం కాదని, వారికి ఉన్న వాటిని లాక్కునే 'రద్దుల ప్రభు త్వం' అని మరోసారి రుజువైందని ఆయన విమర్శించారు. గురువారం ఆయన విడుదల చేసిన మిగతా..2లో

## భారత్ కు ట్రంప్ బిగ్ రిలీఫ్..! భారీగా తగ్గబోతున్న సుంకాలు ?



2లో

సుంకాల మోత మోగిస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శాంతించారు

మారుతున్న పరిణామాల్లో భాగంగా సుంకాల తగ్గింపు, రద్దుకు తాజా ప్రతిపాదనలు

నవంబర్ 30 తర్వాత జరిమానా సుంకాలు ఉండవని తాను అంచనా వేస్తున్నట్లు ఆయన తెలిపారు.

ప్రస్తుతం 25శాతంగా ఉన్న ప్రతీకార సుంకాన్ని 10-15 శాతానికి తగ్గించవచ్చని అంచనా

## ప్రధాని మోదీపై షర్మిల తీవ్ర ఆరోపణలు

2



బీజేపీకి ఈసీ కీలుబొమ్మ అని షర్మిల మండిపాటు

దేశవ్యాప్తంగా పథకం ప్రకారం ఓట్ల చోరీ జరిగిందని ఆరోపణ

నకిలీ లాగిన్లతో ఓట్లు తొలగించడం ఉగ్రవాద చర్యతో సమానమని ఫైర్

## నవరాత్రుల వేళ భక్తులకు శుభవార్త.. తిరిగి ప్రారంభమైన వైష్ణో దేవి యాత్ర

2



- ప్రతికూల వాతావరణంతో నిలిచిన వైష్ణో దేవి యాత్ర పునఃప్రారంభం
- గురువారం ఉదయం నుంచి భక్తులకు అధికారుల అనుమతి
- హెలికాప్టర్ సేవలు కూడా తిరిగి మొదలు
- తొలిరోజే 3,500 మందికి పైగా భక్తుల దర్శనం
- నవరాత్రుల నేపథ్యంలో భారీగా తరలివస్తారని అంచనా

ఢిల్లీ : వరుస అంతరాయాల అనంతరం శ్రీ మాతా వైష్ణో దేవి యాత్ర ఈ రోజు తిరిగి ప్రారంభమైంది. ప్రతికూల వాతావరణం కారణంగా బుధవారం నిలిపివేసిన యాత్రను, వాతావరణం మెరుగుపడటంతో అధికారులు పునరుద్ధరించారు.

## జీఎస్టీ ఎఫెక్ట్: ఎక్కువగా కొనుగోలు చేసే 30 రకాల్లో 11 వస్తువుల రేట్లలో భారీ తగ్గుదల

2




వినియోగదారుడి నెలవారీ ఖర్చులో మూడో వంతుపై సానుకూల ప్రభావం

సగటు జీఎస్టీ రేటు 11 శాతం నుంచి 9 శాతానికి తగ్గే అవకాశం

చిన్న కార్లపై పన్ను 29 శాతం నుంచి 18 శాతానికి భారీగా తగ్గింపు

కంపెనీలు ప్రయోజనాన్ని బదిలీ చేస్తేనే వినియోగదారులకు పూర్తి లాభం

## బాబోయ్.. మళ్లీ మొదలైన కుండపోత వాన.! హెచ్చరికలు జారీ

2



హైదరాబాద్, : హైదరాబాద్ మహానగరాన్ని వానలు వదిలేలా కనిపించడం లేదు. బుధవారం కురిసిన వానకే నగరవాసులు ఉక్కిరిబిక్కిరయ్యారు. గంట వ్యవధి లోనే 10 సెం. మీలకు పైగా వర్ష పాతం నమోదైంది. దీంతో భారీగా వరద నీరు రోడ్లపై నిలిచింది. చాలా చోట్ల ఇళ్లలోకి కూడా నీరు వచ్చి చేరింది. ఇక గురువారం (సెప్టెంబర్ 18) సాయంత్రం నుంచి మిగతా..2లో

## మద్యం స్కాంలో వాస్తవాలు బయటపెడతాం : కొల్లు రవీంద్ర



- గత వైసీపీ ప్రభుత్వంలో మద్యం కుంభకోణం జరిగిందన్న మంత్రి కొల్లు రవీంద్ర
- నాసిరకం మద్యం సరఫరాతో ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీశారని ఆరోపణ
- కొత్త మద్యం పాలసీ చాలా పారదర్శకంగా ఉందని వ్యాఖ్య

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో భారీ మద్యం కుంభకోణం జరిగిందని, నాసిరకం మద్యాన్ని సరఫరా చేసి ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడారని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి మిగతా..2లో

# డబుల్ డిజిట్స్ సాధించే ఏకైక దేశం భారతదేశమే..

ఏపీ నుంచి అధికారులు వెళ్లి జీఎస్టీ 2.0 సంస్కరణలకు మద్దతు ఇవ్వాలి

తన రాజకీయ జీవితంలో మొదటిసారి ఇలాంటి జీఎస్టీ సవరణలు చూశానని చెప్పుకొచ్చారు సీఎం

ఏపీ నుంచి అధికారులు వెళ్లి జీఎస్టీ 2.0 సంస్కరణలకు మద్దతు ఇవ్వాలని ఆదేశించినట్లు చెప్పారు

రాష్ట్రప్రభుత్వాలకు జీఎస్టీ 2.0 సవరణలను వివరించిన తర్వాతనే ఆమోదించారు

కార్లు, ఏసీలు, ఫ్రిడ్జ్‌లు 28 నుంచి 18శాతం జీఎస్టీ తగ్గుతుంది

ఎంత ఇన్సెంటివ్స్ ఇస్తున్నామో అంత ప్రభావం జీఎస్టీ 2.0 సవరణల ఒక్క నిర్ణయం వల్ల వస్తుంది




రైట్ లీడర్, రైట్ టైమ్.. 2047లో ఫస్ట్ ప్లేస్‌లో భారత్:: సీఎం

అమరావతి, : జీఎస్టీ 2.0 సంస్కరణలను స్వాగతిస్తూ ఏపీ అసెంబ్లీలో చేసిన తీర్మానంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడారు. దేశంలో తొలిసారిగా జీఎస్టీ 2.0 సంస్కరణలపై ఏపీ శాసనసభ తీర్మానం చేసిందని తెలిపారు. జీఎస్టీ 2.0 కొత్త శ్లాబుల వల్ల జరిగే మిగతా..2లో

## జీఎస్టీ ఎఫెక్ట్: ఎక్కువగా కొనుగోలు చేసే 30 రకాల్లో 11 వస్తువుల రేట్లలో భారీ తగ్గుదల

దేశంలో వస్తు సేవల పన్ను (జీఎస్టీ) విధానంలో చేపట్టిన తాజా సంస్కరణల వల్ల సామాన్యులకు భారీ ఊరట లభించనుంది. వినియోగదారులు ఎక్కువగా కొనుగోలు చేసే 30 రకాల వస్తువుల్లో 11 వస్తువులపై పన్ను రేట్లు తగ్గనున్నాయి. దీనివల్ల పాలు, ప్రాసెస్ చేసిన ఆహారం వంటి నిత్యావసరాలతో పాటు వాహనాలు, బ్యూటీ సేవలు చౌకగా మారే అవకాశం ఉందని ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ క్రిసిల్ రేటింగ్స్ గురువారం విడుదల చేసిన ఒక నివేదికలో వెల్లడించింది. ఈ మార్పుల వల్ల ఒక సగటు వినియోగదారుడి నెలవారీ ఖర్చులో మూడో వంతుపై సానుకూల ప్రభావం పడుతుందని అంచనా. ఈ ప్రధాన వస్తువులపై ప్రస్తుతం సగటున 11 శాతంగా ఉన్న జీఎస్టీ కొత్త విధానంలో 9 శాతానికి తగ్గుతుందని క్రిసిల్ లెక్కగట్టింది. ముఖ్యంగా తక్కువ, మధ్య ఆదాయ వర్గాల వారికి ఈ తగ్గింపు ఎంతగానో మేలు చేస్తుందని నివేదిక పేర్కొంది. అనేక గృహోపకరణాలు, ఆహార పదార్థాలపై పన్ను 0 శాతం లేదా 5 శాతం శ్లాబులోకి రావడంతో వారి కొనుగోలు శక్తి పెరుగుతుందని తెలిపింది. ముఖ్యంగా కార్ల రంగంలో జీఎస్టీ రేట్లు గణనీయంగా తగ్గాయి. ఎంట్రీ లెవల్ చిన్న కార్లపై పన్ను 29 శాతం నుంచి ఏకంగా 18 శాతానికి తగ్గింది. దీనివల్ల ఈ కార్ల ధరలు సగటున 8 నుంచి 9 శాతం వరకు తగ్గే అవకాశం ఉంది. అదేవిధంగా, ప్రీమియం కార్లపై పన్ను 50 శాతం నుంచి 40 శాతానికి తగ్గగా, మధ్యశ్రేణి ఎస్‌యూవీల ధరలు 3.5 శాతం, ప్రీమియం ఎస్‌యూవీల ధరలు 6.7 శాతం మేర తగ్గుతాయని అంచనా వేసింది. అయితే, ఈ పన్ను తగ్గింపు ప్రయోజనాన్ని ఉత్పత్తిదారులు ఎంతవరకు వినియోగదారులకు బదిలీ చేస్తారన్న దానిపైనే ధరల తగ్గుదల ఆధారపడి ఉంటుందని క్రిసిల్ స్పష్టం చేసింది. ఈ ప్రభావం ఈ ఆర్థిక సంవత్సరంతో పాటు వచ్చే ఆర్థిక సంవత్సరంలోనూ కొనసాగవచ్చని పేర్కొంది. ఈ జీఎస్టీ హేతుబద్ధీకరణ ద్వారా సరళమైన పన్ను విధానం ఏర్పడటంతో పాటు, ధరలు తగ్గడం వల్ల వినియోగం పెరిగి ఆర్థిక వ్యవస్థకు ఊతం లభిస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## బాబోయ్.. మళ్లీ మొదలైన కుండపోత వాన.! హెచ్చరికలు జారీ

మొదటి పేజి తరువాయి

నగర వ్యాప్తంగా భారీ వర్షం మళ్లీ మొదలైంది. పలు ప్రాంతాల్లో వరద నీటి ధాటికి మనుషులు గల్లంతవుతున్నారు. ఉదయం నుంచి ఎండగా ఉన్నా.. మధ్యాహ్నం ఉంచి సడెన్‌గా భారీ వర్షం కురుస్తుంది. ఎల్బీ నగర్, వనస్థలిపురం, నాగోల్, బంజారాహిల్స్, అమీర్‌పేట్, పంజాగుట్ట తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోంది. ఉదయం ఎండగా ఉన్నప్పటికీ మధ్యాహ్నం నుంచి వర్షం కురుస్తుండటంతో విచిత్ర పరిస్థితి నెలకొంది. ఇవాళ సాయంత్రం మొదలైన వర్షం రాత్రికి సిటీ మొత్తానికి వ్యాపించే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు భావిస్తున్నారు. దీంతో ఈ రాత్రి కూడా కుండపోత వర్షం తప్పేలా లేదని జనాల్లో ఆందోళన మొదలైంది. దీంతో ఆఫీసుల నుంచి ఇళ్లకు వెళ్లే ఉద్యోగులు త్వరగా వెళ్లడం మంచిదని వాతావరణ నిపుణులు సూచిస్తున్నారు. మరోవైపు బుధవారం కూడా సాయంత్రం 6.30 గంటల నుంచే నగరంలో వర్షం మొదలై అర్ధరాత్రి వరకు నాన్?స్టాప్‌గా?వాన కురిసింది. ముషీరాబాద్‌లో అత్యధికంగా 18.43 సెంటీమీటర్ల వర్షాపాతం నమోదైంది. సికింద్రాబాద్‌లో 13 సెం.మీ, శేరిలింగంపల్లిలో 12.6 సెం.మీ, చందానగర్‌లో 11.2 సెం.మీ, లింగంపల్లిలో 10.7 సెం.మీ, జూబ్లీహిల్స్‌లో 8.9 సెం.మీ, ఖైరతాబాద్‌లో 8.5 సెం.మీ వర్షపాతం నమోదైంది. నగరంలోని రోడ్లన్నీ వాన నీటితో మునగడంతో ఎక్కడికక్కడ ట్రాఫిక్ నిలిచిపోయింది. గంటల తరబడి ట్రాఫిక్ జామ్‌లో చిక్కుకుని జనం నానాఇబ్బందులు పడ్డారు.

## నవరాత్రుల వేళ భక్తులకు శుభవార్త.. తిరిగి ప్రారంభమైన వైష్ణో దేవి యాత్ర

మొదటి పేజి తరువాయి

దీంతో భక్తులు, స్థానిక వ్యాపారులు ఊపిరి పీల్చుకున్నారు. గురువారం ఉదయం 6 గంటల నుంచే యాత్రకు భక్తులను అనుమతించారు. బేస్ క్యాంప్ నుంచి ఆలయం వరకు అన్ని సౌకర్యాలు అందుబాటులోకి తెచ్చినట్లు శ్రీ మాతా వైష్ణో దేవి పుణ్యక్షేత్ర మండలి (%వాపీఎణుదీ%) అధికారులు తెలిపారు. పొగమంచు కారణంగా తాత్కాలికంగా నిలిచిపోయిన హెలికాప్టర్ సేవలను కూడా తిరిగి ప్రారంభించారు. తొలిరోజే 3,500 మందికి పైగా భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారని, ఉదయం నుంచి భక్తుల రాక నిరంతరాయంగా కొనసాగుతోందని వారు వెల్లడించారు. గతంలో వాతావరణం అనుకూలించకపోవడంతో ఈ యాత్రకు పలుమార్లు అడ్డంకులు ఎదురయ్యాయి. ఆగస్టు 26న యాత్రను నిలిపివేసిన రోజే, మార్గమధ్యంలో కొండచరియలు విరిగిపడి 34 మంది యాత్రికులు మరణించిన విషాద ఘటన చోటుచేసుకుంది. ఆ తర్వాత 22 రోజుల విరామం అనంతరం నిన్న యాత్రను పునరుద్ధరించినా, వాతావరణం మళ్లీ క్షీణించడంతో వెంటనే నిలిపివేయాల్సి వచ్చింది. ఈ నెల 22 నుంచి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో రాబోయే రోజుల్లో భక్తుల రద్దీ భారీగా ఉంటుందని ఆలయ మండలి అంచనా వేస్తోంది. "యాత్ర పునఃప్రారంభం కావడం మనందరి విశ్వాసానికి, దృఢ సంకల్పానికి నిదర్శనం. భక్తుల భద్రత, సౌకర్యాలకే మా ప్రథమ ప్రాధాన్యత" అని రిజిస్ట్రేషన్ కౌంటర్‌లోని ఓ అధికారి వ్యాఖ్యానించారు. యాత్ర సజావుగా సాగేందుకు భక్తులు అన్ని మార్గదర్శకాలను, వాతావరణ సూచనలను తప్పనిసరిగా పాటించాలని ఆలయ మండలి విజ్ఞప్తి చేసింది.

## నేపాల్ నూతన ప్రధానికి మోదీ ఫోన్.. అండగా ఉంటామని హామీ

కష్టకాలంలో ఉన్న పొరుగు దేశం నేపాల్‌కు భారత్ సంపూర్ణ మద్దతు ఇస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హామీ ఇచ్చారు. ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వ నూతన ప్రధానిగా నియమితులైన సుశీల కర్కితో ఆయన ఫోన్‌లో మాట్లాడారు. ఈ సంభాషణ ఎంతో ఆత్మీయంగా, భరోసా ఇచ్చేదిగా జరిగిందని ప్రధాని మోదీ తెలిపారు. ఇటీవల నేపాల్‌లో జరిగిన నిరసనలు, సంభవించిన ప్రాణనష్టం పట్ల ప్రధాని మోదీ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ క్లిష్ట సమయంలో నేపాల్‌కు అండగా నిలుస్తామని, అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని ఆయన స్పష్టం చేశారు. నేపాల్‌లో శాంతి, స్థిరత్వాన్ని పునరుద్ధరించేందుకు సుశీల కర్కి చేస్తున్న ప్రయత్నాలకు భారత్ పూర్తి అండదండలు అందిస్తుందని ఆయన పునరుద్ఘాటించారు. ఈ సంభాషణ వివరాలను ప్రధాని మోదీ స్వయంగా 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. "నేపాల్ తాత్కాలిక ప్రభుత్వ ప్రధాని సుశీల కర్కితో ఆత్మీయంగా మాట్లాడాను. ఇటీవల జరిగిన ప్రాణనష్టంపై నా ప్రగాఢ సానుభూతిని తెలియజేశాను. శాంతి, స్థిరత్వాన్ని నెలకొల్పే ఆమె ప్రయత్నాలకు మా సంపూర్ణ మద్దతు ఉంటుందని మరోసారి హామీ ఇచ్చాను" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. అదేవిధంగా, శుక్రవారం జరగనున్న నేపాల్ జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకుని సుశీల కర్కికి, నేపాల్ ప్రజలకు ప్రధాని మోదీ ముందుగానే శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఏపీ లిక్కర్ స్కామ్ లోకి ఈడీ ఎంట్రీ... 5 రాష్ట్రాల్లో సోదాలు



ఏపీ మద్యం కుంభకోణం కేసు దర్యాప్తులో కీలక మలుపు చోటుచేసుకుంది. ఈ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రంగంలోకి దిగింది. ఏపీ, తెలంగాణ సహా మొత్తం ఐదు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహిస్తుండటం కలకలం రేపుతోంది. ఈ కుంభకోణంతో సంబంధం ఉన్న నిందితుల సంస్థలు, వారి కార్యాలయాలే లక్ష్యంగా ఈడీ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, ఢిల్లీ రాష్ట్రాల్లోని దాదాపు 20 ప్రదేశాలలో ఈ సోదాలు జరుగుతున్నట్లు సమాచారం. మనీలాండరింగ్ కోణంలో దర్యాప్తు చేసేందుకు ఈడీ ఈ కేసును సుమోటోగా స్వీకరించినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా, ఈ కేసును ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విచారిస్తున్న విషయం తెలిసిందే. సిట్ ఇప్పటివరకు ఈ కేసులో 29 మంది వ్యక్తులు, 19 సంస్థలను నిందితులుగా గుర్తించింది. వీరిలో 12 మందిని అరెస్టు చేయగా, ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, బాలాజీ గోవిందప్ప, పైలా దిలీప్ బెయిల్‌పై విడుదలయ్యారు. చెవిరెడ్డి భాస్కరరెడ్డి, మిథున్ రెడ్డి, వెంకటేశ్ నాయుడు సహా మిగిలిన 8 మంది నిందితులు ఇంకా జ్యుడీషియల్ కస్టడీలోనే ఉన్నారు. సిట్ దర్యాప్తు కొనసాగుతుండగానే, ఇప్పుడు ఈడీ కూడా రంగంలోకి దిగడంతో ఈ కేసులో మరిన్ని కీలక పరిణామాలు చోటుచేసుకునే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## రాష్ట్ర విద్యా వ్యవస్థకు 2047 వరకు దిశా నిర్దేశం

మొదటి పేజి తరువాయి



తగి నట్టుగా తెలంగాణ విద్యా విధానాన్ని రూపొందించాలన్నారు. ఇది దేశానికి దిక్సూచిలా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు విద్యావేత్తలకు సూచించారు.

రాష్ట్ర విద్యా విధానంపై అధికారులకు సీఎం రేవంత్ కీలక ఆదేశాలు

ప్రస్తుత విద్యా విధానంలో భాష ఉన్న వారి వద్ద జ్ఞానం లేదని, జ్ఞానం ఉన్నచోట భాష లేదని, ఆ రెండు ఉన్నవాళ్ల వద్ద నైపుణ్యాలు లేవని ఈ మూడింటి మేళవింపుగా విద్యను అందించే లక్ష్యంతో రాష్ట్ర విద్యా విధానాన్ని రూపొందించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. రాష్ట్రంలో విద్యారంగంలో ఇప్పటివరకు చేసిన దానితో తాము సంతృప్తి చెందడం లేదన్నారు.

### విద్యా వ్యవస్థ సమూల ప్రక్షాళనకు నిర్ణయం

ప్రాథమిక స్థాయి నుంచి యూనివర్సిటీ విద్య వరకు సమూల ప్రక్షాళన చేయాలని నిర్ణయించుకున్నామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. గత ప్రభుత్వాలు పేదరిక నిర్మూలనకు భూములను, నిధులను పంచితే ఇప్పుడు తమ దగ్గర పంపకానికి భూములు, తగినన్ని నిధులు లేవని ప్రస్తుత కాలంలో పేదరిక నిర్మూలనకు విద్య తప్ప మరొక ఆయుధం లేదని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.

విద్యా ప్రమాణాలు పెరగలేదన్న సీఎం రేవంత్

రాష్ట్రంలో ప్రతి సంవత్సరం లక్షల మంది విద్యార్థులు చదువులు పూర్తి చేసుకుని ఉద్యోగాల కోసం ఎదురు చూస్తుంటే, ముఖ్యంగా ఇంజనీరింగ్ విద్యార్థులు లక్ష మందికి పైగా ఉత్తీర్ణులు అయితే వారిలో 10 శాతం మందికి కూడా ఉద్యోగాలు రావడం లేదన్నారు. దేశ విదేశాలలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు భారీగా అందుబాటులోకి వచ్చినా, విద్య ప్రమాణాలు ఆ స్థాయిలో పెరగలేదని రేవంత్ రెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు.

సబ్ కమిటీలుగా ఏర్పడి తెలంగాణా విద్యా పాలసీ తయారు చెయ్యాలన్న సీఎం

ప్రభుత్వ పాఠశాలలలో ప్రతి సంవత్సరం విద్యార్థుల సంఖ్య తగ్గుతోందని, ప్రైవేట్ బడులలో నర్సరీ నుంచి తరగతులు ఉంటే, ప్రభుత్వ పాఠశాలలలో ఒకటవ తరగతి నుంచి తరగతులు ప్రారంభమవుతున్నాయి అని పేర్కొన్న సీఎం రేవంత్ రెడ్డి నర్సరీ నుంచి ప్రభుత్వ పాఠశాలల విద్యా విధానాన్ని రూపొందించాలన్నారు. ప్రాథమిక, ఉన్నత, సాంకేతిక, నైపుణ్య విద్యల పై సబ్ కమిటీలుగా ఏర్పడి ఉత్తమ డాక్యుమెంట్ ను రూపొందించాలన్నారు.

2047 వరకు దిశా నిర్దేశం చేసేలా తెలంగాణ విద్యావిధానం

సిలబస్ వనరుల సమీకరణ విధానం అమలు పైన స్పష్టత అవసరమని ఆయన అన్నారు. రాష్ట్ర విద్యా వ్యవస్థకు 2047 వరకు దిశా నిర్దేశం చేసేలా తెలంగాణ విద్యావిధానం రూపొందించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. డిసెంబర్ 9న ఆవిష్కరించనున్న తెలంగాణ దార్శనికత పత్రం 2047 లో దీనికి కూడా ఒక అధ్యాయం కేటాయిస్తామని తెలిపారు విద్య కార్పొరేషన్ ఏర్పాటు చేసి మౌలిక వసతుల మెరుగుదలకు నిధులను కేటాయించాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. విద్యాభివృద్ధికి తీసుకునే రుణాలను ఎఫ్ఆర్బీఎం పరిమితి నుంచి తొలగించాలని కేంద్రాన్ని కోరామని కూడా ఆయన పేర్కొన్నారు.

## డబుల్ డిజిట్స్ సాధించే ఏకైక దేశం భారతదేశమే..

మొదటి పేజి తరువాయి




ప్రయోజనాల గురించి శాసనసభ ద్వారా రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. తన రాజకీయ జీవితంలో మొదటిసారి ఇలాంటి జీఎస్టీ సవరణలు చూశానని చెప్పుకొచ్చారు సీఎం చంద్రబాబు. గతంలో డబ్బులు లేనప్పుడు ట్యాక్స్ వేసేవారని.. దీంతో ప్రజలు ఇబ్బందులు పడేవారని తెలిపారు. ఆర్థిక సంస్కరణలు, టెక్నాలజీ, సవరణలను అమలు చేయడానికి తాను ముందు ఉంటానని ఉద్ఘాటించారు. ఎవరైతే సంపద సృష్టించలేరో వారికి సంక్షేమం ఇచ్చే అర్హత లేదని చమత్కరించారు. జీఎస్టీ స్లాబ్‌లలో మార్పు వస్తే ఇబ్బందులు వస్తాయని.. ఆదాయం తగ్గుతుందని ఆర్థిక శాఖ అధికారులు తనకు మొదట చెప్పారని గుర్తుచేశారు. అయితే వారితో దేశమే తొలి ప్రాధాన్యమని .. దాని తర్వాతే ఆదాయమని తాను చెప్పానని అన్నారు. ముందు ఏపీ నుంచి అధికారులు వెళ్లి జీఎస్టీ 2.0 సంస్కరణలకు మద్దతు ఇవ్వాలని ఆదేశించినట్లు చెప్పారు. ఐదు టైర్ల స్లాబ్‌ల నుంచి 2 స్లాబ్‌లకు జీఎస్టీని మార్చడం వల్ల 140 కోట్ల మందికి మేలు జరుగుతుందని తెలిపారు. ఈసారి అన్ని పండుగలు ఘనంగా చేసుకునే అవకాశం వస్తుందని చెప్పుకొచ్చారు. గతంలో సంక్రాంతికి కానుక ఇచ్చామని... ఈరోజు జీఎస్టీ సవరణలతో 12 శాతంలో ఉన్న వారు సున్నా శాతం జీఎస్టీ కిందకు వచ్చేస్తారని తెలిపారు. కొంతమందే ఇలాంటి జీఎస్టీ సవరణలు చేయగలుగుతారని... అలాంటి వారిలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముందుంటారని ఉద్ఘాటించారు సీఎం చంద్రబాబు. 11 సంవత్సరాల్లో ప్రధాని మోదీ నిర్ణయాలు చూస్తే ట్యాక్స్ పేయర్స్ 130 శాతం మంది పెరిగారని వివరించారు. జీఎస్టీ బిల్లులు 207 శాతం పెరిగాయని... ఈరోజు రూ.22.08 లక్షల కోట్ల ఆదాయం జీఎస్టీ ద్వారా వస్తోందని వెల్లడించారు. అన్ని రాష్ట్రప్రభుత్వాలకు జీఎస్టీ 2.0 సవరణలను వివరించిన తర్వాతనే ఆమోదించారని తెలిపారు. ఇంకా కొంచెం కష్టపడితే డబుల్ డిజిట్స్ సాధించే ఏకైక దేశం భారతదేశమే అవుతుందని నొక్కిచెప్పారు సీఎం చంద్రబాబు. జీఎస్టీ వల్ల రూ.2లక్షల కోట్లు జనరేట్ అవుతుందని వివరించారు. ఎంత ఇన్సెంటివ్స్ ఇస్తున్నామో అంత ప్రభావం జీఎస్టీ 2.0 సవరణల ఒక్క నిర్ణయం వల్ల వస్తుందని అన్నారు. ట్యాక్స్ , ఉద్యోగాలు, ఆదాయం ఇలా ఒకదానికి ఒకటి ఆధారపడి ఉండి ఆర్థిక వ్యవస్థకు బూస్ట్‌గా తయారు అవుతాయని చెప్పుకొచ్చారు. ఈ బెనిఫిట్‌ను డబుల్ ఇంజన్ సర్కార్ ఎలా ఉపయోగపడుతుందో ప్రజలకు చెప్పాలని సూచించారు. నిత్యావసరాలు చాలా వరకూ బెనిఫిట్ లభిస్తుందని పేర్కొన్నారు. కార్లు, ఏసీలు, ఫ్రిడ్జ్‌లు 28 నుంచి 18శాతం జీఎస్టీ తగ్గుతుందని.. దీంతో మధ్యతరగతి వారు కూడా ఏసీలు వినియోగించడానికి ముందుకు వస్తారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## మద్యం స్కాంలో వాస్తవాలు బయటపెడతాం : కొల్లు రవీంద్ర

మొదటి పేజి తరువాయి

కొల్లు రవీంద్ర తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ కుంభకోణంపై ఇప్పటికే ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విచారణ జరుపుతోందని, త్వరలోనే అన్ని వాస్తవాలు ప్రజల ముందు ఉంచుతామని ఆయన స్పష్టం చేశారు. శాసనమండలిలో బెల్టుషాపులు, నకిలీ మద్యం అమ్మకాలపై జరిగిన చర్చలో వైసీపీ ఎమ్మెల్సీలు తోట త్రిమూర్తులు, శివరామిరెడ్డి అడిగిన ప్రశ్నలకు మంత్రి కొల్లు రవీంద్ర సమాధానమిచ్చారు. మద్యం విషయంలో గత ప్రభుత్వం అంతా మంచి చేసిందని వైసీపీ నేతలు చెప్పడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. "గత ఐదేళ్లలో నాసిరకం మద్యం తాగి ప్రజలు అనారోగ్యం పాలయ్యారు. దీనిపై సిట్ విచారణ కొనసాగుతోంది, నిజానిజాలు త్వరలో తేలుతాయి" అని ఆయన అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన మద్యం విధానం అత్యంత పారదర్శకంగా ఉందని మంత్రి తెలిపారు. "మద్యాన్ని మేం ఎప్పుడూ ఆదాయ వనరుగా చూడలేదు. మా విధానం ఎంత పారదర్శకంగా ఉందంటే, పక్క రాష్ట్రాలు కూడా దానిపై అధ్యయనం చేస్తున్నాయి. మద్యం దుకాణదారులు నిబంధనలు ఉల్లంఘిస్తే తొలిసారి జరిమానా, రెండోసారి లైసెన్స్ సస్పెండ్ చేయడం వంటి కఠిన చర్యలు తీసుకుంటున్నాం. సరఫరాను పర్యవేక్షించడానికి పటిష్ఠమైన వ్యవస్థను ఏర్పాటు చేశాం" అని వివరించారు. నాసిరకం మద్యం అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని, కేసులు నమోదు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. అయితే, రాష్ట్రంలో మద్యం కారణంగా మరణించినట్లుగా ఇప్పటివరకు ఎక్కడా ఒక్క కేసు కూడా నమోదు కాలేదని ఆయన సభకు తెలియజేశారు.

## భారత్ కు ట్రంప్ బిగ్ రిలీఫ్..! భారీగా తగ్గబోతున్న సుంకాలు ?

రష్యా చమురు కొంటున్నామనే కారణంతో భారత్ పై గత కొంతకాలంగా సుంకాల మోత మోగిస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శాంతించారు. భారత్ తో వాణిజ్య చర్చలు ప్రారంభించిన తర్వాత వేగంగా మారుతున్న పరిణామాల్లో భాగంగా సుంకాల తగ్గింపు, రద్దుకు తాజా ప్రతిపాదనలు చేశారు. దీంతో భారత్ కు భారీ ఊరట లభించడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వ ముఖ్య ఆర్థిక సలహాదారు అనంత నాగేశ్వరన్ కీలక విషయాలు వెల్లడించారు. భారత వస్తువులపై విధించిన జరిమానా సుంకాలను అమెరికా త్వరలో ఉపసంహరించుకుంటుందని, రాబోయే వారాల్లో ప్రతీకార సుంకాలను కూడా సడలిస్తుందని కేంద్ర ముఖ్య ఆర్థిక సలహాదారు వి. అనంత నాగేశ్వరన్ తెలిపారు. దీంతో అధిక సుంకాల వల్ల దెబ్బతిన్న ఎగుమతిదారులకు ఉపశమనం లభిస్తుందని ఆశిస్తున్నట్లు వెల్లడించారు. ఆగస్టులో అమెరికా విధించిన 25శాతం జరిమానా సుంకాన్ని నవంబర్ చివరి నాటికి ఉపసంహరించుకోవచ్చని తెలిపారు. నవంబర్ 30 తర్వాత జరిమానా సుంకాలు ఉండవని తాను అంచనా వేస్తున్నట్లు ఆయన తెలిపారు. జరిమానా సుంకం , ప్రతీకార సుంకంపై రాబోయే రెండు నెలల్లో ఒక పరిష్కారం లభిస్తుందని నమ్ముతున్నట్లు నాగేశ్వరన్ తెలిపారు. ప్రస్తుతం 25శాతంగా ఉన్న ప్రతీకార సుంకాన్ని 10-15 శాతానికి తగ్గించవచ్చని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. ఇలా మొత్తం సుంకాల వివాదం రాబోయే 8-10 వారాల్లో పరిష్కారమవుతుందని పేర్కొన్నారు. అయితే ఇది తన వ్యక్తిగత అంచనా అని, అధికారిక హామీ ఆధారంగా కాదన్నారు. భారతదేశ ప్రధాన వాణిజ్య సంధానకర్త, వాణిజ్య మంత్రిత్వ శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేష్ అగర్వాల్, దక్షిణ,మధ్య ఆసియాకు అమెరికా వాణిజ్య ప్రతినిధి బ్రెండన్ లించ్‌ను ఢిల్లీలో కలిసిన నేపథ్యంలో ఈ ప్రకటన రావడం విశేషం. ట్రంప్ విధించిన రెట్టింపు పన్నుల వల్ల కొన్ని భారతీయ ఉత్పత్తులు 50 శాతం వరకు సుంకాలను ఎదుర్కోవాల్సి వచ్చింది. ఇది వస్త్రాలు, ఇంజనీరింగ్ వస్తువులు, కొన్ని ఆహార ఉత్పత్తులు వంటి శ్రమతో కూడిన రంగాలలో ఎగుమతిదారులకు మార్జిన్‌లను తగ్గించింది. ఇప్పుడు ట్రంప్ పాక్షికంగా అయినా వెనక్కి తగ్గడం వల్ల ఖర్చు ఒత్తిళ్లు తగ్గుతాయని అంచనా వేస్తున్నారు. అలాగేభారత్ చర్చల పరిష్కారం కోసం ప్రయత్నిస్తున్నప్పటికీ, అమెరికా దేశీయ రాజకీయ లెక్కలు కూడా ఫలితంలో కీలకంగా మారాయని అధికారులు అంగీకరిస్తున్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది: మంత్రి సీతక్క



తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి సీతక్క తెలిపారు. ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీలో పర్యటించిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం, అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తోందని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ పార్టీ నిరాధార ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. యూరియా సరఫరా బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని, ఈ విషయంలో రైతులను తప్పుదోవ పట్టించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం సరికాదని ఆమె అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని ఆమె విమర్శించారు. భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లకు తక్షణమే మరమ్మతులు చేయిస్తామని ఆమె హామీ ఇచ్చారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ఆమె స్పష్టం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు కేంద్ర ప్రభుత్వం చొరవ చూపాలని ఆమె డిమాండ్ చేశారు.

## ప్రధాని మోదీపై షర్మిల తీవ్ర ఆరోపణలు

కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వంపై, భారత ఎన్నికల సంఘం (ఈసీఐ)పై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సంచలన ఆరోపణలు చేశారు. దేశంలో పథకం ప్రకారం ఓట్ల చోరీ జరిగిందని, దీని వెనుక ప్రధాని మోదీ ఉన్నారని ఆమె తీవ్రస్థాయిలో విమర్శించారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఓట్ల తొలగింపు వ్యవహారంపై ఆధారాలతో మాట్లాడుతుంటే, ప్రధాని మోదీ బండారం బయటపడుతోందని గురువారం ఎక్స్ వేదికగా వ్యాఖ్యానించారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన ఎన్నికల సంఘం, బీజేపీకి కీలుబొమ్మగా మారిందని షర్మిల ఆరోపించారు. లక్షలాది మంది ఓటు హక్కును కాలరాస్తూ, బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. "ప్రధాని మోదీ కోసం అవసరమైన చోట దొంగ ఓట్లు సృష్టించడం, కాంగ్రెస్‌కు అనుకూలమైన చోట ఓట్లు తొలగించడం ద్వారా ఈసీ తన స్వయంప్రతిపత్తిని కోల్పోయింది" అని ఆమె పేర్కొన్నారు.

కర్ణాటకలోని అలంద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుస్తుందనే ఉద్దేశంతోనే, నకిలీ లాగిన్ల ద్వారా సుమారు 6 వేల ఓట్లను తొలగించారని ఆమె ఆరోపించారు. సాఫ్ట్‌వేర్‌ను హైజాక్ చేసి, ఆటోమేటెడ్ ప్రోగ్రామింగ్ ద్వారా ఓట్లను తొలగించడం దేశద్రోహంతో సమానమని షర్మిల అభిప్రాయపడ్డారు. నకిలీ ధృవపత్రాలు, తప్పుడు ఫోన్ నంబర్లతో ఓట్లను అక్రమంగా తొలగించడాన్ని ఉగ్రవాద చర్యగా ఆమె అభివర్ణించారు. రాహుల్ గాంధీ డిమాండ్ చేసిన విధంగా, తొలగించిన ఓటర్ల పూర్తి వివరాలను, వాటికి ఉపయోగించిన ఫోన్ నంబర్లు, ఓటీపీల సమాచారాన్ని వారం రోజుల్లోగా బహిర్గతం చేయాలని ఆమె ఎన్నికల సంఘాన్ని డిమాండ్ చేశారు. అలా చేయని పక్షంలో, ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తున్న వారికి ఈసీనే స్వయంగా రక్షణ కల్పిస్తున్నట్లు భావించాల్సి ఉంటుందని షర్మిల హెచ్చరించారు.

## చంద్రబాబు గారూ... మీకు అధికారం ఇచ్చింది ఇందుకేనా?: జగన్

మొదటి పేజి తరువాయి



ఒక ప్రకటనలో, ప్రస్తుత ప్రభుత్వ విధానాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "పేద అక్కచెల్లెమ్మలకు రిజిస్ట్రేషన్ చేసి మరీ ఇచ్చిన ఇళ్ల స్థలాలను రద్దు చేసే అధికారం మీకు ఎవరు ఇచ్చారు? వాళ్లు ఇళ్లు కట్టుకునేలా అండగా నిలబడాల్సింది పోయి, మా హయాంలో ఇచ్చిన స్థలాలను లాక్కుంటారా? వారి ఉసురు పోసుకుంటారా?" అంటూ ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ నిర్ణయాన్ని తక్షణం వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. తమ ప్రభుత్వ హయాంలో చేపట్టిన "పేదలందరికీ ఇళ్లు" కార్యక్రమం వివరాలను జగన్ వెల్లడించారు. ఈ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 71.8 వేల ఎకరాల భూమిని సేకరించి, 31.19 లక్షల మంది పేద మహిళలకు వారి పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించి పట్టాలు అందించామని గుర్తుచేశారు. కేవలం భూమి కొనుగోలుకే రూ. 11,871 కోట్లు ఖర్చు చేశామని, ఈ స్థలాల ప్రస్తుత మార్కెట్ విలువ రూ. 1.5 లక్షల కోట్ల కంటే ఎక్కువే ఉంటుందని ఆయన అంచనా వేశారు. కొన్ని ప్రాంతాల్లో ఒక్కో పట్టా విలువ రూ. 10 లక్షల నుంచి రూ. 15 లక్షల వరకు ఉందని తెలిపారు. తమ ఐదేళ్ల పాలనలో ఇళ్ల స్థలాల కోసం ఎక్కడా ధర్నాలు, ఆందోళనలు కనిపించకపోవడమే తమ చిత్తశుద్ధికి నిదర్శనమని జగన్ పేర్కొన్నారు. ఇళ్ల నిర్మాణంలోనూ తమ ప్రభుత్వం రికార్డు సృష్టించిందని జగన్ తెలిపారు. మొత్తం 21.75 లక్షల ఇళ్ల నిర్మాణానికి అనుమతులు ఇచ్చి పనులు ప్రారంభిస్తే, రాష్ట్రంలో 17,005 కొత్త కాలనీలు రూపుదిద్దుకున్నాయని వివరించారు. కరోనా వంటి తీవ్రమైన సంక్షోభ పరిస్థితులను ఎదుర్కొని కూడా, తమ ఐదేళ్ల పాలనలో 9 లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేశామని ఆయన తెలిపారు. 2023 అక్టోబర్ 12న ఒకే రోజు 7,43,396 ఇళ్లను ప్రారంభించి చరిత్ర సృష్టించామని, చంద్రబాబు తన జీవితంలో ఎప్పుడైనా ఇలాంటి ఘనత సాధించారా అని ప్రశ్నించారు. మిగిలిన ఇళ్ల నిర్మాణాన్ని ప్రస్తుత ప్రభుత్వం ఎందుకు నిలిపివేసిందని, ఇది పేదల ఆశలను వమ్ము చేయడం కాదా అని నిలదీశారు. లబ్ధిదారులకు అందించిన ఆర్థిక చేయూత గురించి కూడా జగన్ ప్రస్తావించారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రూ. 1.8 లక్షల సాయానికి అదనంగా, తమ ప్రభుత్వం అనేక విధాలుగా ఆదుకుందని చెప్పారు. సిమెంట్, స్టీల్ వంటి నిర్మాణ సామగ్రిని తక్కువ ధరలకే అందించి, ఉచితంగా ఇసుక సరఫరా చేసి, పావలా వడ్డీకే రుణాలు ఇప్పించి ప్రతి ఇంటి నిర్మాణానికి అండగా నిలిచామని గుర్తుచేశారు. కేవలం ఇళ్లు కట్టడమే కాకుండా, ఆ కాలనీలలో తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాల కల్పనకు సుమారు రూ. 3,555 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. తమ హయాంలో ఈ కార్యక్రమాన్ని అడ్డుకోవడానికి టీడీపీ నేతలు కోర్టుల్లో కేసులు వేసి అడ్డంకులు సృష్టించారని ఆరోపించారు. అమరావతిలో పేదలకు ఇళ్ల పట్టాలు ఇస్తే 'సామాజిక అసమతుల్యత' వస్తుందంటూ కోర్టుల ద్వారా స్టేలు తెచ్చారని గుర్తు చేశారు. ఇప్పుడు ఇళ్లు కట్టని స్థలాలను వెనక్కి తీసుకుని, వాటిని ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్కుల కోసం కేటాయిస్తామని ప్రకటించడం సిగ్గుచేటని విమర్శించారు. ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, పేదల పక్షాన న్యాయపోరాటం చేయడంతో పాటు, రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు, నిరసనలకు దిగుతామని ఆయన స్పష్టం చేశారు. ఇందుకు సిద్ధంగా ఉండాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

# ప్రజలకు సేవ చేయాలన్నదే నా ఉద్దేశం

**మున్సిపల్ ఎన్నికల్లో 18వ వార్డు నుండి పోటీ చేస్తా**

**స్పీకర్ సహకారంతో 18వ వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తా**

**ప్రసాద్ కుమార్ ఆదేశంతో 30వ వార్డును గతంలో ఏకగ్రీవం చేశాము**

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కావలి వసంత్ కుమార్**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** ప్రజలకు సేవ చేయాలన్నదే నా ముఖ్య ఉద్దేశమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కావలి వసంత్ కుమార్ అన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కావలి వసంత్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ, వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో 18 వ వార్డు నుండి పోటీ చేస్తానని, 18వ వార్డును స్పీకర్ సహకారంతో అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తానని ధీమా వ్యక్తం చేశారు. గతంలో ప్రసాద్ కుమార్ ఆదేశానుసారం 30వ వాడును ఏకగ్రీవం చేశామని, కచ్చితంగా 18 వ వార్డు కౌన్సిలర్ గా పోటీ చేయడానికి స్పీకర్ సహకారం ఉంటుందని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇందిరానగర్ కాలనీలో , గరీబ్ నగర్ 30, 18 వార్డులలో కాంగ్రెస్ పార్టీ తరపున గడ్డం ప్రసాద్ కుమార్ గెలుపులో భాగంగా అప్పటి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మెతుకు ఆనంద్ సొంత వార్డులో సైతం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఉన్న ప్రసాద్ గెలుపు కోసం ప్రయత్నం చేసి బిఆర్ఎస్ అభ్యర్థి కంటే ఎక్కువగా ఓట్లను తీసుకువచ్చామని అన్నారు. ఈ గెలుపులో కే రంగరాజ్, నాగరాజ్, వసంత్ కుమార్, వడ్ల ప్రవీణ్ కుమార్ కృషి ఉందని ఆయన స్పష్టం చేశారు.

# ముప్పై ఏళ్ళకే గుండేపోటుతో యువకుడి మృతి

**జ్యూస్ తాగుతూ కుప్పకూలిపోయిన యువకుడు.**



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** జ్యూస్ పాయింట్ వద్ద జ్యూస్ తాగుతూ ఒక్కసారిగా కుప్పకూలిపోయిన యువకుడు మృతి చెందాడు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలోని రిలయన్స్ ట్రెండ్స్ జ్యూస్ పాయింట్ వద్ద ఖమ్మం జిల్లా పల్లిపాడు గ్రామానికి చెందిన మేడ ఏకలవ్య (30) తండ్రి భద్రయ్య ఉద్యోగరీత్యా రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం కేంద్రంలో అద్దెకు ఉంటున్నాడు. బుధవారం రాత్రి 8:30 గంటలకు జ్యూస్ తాగుతున్న సమయంలో ఒక్కసారిగా కుప్పకూలిపోయి మృతి చెందాడు. సమాచారం అందుకున్న ఇబ్రహీంపట్నం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఇబ్రహీంపట్నం ప్రభుత్వాసుపత్రికి తరలించడం జరిగింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ప్రపంచ దేశాలు మోదీ నాయకత్వాన్ని కోరుకుంటున్నాయి

**అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ**






**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ప్రధానమంత్రి నరేంద్రమోదీ జన్మదినం సందర్భంగా సేవా పక్షంలో భాగంగా బిజెపి శ్రేణులు నిర్వహించిన స్వచ్ భారత్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొనడం జరిగింది. దేవి రోడ్ చౌరస్తా నుండి పాత గంజ్ కమాన్ వరకు అర్బన్ ఎమ్మెల్యే స్వయంగా రోడ్లను శుభ్రం చేసి, చెత్తను ట్రాక్టర్లో ఎత్తడం జరిగింది. అనంతరం మహిళ మోర్చ ఆధ్వర్యంలో అక్షరధామ్ పాఠశాలలో నిర్వహించిన చిత్రాలేఖనం, వ్యాసరచన పోటీల్లో పాల్గొన్ని ప్రతిభను కనపర్చిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపిస్తు ముఖ్యంగా ఆర్థిక, సాంకేతిక, రక్షణ రంగాలలో ప్రపంచ దేశాలలో విశ్వగురువుగా నిలబెట్టాలనే సంకల్పంతో మోదీ అహర్నిశలు శ్రమిస్తున్నారని అన్నారు. ప్రపంచ నాయకుడిగా మోదీ ఎదగడం భారతీయులుగా గర్వించదగ్గ విషయం అన్నారు. మోదీ లాంటి బలమైన నాయకత్వాన్ని ప్రపంచదేశాలు సైతం కోరుకుంటున్నాయని అన్నారు. మోదీ జన్మదినం సందర్భంగా దేశవ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందూర్ జిల్లా వ్యాప్తంగా కూడా అక్టోబర్ 2 వరకు ప్రతి గ్రామంలో సేవా కార్యక్రమాలు నిర్వహించి మోదీకి బహుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేసారు. గత కొద్ది రోజుల నుండి చెత్త నిల్వ ఉండటం పై మున్సిపల్ సిబ్బందిపై ఎమ్మెల్యే మండిపడ్డారు. రోజు చెత్తసేకరణ జరగాలని, చెత్త నిల్వలు కనిపిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, మున్సిపల్ సిబ్బంది,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల వ్యవసాయ పంటపొలాలను క్షేత్ర సందర్శన చేసిన వ్యవసాయ అధికారులు







**అక్షర విజేత: చిగురుమామిడి :** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని ముల్కనూర్,సుందరగిరి గ్రామంలో వరి పంట పొలాలు,రేకొండ గ్రామంలో పెసర పంట -గ్రామ గ్రామన న్యాయమైన విత్తనాలు స్కీం ద్వారా అమలవుతున్న ప్లాట్లను వ్యవసాయ అధికారులు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం పొలాస నుండి శాస్త్రవేత్త కే.రాజేష్, మానకొండూర్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు నారెడ్ల శ్రీధర్, చిగురుమామిడి మండల వ్యవసాయ అధికారి రమ్య శ్రీ ,ఏఈఓ లు చిన్న ముల్కనూర్ ప్రణయ్ బొమ్మనపల్లి కస్టర్ అఖిల, సుందరగిరి-అంజలి, చిగురుమామిడి ఫరీదుద్దీన్,నవాబుపేట సాయి కుమార్ పాల్గొన్నారు.రైతులకు ప్రస్తుత పంట స్థితి ని బట్టి నాణ్యమైన విత్తనాలు పొందుటకు సలహాలు సూచనలు అందించారు అలాగే ఆయిల్ పామ్ అంతర పంటలు గా కూరగాయ పంటలు, చుట్టూ పండ్ల మొక్కల వంటివి పెంచుతు పాడి పశు సంపద తో సమగ్ర వ్యవసాయ పద్ధతులుఆయా సుస్థిర వ్యవసాయాని కొరకు, లాభసాటి వ్యవసాయం కొరకు పాటించాలని కోరారు.ఈ కార్యక్రమం లో రైతులు ముప్పిడి శ్రీనివాస్ రెడ్డి,పైడి పల్లి కనుకయ్య,గంద్రతి మల్లయ్య యువ రైతు సంతోష్ ఇతర రైతులు పాల్గొన్నారు

# బీరెల్లి గ్రామానికి బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించాలి




**మైలారం దేవరంపల్లి లో కోట్ పల్లి బస్సును అడ్డగించిన ఎస్ఎఫ్ఐ నాయకులు**




**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** బీరెల్లి గ్రామానికి బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించాలనీ మైలారదేవరంపల్లి గ్రామంలో గురువారం విద్యార్థులతో కలిసి కోటిపల్లి బస్సును అడ్డగించి నిరసన తెలియజేశారు. తదనంతరం ఎఫ్ ఐ వికారాబాద్ జిల్లా కార్యదర్శి అక్బర్ మాట్లాడుతూ బీరెల్లి గ్రామానికి బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించాలనీ ఎన్ని సార్లు విన్నవించుకున్నప్పటికీ వికారాబాద్ డిపో మేనేజర్ స్పందించకపోవడం సిగ్గుచేటనీ ,దీంతో కళాశాలకు వికారాబాద్ వస్తున్న విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ, డిపో మేనేజర్ కి సమస్య చెబితే రోడ్లు బాగా లేవు రోడ్డు వేస్తేనే బస్సు పంపిస్తాం అనే కోణం లో వారు మాట్లాడడం వింతగా ఉందనీ , విద్యార్థులు మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా ఉన్న సర్వీస్ రద్దు చేసి అడిగితే రోడ్డు సాకుగా చెబుతున్నారనీ మండిపడ్డారు.విద్యార్థుల సమస్యను దృష్టిలో ఉంచుకొని వెంటనే బీరెల్లి గ్రామానికి బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించాలనీ డిమాండ్ చేశారు.అదేవిధంగా కోటిపల్లి బస్సులో స్థలం లేక విద్యార్థులు ఫుట్ బోర్డుపై నిలబడి ప్రయాణం చేయాల్సిన పరిస్థితి నెలకొందనీ, ప్రమాద వాస్తు జారి పడితే విద్యార్థుల జీవితాలు ఆగమయ్యే పరిస్థితి దాపురించిందని ఆవేదనను వ్యక్తం చేశారు.విద్యార్థుల కళాశాలలు 4:30 అయిపోతే బస్సు మాత్రం సాయంత్రం 6 గంటల కు వస్తుందనీ ,దీంతో విద్యార్థులు ముఖ్యముగా అమ్మాయిలు ఇంటికి వెళ్ళే సరికి 7:30 అవుతుందనీ అన్నారు. బస్సు ను విద్యార్థుల సమయానికి అనుకూలంగా నడిపించాలని ధర్నా నిర్వహించారు. ఇప్పటికైనా డిపో మేనేజర్ స్పందించి సమస్యను పరిష్కరించాలని లేదంటే ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యం లో పెద్ద ఎత్తున విద్యార్థులతో బస్సు డిపో ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షుడు తేజ, మల్లికార్జున్, శ్రీకాంత్, కృష్ణ, తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# బ్లడ్ క్యాన్సర్ ప్రాణాంతక వ్యాధి కాదు

**చికిత్సతో నయం చేయవచ్చు**

**సెప్టెంబర్ మాసంను బ్లడ్ క్యాన్సర్ మాసంగా జరుపుకుంటారు**

**హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ సీనియర్ వైద్యులు డాక్టర్ గణేష్ జైశెత్వార్**




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** రక్త క్యాన్సర్ ప్రాణాంతకమైన వ్యాధి కాదని అత్యాధునిక వైద్య విధానం ద్వారా నయం చేయవచ్చని హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ సీనియర్ వైద్యులు డాక్టర్ గణేష్ జైశెత్వార్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ మాసం రక్త క్యాన్సర్ దినోత్సవం గా జరుపబడుతుందని, రక్త క్యాన్సర్ అనేది ప్రాణాంతకమైన వ్యాధి కాదని ఇట్టి వ్యాధిని అత్యాధునిక చికిత్స ద్వారా నయం చేయవచ్చని తెలిపారు. క్యాన్సర్ అనేది అత్యంత ఖరీదైన వైద్యం అభివృద్ధి చెందిన దేశాలలో 10 కోట్ల రూపాయల ఖర్చు అవుతుందని, ఇక్కడ మాత్రం 20 లక్షల్లోనే ఈ వైద్యం పూర్తవుతుందని తెలిపారు. నిజామాబాద్ జిల్లాకు చెందిన ప్రతాప్ అనే బాలుడు బ్లడ్ క్యాన్సర్ తో బాధపడుతూ చికిత్స నిమిత్తం హైదరాబాదులోని యశోద ఆసుపత్రిని సంప్రదించగా 2014 నుండి 2017 వరకు చికిత్స అందజేయడంతో బాలుడు అత్యంత మెరుగై క్రీడలలో చదువులో రాణిస్తున్నాడని, 13 సంవత్సరాల సోమేశ్వర్ ఇదే వ్యాధితో బాధపడుతుంటే అతనికి కూడా చికిత్స అందజేయడం జరిగిందని దీనితో బాలుడు చలాకీగా ఉన్నాడని, వర్ని మండలానికి చెందిన రామారావు 8 సంవత్సరాల నుండి రక్త క్యాన్సర్ వ్యాధికి చికిత్స తీసుకొని సమాజంలో చలాకీగా పని చేసుకుంటున్నారని వివరించారు. రక్త క్యాన్సర్లు ఒకప్పుడు భయం అనిశ్చితిని కలిగించాయని కానీ 2025లో ఖచ్చితమైన వైద్యం రోగనిరోధక చికిత్సలు లక్ష్యంగా చేసుకున్న మందులు అధునాత ఎముక మజ్జ బోన్ మారో మార్పిడి కారణంగా అనేక రకాల రక్త క్యాన్సర్లు రక్త రుగ్మతలలో 90 శాతం మించిపోయాయని నేడు రోగులు బతికేవారు కాదని వారు పూర్తిగా సాధారణ ఆరోగ్యకరమైన జీవితాలను ఈ చికిత్స ద్వారా గడుపుతున్నారని అన్నారు. భారతదేశంలో ప్రతి 20 సెకండ్లకు ఎవరైనా ఒకరు రక్త క్యాన్సర్ కారణంగా తమ ప్రాణాలను కోల్పోతున్నారని అయినప్పటికీ మన దేశంలో అందుబాటులో ఉన్న ఆధునిక సంరక్షణతో నేడు చాలామంది రోగులలో రక్త క్యాన్సర్ నయమవుతుందని అన్నారు. ఆరోగ్యం డబ్బు లాంటిదని మనం దానిని కోల్పోయే వరకు దాని విలువ గురించి మనకు నిజమైన ఆలోచన ఉండదని ఆయన ప్రత్యేకంగా గుర్తు చేశారు. క్యాన్సర్ అంటేనే భయపడే రోజులు పోయాయని ప్రతి క్యాన్సర్ కి చికిత్సలు తప్పకుండా చేయబడతాయని చికిత్సలతో నయమవుతాయని తెలిపారు. ఈ సమావేశంలో వైద్యుడితోపాటు పలువురు చికిత్సలు పొందిన వారు పాల్గొని వారి అనుభవాలను తెలియచేశారు.

# నిజాం దాష్టీకత్వానికి నిదర్శనమే వెయ్యి ఊడల మర్రి, బైరాన్‌పల్లి సంఘటనలు




**నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ**






**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** కేంద్ర సమాచార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో స్థానిక గిరి రాజ్ ప్రభుత్వ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన హైదరాబాద్ విమోచన ఛాయాచిత్ర ప్రదర్శన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ పోరాట యోధుల చరిత్రను గత ప్రభుత్వాలు చేరిపివేసే కుట్ర చేసారని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం నిరంకుశ పాలనకు, బ్రిటిష్ వారికీ ఎదురు తిరిగిన రాంజీ గోండ్, దొడ్డి కొమురయ్య షోయబుల్లా ఖాన్, చాకలి ఐలమ్మ లాంటి వీరులు, వీర వనితల చరిత్ర భావి తరాలకు అందించాలన్నారు. నిజాం దాష్టీకత్వానికి, రజాకారుల హింసకాండకు నిలువెత్తు రూపాలుగా ఉన్న నిర్మల్ జిల్లాలో వెయ్యి ఊడల మర్రి, భైరన్ పల్లి ఘటనల చరిత్ర పాఠ్యపుస్తకాలలో వివరంగా చేర్చాలని అన్నారు. భైరన్ పల్లి, వెయ్యి ఊడల మర్రిని పర్యటన కేంద్రాలుగా మార్చి తెలంగాణ వీరుల చరిత్రను అమరంగా నిలుపాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. నిజాం మెడలు వంచి తెలంగాణకు విముక్తి కలిగించిన సర్దార్ వల్లభాయ్ తెగువను ఎప్పటికి మరువలేమని అన్నారు. పటేల్ జీ లేకపోతే నిజాం హైదరాబాద్ సంస్థానాన్ని మరో పాకిస్తాన్ గా మార్చేవాడని అన్నారు. క్రూరమైన నిజాం ఆనవాళ్ళను తుడిచివేయాలని అన్నారు. నిజాం, కరీం, సికిందర్ ఎవడని మండిపడ్డారు. నిజామాబాదును ఇందూర్ జిల్లాగా మార్చాలని అలాగే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి ఊపిరి పోసిన ఉస్మానియా యూనివర్సిటీ, నిజాం కళాశాల పేర్లు మార్చి తెలంగాణ పోరాట యోధుల పేర్లు పెట్టాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ బ్యూరో కమ్యూనికేషన్ సమన్వయకర్త ధర్మనాయక్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. రామ్మోహన్ రెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోల్ల లక్ష్మీనారాయణ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. రంగ రత్నం, పి.ఆర్.ఓ డాక్టర్ దండు స్వామి, ఎన్సిసి అధికారి లెఫ్టినెంట్ డాక్టర్ రామస్వామి, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ రామ్ కిషన్, సూపరిండెంట్ ఉదయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# దిషా కమిటీ సభ్యురాలిగా కొంతం దీపిక








**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** హైదరాబాద్ జిల్లా దిషా కమిటీ సభ్యురాలిగా ఎంపికైన 150వ వార్డు కార్పొరేటర్ కొంతం దీపిక శుక్రవారం జరిగిన జిల్లా అభివృద్ధి సమన్వయ %ద% మానిటరింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశానికి కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి అధ్యక్షత వహించారు. అలాగే మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరి చందన, జాయింట్ కలెక్టర్ ముఖుంద్ రెడ్డి, హైదరాబాదు మెట్రో వాటర్ వర్క్స్ ఎండి అశోక్ రెడ్డి తో పాటు 40కి పైగా విభాగాల అధికార ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొంతం దీపిక వివిధ శాఖలకు సంబంధించిన ప్రజా సమస్యలను చర్చించి, వాటి పరిష్కారం కోసం సూచనలు చేశారు. ప్రజల తరపున సమస్యలు చెప్పుకునే గొప్ప వేదికైందన్నారు. రాబోయే రోజుల్లో మరింత చురుకుగా పనిచేస్తానని కొంతం దీపిక తెలిపారు

# బాలంరాయ్ పంప్ హౌస్ మునిగిపోవడంతో నీటి సరఫరా నిలిపివేత

**కంటోన్మెంట్ బోర్డ్ నామినేటెడ్ మెంబర్ బానుక నర్మద మల్లికార్జున్ సందర్శన**



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ పరిధిలో నిన్న రాత్రి కురిసిన భారీ వర్షాల కారణంగా బాలంరాయ్ పంప్ హౌస్ నీటమునిగింది. వరద నీరు పంప్ హౌస్‌లోకి భారీగా చేరడంతో విద్యుత్ మోటార్లు దెబ్బతిన్నాయి. ఫలితంగా అధికారులు మోటార్లకు విద్యుత్ సరఫరాను నిలిపివేసి పెద్ద ఎత్తున మరమ్మతులు ప్రారంభించారు. కనీసం రెండు రోజులపాటు నీటి సరఫరా నిలిపివేయాల్సి వస్తుందని అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో కంటోన్మెంట్ బోర్డ్ నామినేటెడ్ మెంబర్ బానుక నర్మద మల్లికార్జున్ పంప్ హౌస్‌ను ప్రత్యక్షంగా సందర్శించారు. నీటమునిగిన మోటార్లకు వెంటనే మరమ్మతులు చేసి, రేపటిలోగా ప్రజలకు నీటి సరఫరా పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని ఆమె అధికారులను కోరారు. ఈ సందర్భంగా వాటర్ వర్క్స్ సూపరిండెంట్ రాజ్‌కుమార్, ఇంజనీర్ శశాంక్ కు తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహంకాళి జిల్లా బీజేపీ ప్రతినిధి బి.ఎన్. శ్రీనివాస్, బీజేపీ వార్డ్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కంటోన్మెంట్‌లో వర్ష ప్రభావిత ప్రాంతాల పర్యటన

**స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని ప్రారంభించిన నామినేటెడ్ మెంబర్ బానుక నర్మద మల్లికార్జున్**





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో నిన్న రాత్రి కురిసిన భారీ వర్షాల ప్రభావాన్ని పరిశీలించేందుకు నామినేటెడ్ మెంబర్ బానుక నర్మద మల్లికార్జున్ గురువారం పలు ప్రాంతాలను సందర్శించారు. ముఖ్యంగా వార్డ్-6 సీతారాంపూర్‌లోని శ్రీనివాస కాలనీలో పర్యటించి అక్కడి పరిస్థితులను పర్యవేక్షించారు. వర్ష ప్రభావిత ప్రాంతాల్లో వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని బోర్డు అధికారులను ఆమె ఆదేశించారు. తరువాత బీజేపీ పార్టీ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నర్మద మల్లికార్జున్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బోర్డు పరిధిలో విధులు నిర్వహిస్తున్న దఫేదార్ రామకృష్ణను తోటి కార్మికులతో కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ వార్డ్ అధ్యక్షుడు ప్రతీక్ జైన్, బీజేపీ సీనియర్ నాయకులు అజయ్, స్వరూప, స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు, కంటోన్మెంట్ బోర్డు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ఏకాగ్రతతో ముందుకు సాగాలి









### విద్యార్థులకు కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఉద్బోధ

### చింతకుంటలో పాఠశాలలు, అంగన్వాడి కేంద్రం తనిఖీ

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** విద్యార్థి దశ ఎంతో కీలకమైనదని, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ఏకాగ్రతతో ముందుకు సాగితే ఉజ్వల భవిష్యత్తు సొంతమవుతుందని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఉద్బోధించారు. గురువారం ఆయన మోస్రా మండలం చింతకుంట గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రైమరీ స్కూల్, అంగన్వాడి సెంటర్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పదవ తరగతి క్లాస్ రూమ్ ను సందర్శించి విద్యార్థిని, విద్యార్థులతో భేటీ అయ్యారు. వారిని పలు ప్రశ్నలు వేసి, బోధనా సామర్థ్యాన్ని అంచనా వేశారు. విద్యార్థుల సందేహాలను కలెక్టర్ ఎంతో ఓపికగా నివృత్తి చేస్తూ, అంకిత భావం, పట్టుదల, క్రమశిక్షణతో కృషి చేస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మార్గనిర్దేశం చేశారు. జిల్లా పాలనాధికారిగా తన ప్రస్థానం గురించి తెలియజేస్తూ, విద్యార్థుల్లో స్ఫూర్తిని పెంపొందించారు. ఉన్నత స్థానాలకు చేరితే విస్తృత స్థాయిలో ప్రజలకు, సమాజానికి సేవ చేసే అవకాశం, అదృష్టం లభిస్తుందని, తద్వారా వ్యక్తిగతంగా మంచి భవిష్యత్తు, గౌరవం దక్కడంతో పాటు ఎంతగానో సంతృప్తి దక్కుతుందని సూచించారు. చదువులో ఎలా రాణించాలి, పరీక్షల్లో విజయం ఎలా సాధించాలి, లక్ష్యానికి అనుగుణంగా సిలబస్ ను ఏవిధంగా సకాలంలో పూర్తి చేసుకోవాలి, జీవితంలో ఉన్నతంగా స్థిరపడేందుకు, తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చేందుకు కార్యాచరణ ప్రణాళికను ఎలా సిద్ధం చేసుకోవాలి తదితర అంశాలను విద్యార్థులకు కలెక్టర్ సవివరంగా వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపర్చడంతో పాటు, నిష్ణాతులైన ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్నారని, ఎలాంటి సందేహాలు ఉన్నా నిస్సంకోచంగా ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని హితవు పలికారు. విద్యార్థి దశలో కష్టపడితే, మిగితా జీవితమంతా తమ కుటుంబంతో కలిసి హాయిగా గడపవచ్చని విద్యార్థులకు ప్రేరణ కల్పించారు. ప్రభుత్వం కేటాయించిన ఉచిత పాఠ్య పుస్తకాలు పంపిణీ అయ్యాయా, ఏకరూప దుస్తులను అందిచారా అని ఆరా తీశారు. అంతకుముందు కలెక్టర్ పాఠశాలలు, అంగన్వాడి కేంద్రంలో మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అన్నది గమనించి, విద్యార్థుల కోసం వండిన ఆహార పదార్థాల నాణ్యతను స్వయంగా పరిశీలించారు. డైట్ ప్లాన్ ను తూచ తప్పకుండా పాటించాలని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మధుసూదన్ ను ఆదేశించారు. పాఠశాల నిర్వహణను చక్కదిద్దాలని, ఉత్తమ ఫలితాలు సాధించేలా నాణ్యతతో కూడిన విద్యను బోధించాలని, విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. కాగా, ప్రైమరీ పాఠశాలలో బాలుర కోసం వెంటనే టాయిలెట్ నిర్మాణం చేపట్టేందుకు ప్రతిపాదనలు పంపాలని ఎంపీడీఓ శ్రీనివాస్ ను ఆదేశించారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

# పాలమూరు- రంగారెడ్డి



### బహిరంగ చర్చకు సిద్ధమా.

### పేదల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం.

### బీఆర్ఎస్ పార్టీ స్వలాభం కోసం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసింది.

### వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి.

**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** పాలమూరుజి రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణం పై అవాస్తవాలు మాట్లాడడం మానుకోవాలనీ అవసరమైతే బహిరంగ చర్చకు రావాలని ఎమ్మెల్యే సవాల్ చేసిన ఎమ్మెల్యే.కాంగ్రెస్ పార్టీ పేదల పక్షపాతి ప్రభుత్వమని, అలాంటి ప్రజా ప్రభుత్వాన్ని విమర్శిస్తూ ప్రజల బాలు పలికే కేటీఆర్ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ విషయంలో బహిరంగ చర్చకు రావాలని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి సవాలు విసిరారు.గురువారం క్యాంపు కార్యాలయం ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.నేటికీ 12.విడతలలో దాదాపు రూ.60,62,79,058 విలువ గల సి.ఎం.ఆర్.ఎఫ్, కల్యాణ లక్ష్మి, షాది ముబారక్, తో పాటు ఎల్. ఓ.సి లను 10,073 మంది లబ్ధిదారులకు అందజేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు.బీఆర్ఎస్ పార్టీ స్వలాభం కోసం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని విమర్శించారు.గత ప్రభుత్వం లో కేవలం పేపర్ల పై పనులు చూపించేరే తప్ప నిధులు ఎక్కడ మంజూరు చేయాలేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేదప్రజల అభివృద్దే లక్ష్యంగా పని చేస్తుందన్నారు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కేవలం 22 నెలల పాలనలో వనపర్తి నియోజకవర్గానికి సుమారు 33860 మంది రైతులకు దాదాపు రూ.253 కోట్లు రుణ మాఫీ చేశామనీ ఎమ్మెల్యే పేర్కొన్నారు.విద్యారంగఅభివృద్ధి కోసం రూ.50కోట్లు,రూ.60 కోట్ల నిధులతో సిసి రోడ్లు, డ్రైన్లు బిలినిర్మించుకుంటున్నామని వివరించారు.అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టిన, స్థానిక ఎన్నికలలో మళ్ళీ ప్రజలముందుకు వస్తున్నా బీ ఆర్ ఎస్ ను నమ్మవద్దని, వారిని గెలిపిస్తే కాళ్లకు అడ్డుకర్రలు పెడతారని,ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టునిర్మాణం,వనపర్తి నియోజకవర్గం అభివృద్ధి విషయంలో బీ. ఆర్.ఎస్ పార్టీ గత తొమ్మిదిన్నర పాలన,22 నెలల కాంగ్రెస్ పాలన పై అవాస్తవాలు ప్రచారం చేయడం మానుకోవాలని దమ్ముంటేబహిరంగ చర్చకు రావాలని ఎమ్మెల్యే సవాల్ విసిరారు కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పటిన గ్రూప్ వన్ నియామకాలపై నిరాధారమైన ఆరోపణలు చేసిన ఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై కేసు నమోదు చేసేలా జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేయాలనీ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులకు ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగ జిల్లా అధ్యక్షులు శ్రీలత,,మాజీ జిల్లా అధ్యక్షులు %జూఎఎ% సభ్యులు శంకర్ ప్రసాద్ కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణం, వనపర్తి మండలం పెద్దమందడి, ఖిల్లా గణపురం, పెబ్బేరు, శ్రీరంగాపురం, రేవల్లి, గోపాల్ పేట, ఏదుల, మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# 69e SGFI జోనల్ లెవల్ చెస్ టోర్నమెంట్ కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు, MDR ఫౌండేషన్ కో-ఫౌండర్ శ్రీ మాదిరి ప్రిథ్వీరాజ్









**అక్షర విజేత పటాన్చెరు :** పటాన్‌చెరు పట్టణ పరిధిలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో నిర్వహించిన 69వ %వా+ఖీ×% జోనల్ లెవల్ చెస్ టోర్నమెంట్ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, %వీఙ=% ఫౌండేషన్ కో-ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్ పాల్గొన్నారు. వివిధ జిల్లాల నుంచి వచ్చినటువంటి విద్యార్థులను పృథ్వీరాజ్ గారు అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడిన ప్రిథ్వీరాజ్ విద్యార్థి జీవితంలో విద్య ఎంత ముఖ్యమో, క్రీడలు కూడా అంతే ముఖ్యమైనవి. ముఖ్యంగా చెస్ వంటి ఆలోచన క్రీడలు ఆలోచనా శక్తిని, క్రమశిక్షణను, సామర్థ్యాన్ని పెంచుతాయి. ఈ వేదిక ద్వారా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విజయం సాధించే క్రీడాకారులు మరింత ముందుకు రావాలని ఆశిస్తున్నాను" అని తెలిపారు. అనంతరం పాల్గొన్న విద్యార్థులను అభినందిస్తూ, వారికి పూర్తి స్థాయి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఏం.ఈ.ఓ నాగేశ్వరరావు కళాశాల ప్రిన్సిపల్, టీచర్లు, వివిధ కాలేజీల పీఈటీలు, తదితరులు పాల్గొన్నారు.

# రోబోటిక్ చికిత్సతో ఆపరేషన్లు విజయవంతం

### నోవా లైఫ్ హాస్పిటల్ వైద్యులు నవీన్ మాలు

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** జిల్లా కేంద్రంలోని నోవా లైఫ్ ఆసుపత్రిలో 200 ఆపరేషన్లు విజయవంతంగా పూర్తి చేసుకున్నట్లు ఆస్పత్రి వైద్యులు నవీన్ మాలు, దీపమాలు తెలిపారు. ఆసుపత్రిలో చికిత్స పొందిన పేషంట్లతో గురువారం గెట్ టు గెదర్ కార్యక్రమాన్ని ఆస్పత్రిలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్యులు నవీన్ మాలు, దీపమాలు మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో అత్యధికంగా రోబోటిక్ నూతన టెక్నాలజీ తో 200 ఆపరేషన్లు విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. కీళ్ల మార్పిడి, జనరల్ శస్త్ర చికిత్సలు, స్త్రీ వైద్య నిపుణులు, నెఫ్రాలజీ విభాగంలో అత్యంత సేవలు అందించడంలో వైద్యుల పాత్ర చాలా గొప్పదని అన్నారు. గెట్ టు గెదర్ పెట్టగానే ఆపరేషన్ చేయించుకున్న పేషంట్లు రావడం ఆటపాటలతో అందర్నీ అలరించడం ఎంతో సంతోషాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. వారితో పాటు డాన్సులు వేయడం తనకు ఎంతో బాధ్యతను గుర్తు చేసినట్లు అనిపించిందన్నారు. ఇంతటి ఆనందానికి కారణం ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యులు, సిబ్బంది వల్లే ఇది సాధ్యమైందన్నారు. నిజామాబాద్ ప్రజలు హైదరాబాద్ వరకు వెళ్లకుండా నిజామాబాద్ నగరంలోని నోవా ఆసుపత్రిలో అతి తక్కువ ఖర్చుతో ఆపరేషన్ చేయడం జరుగుతుందన్నారు. నిరుపేద ప్రజలను గుర్తుపెట్టుకొని వారి బడ్జెట్ తగ్గట్టుగా వారికి అండగా నిలబడడమే నోవా లైఫ్ ఆసుపత్రి లక్ష్యమన్నారు. హైదరాబాద్ కంటే నోవా ఆస్పత్రిలోనే అత్యుత్తమ నూతన టెక్నాలజీతో ఆపరేషన్లు చేస్తున్నారని బాధితులు చెప్పడం ఎంతో సంతోషం గా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మరోసారి ఉప్పల్ డివిజన్‌కు భారీగా నిధుల ప్రవాహం

### సీఎం రేవంత్‌రెడ్డి చొరవతో రూ.11.13 కోట్ల నిధులు మంజూరు..

### సీఎంకు ధన్యవాదాలు తెలిపిన కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డి..

**అక్షర విజేత,ఉప్పల్ :** మేడ్చల్ జిల్లా ఉప్పల్ మండల్ ఉప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని ఉప్పల్ డివిజన్ కు సీఎం రేవంత్ రెడ్డి చొరవతో భారీగా నిధుల ప్రవాహం దీంతోని అభివృద్ధి పథంలో ఉప్పల్ డివిజన్ నల్ల పోచమ్మ దేవాలయం రోడ్డు శాంతి నగర్ లో బాక్స్ కల్వర్ట్ నిర్మాణం కోసం రూ.85 లక్షలు.సత్యనగర్‌లో ఎల్ టీ కల్వర్ట్ వద్ద బాక్స్ కల్వర్ట్ నిర్మాణం కోసం రూ.85 లక్షలు.హిందూ స్మశాన వాటిక నుండి భరత్ నగర్, మాల బస్తీ వరకు 1200 మి.మీ. డయా పైప్ లైన్ వేసేందుకు రూ.కోటి 25 లక్షలు. ఓల్డ్ ఉప్పల్‌లో సీవరేజ్ డ్రెయిన్‌ల రీమోడలింగ్ కోసం రూ.90 లక్షలు.పాత రిజిస్ట్రేషన్ ఆఫీస్ లేన్, వెంకటేశ్వర కాలనీ, రాఘవేంద్ర కాలనీలలో సీవరేజ్ డ్రెయిన్‌ల వేసేందుకు రూ. 40 లక్షలుపాత రిజిస్ట్రేషన్ ఆఫీస్ లేన్ లోని లక్ష్మారెడ్డి కాలనీలో దెబ్బతిన్న సీసీ రోడ్‌ను వేసేందుకు రూ.64 లక్షలు.సంతోషిమాత ఆలయం నుండి కావేరి నగర్ కల్వర్ట్ వరకు దెబ్బతిన్న సీసీ రోడ్డు వేసేందుకు రూ.కోటి 60 లక్షలు.కృష్ణా కెమికల్స్ నుండి ఇరిగేషన్ నాలా లక్ష్మీనారాయణ కాలనీ, శ్రీరామనగరపురం వరకు సీసీ రోడ్ నిర్మాణం, నీటి నిల్వ సమస్య తొలగింపు కు రూ. 60 లక్షలు.ఉప్పల్ పాత గ్రామంలో దెబ్బతిన్న సీసీ రోడ్ వేసేందుకు రూ.కోటి 15 లక్షలు.వరంగల్ హైవేకు కనెక్ట్ అయ్యే ఇంటర్నల్ రోడ్లలో యాక్సెస్ రోడ్లు వేసేందుకు రూ.79 లక్షలు.వీటీ కమాన్ నుండి స్వరూప్ నగర్ వరకు పైప్‌లైన్ ట్రెంచ్ పునరుద్ధరణకు రూ. 42 లక్షలు.భరత్ నగర్, శ్రీరామ కాలనీ, కావేరి నగర్ లలో సీసీ రోడ్లు వేసి నీటి నిల్వ తొలగింపుకు రూ.కోటి 20 లక్షలు.సూర్య నగర్ కాలనీ లో దెబ్బతిన్న రోడ్లు వేసేందుకు రూ.48 లక్షల





# కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే జిఎంఆర్





**అక్షర విజేత పటాన్చెరువు :** తిరుపతి పర్యటనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కాణిపాకం లో గల ప్రసిద్ధ శ్రీ స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానాన్ని గురువారం ఉదయం పటాన్చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు ఆశీర్వచనం అందించారు. వరసిద్ధి వినాయక స్వామి ఆశీస్సులతో పటాన్చెరు నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఎమ్మెల్యే జిఎంఆర్ తో పాటు మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు స్వామి వారిని దర్శించుకున్నారు.

# మూడో బ్రాంచ్ తో ప్రజల ముందుకొొచ్చిన హైపర్ మార్ట్



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** హైదరాబాదులోనే అతిపెద్ద హైపర్ మార్ట్ 3 వ బ్యాంక్ ను ప్రారంభించినట్లు వ్యవస్థాపకులు పొట్టి వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. అన్ని వర్గాల వారికి కావలసిన అవసరాలు తీర్చే విధంగా వాల్యూ జోన్ హైపర్ మాట్ కొలువుతీరిందని తెలిపారు. వినియోగదారులు వెచ్చించే ప్రతి పైసాకు విలువనిస్తుందని స్పష్టం చేశారు. దసరా నవరాత్రి వేడుకల సందర్భంగా ఎలక్ట్రానిక్స్ హోమ్ నీడ్స్ గ్రసరీస్ ప్రతి వస్తువుపై ఆఫర్లను అందిస్తున్నట్లు వెల్లడించారు. షాపింగ్ చేయడమే కాదు కుటుంబ సమేతంగా విహారయాత్ర చేసినట్లు వాల్యూ జోన్ నిలుస్తుందన్నారు. వ్యాల్యూషన్ ప్రారంభోత్సవం సందర్భంగా లిటిల్ హార్ట్స్ చిత్ర బృందం సందడి చేసింది తారలు మౌళి, తనూజ్, ప్రశాంత్, శివాని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఇప్పటికే పటాన్చెరువు, నాచారంలో రెండు స్టోర్స్ ను ప్రారంభించామని మూడో స్టోర్ అమీర్పేటలో అందుబాటులోకి తీసుకురావడం సంతోషంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో ఏపీ తెలంగాణ ప్రాంతాలకు తమ స్టోర్ ను విస్తరిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ రాజమౌళి, ఫౌండర్ ప్రసాదరావు, లలిత తదితరులు పాల్గొన్నారు.

# ప్రజ్ఞాపూర్ పెద్ద చెరువుకు కాలువను ఏర్పాటు చేయాలి

### సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య



**అక్షర విజేత గజ్వేల్ :** గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ పెద్ద చెరువు మత్తడికి అనుకూలంగా మత్తడి నుండి బ్రిడ్జి వరకు ప్రత్యేక కాలువ నిర్మాణం ఏర్పాటు చేసి గజ్వేల్ ప్రజ్ఞాపూర్ రోడ్డును రవాణా సదుపాయానికి అనుకూలంగా చేయాలని సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత నెల రోజుల కాలంలో సుమారు నాలుగైదు సార్లు పెద్ద చెరువు నిండి మత్తడి రావడంతో ప్రజ్ఞాపూర్ కాలనీలతోపాటు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ రహదారి మీద నుండి నీరు వెళ్లడం వల్ల కాలనీ వాళ్లతో పాటు వివిధ అవసరాల రీత్య రోడ్డుపైన వెళ్తున్న వారికి తీవ్రమైన సౌకర్యం ఏర్పడుతుంది. ప్రమాదాలు జరుగుతున్నాయి. మున్సిపల్ మరియు ఇరిగేషన్ అధికారులు వెంటనే జోక్యం చేసుకొని కాలువను ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రంగారెడ్డి బండ్ల స్వామి పాల్గొన్నారు.

# భారీ వర్షం కారణంగా కూలిన ఇల్లు

### కూలిన ఇంటిని పరిశీలించిన మండల అధికారులు





**అక్షర విజేత గజ్వేల్ :** భారీగా బుధవారం రాత్రి కురిసిన వర్షానికి మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలోని నారని భూలక్ష్మి ఇంటి గోడ కూలి ఇల్లు ధ్వంసం అయింది.విషయం తెలుసుకున్న మండల ప్రత్యేక అధికారి సాగర్,ఎంపీడీవో అశోక్ కుమార్ గ్రామ సెక్రెటరీ ప్రవీణ్ బాధిత కుటుంబ ఇంటిని పరిశీలించారు.ఈ సందర్భంగా బాధితురాలు భూలక్ష్మి మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా ఇంటి చుట్టూ నీరు నిలవడంతో ఇంటి గోడలు కూలుతున్నాయని ప్రభుత్వం మమ్మల్ని ఆదుకొని ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని అధికారులను వేడుకున్నారు.ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి సాగర్ ఎంపీడీవో అశోక్ కుమార్ సానుకూలంగా స్పందించి ఉన్నత అధికారులతో మాట్లాడి ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.అదేవిధంగా మండలంలోని ప్రజలు భారీ వర్షాల కారణంగా అప్రమత్తంగా ఉండాలని,శిథిలావస్థకు చేరిన ఇళ్ళలో నివసించరాదని ఇలాంటి ఇండ్లు ఇంకా ఎక్కడైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని మండల ప్రజలను కోరారు.

# డిషా కమిటీ సభ్యురాలిగా కొంతం దీపిక








**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** హైదరాబాద్ జిల్లా డిషా కమిటీ సభ్యురాలిగా ఎంపికైన 150వ వార్డు కార్పొరేటర్ కొంతం దీపిక గురువారం జరిగిన జిల్లా అభివృద్ధి సమన్వయ మానిటరింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశానికి కేంద్ర బొగ్గు %ు% గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి అధ్యక్షత వహించారు. అలాగే మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరి చందన, జాయింట్ కలెక్టర్ ముఖుంద్ రెడ్డి, హైదరాబాదు మెట్రో వాటర్ వర్క్స్ ఎండి అశోక్ రెడ్డి తో పాటు 40కి పైగా విభాగాల అధికార ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొంతం దీపిక వివిధ శాఖలకు సంబంధించిన ప్రజా సమస్యలను చర్చించి, వాటి పరిష్కారం కోసం సూచనలు చేశారు. ప్రజల తరఫున సమస్యలు చెప్పుకునే గొప్ప వేదికైందన్నారు. రాబోయే రోజుల్లో మరింత చురుకుగా పనిచేస్తానని కొంతం దీపిక తెలిపారు.

# రుద్రారంలో గణేష్ దేవాలయం హుండీ ఆదాయం ?25 లక్షలు దాటింది



**అక్షర విజేత పటాన్చెరువు :** పటాన్ చెరు: సంగారెడ్డి జిల్లాలోని రుద్రారంలో ఉన్న గణేష్ దేవాలయంలో 78 రోజుల హుండీ ఆదాయం లెక్కించారు. ఈ లెక్కింపులో దేవాలయానికి మొత్తం ?25,61,569 ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు. హుండీ ఆదాయంలో భాగంగా స్వామివారి హుండీ ద్వారా ?24,46,712 లభించింది. అన్నదానం హుండీలో ?1,14,857 ఆదాయం వచ్చినట్లు దేవస్థానం ఈఓ లావణ్య తెలిపారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ రంగారావు, దేవస్థానం చైర్మన్ హరి ప్రసాద్ రెడ్డి, ఈఓ లావణ్య, మరియు ధర్మకర్తల మండలి సభ్యులు నరసింహ గౌడ్, నాగరాజు గౌడ్, నరసింహులు, కృష్ణవేణి, నరసింహారెడ్డితో పాటు సేవా సమితి సభ్యులు కూడా పాల్గొన్నారు.

# నవరాత్రుల పూజా కార్యక్రమాలలో పాల్గొనాలని పద్మా రెడ్డికి (సీసీఎస్) ఆహ్వానం



**అక్షర విజేత, కాప్రా చర్లపల్లి :** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం కాప్రా మున్సిపల్ పరిధిలోని చర్లపల్లి డివిజన్ నాగార్జున నగర్ కాలనీ ఫేస్ వన్ లోనిమహా గౌరీ యూత్ సభ్యులు శరన్ననవరాత్రుల సందర్భంగా దుర్గామాత అమ్మవారిని ఏర్పాటు చేస్తున్నారు. నవరాత్రి పూజా కార్యక్రమాలకు చర్లపల్లి డివిజన్ కాలనీల సమాఖ్య అధ్యక్షులు ఏంపల్లి పద్మారెడ్డిని యూత్ సభ్యులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూనవరాత్రుల ను పురస్కరించుకొని అమ్మవారి వద్ద సెప్టెంబర్ 22వ తేదీ నుండి అక్టోబర్ 2 వ తేదీ వరకు జరిగే పూజా కార్యక్రమాల్లో పాల్గొని, అమ్మవారి అనుగ్రహంకు పాత్రులు కాగలరని కోరడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాగౌరీ యూత్ సభ్యులు రేవంత్, శీను, సంతోష్, మాదేశ్, తదితరులు పాల్గొన్నారు.

# అంబులెన్స్ లో మహిళ ప్రసవం.... కవలలకు జన్మ!



**అక్షరవిజేత మామడ:** మండలంలోని కమల్ కోట్ గ్రామానికి చెందిన జాదవ్ సంగీత గురువారం పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో కుటుంబ సభ్యులు 108 వాహనానికి సమాచారం అందించారు. వెంటనే సిబ్బంది గ్రామానికి వెళ్ళి వాహనంలో నిర్మల్ కు తరలిస్తుండగా మహిళ కు నొప్పులు ఎక్కువ కావడం తో మార్గమధ్యంలో వాహనాన్ని నిలిపి సురక్షితంగా నార్మల్ డెలివరీ చేశారు. సంగీతకు కవలలు మగ, ఆడ బిడ్డకు జన్మనిచ్చింది. ఈఎంటి సురేష్, పైలట్ హాఫీజ్ లు ప్రథమ చికిత్స అందించి నిర్మల్ ఆసుపత్రికి తరలించారు.

# ఆపద కాలంలో ఆర్థిక సాయం చేసిన..పూర్ణచంద్ర రెడ్డి





**అక్షర విజేత ఎర్రుపాలెం :** ప్రార్థించేపెదవులకన్నా.. సాయం చేసే చేతులు మిన్న అనే నుడికారాన్ని తన స్వాకారంగా చేసుకొని ఆపద కాలములో ఆపన హస్తం అందిస్తూ తమ దాతృహృదయాన్ని చాటిన మండల పరిధిలోని భీమవరం గ్రామానికి చెందిన పరిపూర్ణ హృదయుడు యర్రమల పూర్ణచంద్రారెడ్డి సేవా కార్యక్రమాలను మండల ప్రజలు ఎంతగానో కొనియాడుతున్నారు. ఎర్రుపాలెం మండలం మీ నవోలు గ్రామానికి చెందిన గుడిపూడి వెంకటేశ్వరరావు అలియాస్ ( పానకాలు)ఇటీవల మృత్యువాత పడ్డారు. కుటుంబ పెద్ద మరణించడంతో కుటుంబ ఆర్థిక పరిస్థితిని గమనించి ఆదుకునేందుకు ముందుకు వచ్చి తమ వంతు సహాయంగా కుటుంబానికి గురువారం పదివేల రూపాయల నగదును పంపించి ఆర్థికంగా ఆదుకున్న గొప్ప మానవతవాది.ఇవే కాకుండా మండలంలో అనేక సహాయక సహకారాలు అందిస్తూ తమ సేవ గుణాన్ని చాటుకున్నారు.దీన బాంధవులకు బంధువై, ఆప్తులకు అన్న వై, ప్రేమానురాగాలు పంచుతున్న మనసున్న మన పరిపూర్ణుడిని మీనవోలు గ్రామస్తులు, కుటుంబ సభ్యులు సహృదయంతో కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు ముక్కర సంజీవరెడ్డి,షేక్ జానీ పాషా, ముక్కర సందీప్ రెడ్డి, మారపోగు జమలయ్య,షేక్ బాజీ,సున్నపు వెంకటేశ్వర్లు, నంద్రు ఆనందరావు,మిద్దె వీరలంకమ్మ,గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అండర్ 14 క్రికెట్ జట్టు ఎంపిక



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుండి అండర్ 14 క్రికెట్ జట్టును జోనల్ సెక్రటరీ సుశీల ఆధ్వర్యంలో గురుకుల విద్య పీట్ లో క్రికెట్ మ్యాచ్ నిర్వహించి యువకుల ప్రతిభను పరిశీలించి 16 మందిని సెలక్షన్ చేశారు. దసరా సెలవుల తర్వాత జిల్లా జట్టు ఎంపిక ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, టీడీలు నరసింహ, రాజు, యాదమ్మ, అప్సర నిస, కవిత, రాములయ్య, శేఖర్ శ్రీకాంత్, అంజి, హరీష్, రవి, తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ సామ్యవాదానికి తిరుగులేదు









## అణచివేతకు వ్యతిరేక పోరాటానికి మతం రంగు

## ముస్లిం వ్యతిరేక పోరాటంగా ఆర్ఎస్ఎస్, బీజేపీ చిత్రీకరణ

## సాయుధ పోరాట స్ఫూర్తితోనే భూసంస్కరణల అమలు

## ఏచూరి స్ఫూర్తితో శాస్త్రీయ సామ్యవాదం కోసం పురోగమిద్దాం.

## తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల ముగింపు సభలో సీపీఐ (ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ

**అక్షర విజేత ఖమ్మం :** శాస్త్రీయ సామ్యవాదానికి తిరుగు లేదని సీపీఐ (ఎం) అఖిల భారత ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ అన్నారు. మోడీ, షా, ఆర్ఎస్ఎస్ త్రిశూలంలా వ్యవహరిస్తూ మెజార్టీ ప్రజానీకాన్ని మత ప్రాతిపదికన విభజించాలని చూస్తున్నాయని తెలిపారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని సైతం వక్రీకరించేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. సీపీఐ (ఎం) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో బుధవారం రాత్రి నిర్వహించిన ‘ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల ముగింపు సభ’లో బేబీ ముఖ్య వక్తగా హాజరయ్యారు. సీపీఐ (ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ సభకు ముందుగా సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వీరులకు జోహార్లు తెలుపుతూ ఎంఏ బేబీ ప్రసంగించారు. దున్నే వానికి భూమి, భూసంస్కరణల అమలు సాయుధ పోరాట ఫలితం అని తెలిపారు. భూమిని తీవ్ర సమస్యగా చూపింది ఈ పోరాటమేనని చెప్పారు. సాయుధ పోరాట ఫలితంగానే కేరళ, పశ్చిమ బెంగాల్, త్రిపుర రాష్ట్రాల్లో తొలుత భూ సంస్కరణలు అమలు అయ్యాయని, ఆ తర్వాతే దేశవ్యాప్తంగా విస్తరించారని తెలిపారు. ఆర్ఎస్ఎస్ ఎక్కడ స్వాతంత్ర్యం కోసం, నైజాం ప్రభువుకు వ్యతిరేకంగా పోరాడ లేదన్నారు. మోడీ, షాకు మాత్రమే రక్షణ మంత్రిగా వ్యవహరిస్తున్న రాజ్ నాథ్ సింగ్ వీర తెలంగాణ పోరాటానికి మతం రంగు పులుముతున్నారని ఆరోపించారు. ఎర్రజెండా ఉద్యమ కారణంగా... శ్రమజీవుల పోరాట ఫలితంగా తెలంగాణలోని నాటి ఫ్యూడల్ ప్రభుత్వం కూలిందన్నారు. ఎంతో మహత్తర చరిత్ర ఉన్న సాయుధ రైతాంగ పోరాటాన్ని వక్రీకరించటం ఎవరి తరం కాదన్నారు. నెహ్రూ ఏ మతాచారం ప్రకారం తనని ఖననం చేయొద్దని, నారాయణ గురు కులం, మతం లేదని అంటే మహాత్మా గాంధీ వర్క్ ఈజ్ వర్షిప్ ( పని దైవంతో సమానం) అన్న విషయాన్ని గుర్తు చేశారు. అన్ని మతాల ప్రజలు సహజీవనం చేస్తున్న దేశంలో ఆర్ఎస్ఎస్ విద్వేషాలను రెచ్చగొట్టి ప్రయోజనం పొందాలని చూస్తుందన్నారు. గోల్వాల్కర్ ‘బంచ్ ఆఫ్ థాట్స్’ పుస్తకంలో ముస్లిం, క్రిస్టియన్, కమ్యూనిస్టులను శత్రువులుగా పేర్కొన్న విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. భూమి, భుక్తి, విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తితో.. పార్టీ 24వ జాతీయ మహాసభల్లో తీసుకున్న నిర్ణయం మేరకు విశాల ప్రాతిపదికన ఎర్రజెండా ఉనికిని విస్తరింప చేయాలని పిలుపునిచ్చారు.

### శ్రామిక వర్గ నేతగా ఏచూరిని గుర్తుపెట్టుకోవాలి.

అద్భుతమైన అసాధారణ శ్రామిక వర్గ నేతగా సీతారాం ఏచూరి ని గుర్తుంచుకోవాలని ఎంఏ బేబీ అన్నారు. ఏచూరితో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. 14వ పార్టీ జాతీయ కాంగ్రెస్ లో బసవ పున్నయ్య ఇచ్చిన భరోసాతో సీతారాం ఏచూరి శాస్త్రీయ సామ్యవాదానికి తిరుగు లేదనే రీతిలో డ్రాఫ్ నెగ్గేలా చూశారన్నారు. మార్క్స్ , ఎంగిల్స్ ‘ప్యారిస్ కమ్యూన్’ విఫలం కావచ్చు కానీ ‘ కమ్యూన్ ఆఫ్ ఇండియా’ విఫలం కాదని అణచివేతకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ సాయుధ పోరాటం నిరూపించిందని పేర్కొన్నారు. ప్రముఖ విద్యావేత్త ఐ వీ రమణారావు బేబీ ఉపన్యాసాన్ని తెలుగులోకి అనువదించారు. అంతకుముందు సీతారాం ఏచూరి పై నవతెలంగాణ, ప్రజాశక్తి ప్రచురించిన ‘ ఓ సోషలిస్ట్ ఆచరణ పథం’ పుస్తకాన్ని బేబీ ఆవిష్కరించారు. పార్టీ రాజకీయ విద్యా విభాగం సభ్యులు ‘తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం’ జ్ఞాపికను బేబీకి అందజేశారు.

### సాయుధ పోరాట వక్రీకరణ సాధ్యం కాదు: తమ్మినేని

బీజేపీ, ఆర్ఎస్ఎస్ ఎంత ప్రయత్నించినా తెలంగాణ సాయుధ పోరాట వక్రీకరణ సాధ్యం కాదని సీపీఐ (ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు. సెప్టెంబర్ 17వ తేదీని ఆయా పార్టీలు విద్రోహ దినం, విలీన దినం, విమోచన దినంగా పేర్కొంటున్నాయి అన్నారు. ఎవరెలా చెప్పినా సాయుధ పోరాటం ఎర్ర జెండా పోరాటం తప్ప మరి ఏదీ కాదన్నారు. నెహ్రూ సైన్యం కమ్యూనిస్టులను బలిగొనేందుకు వచ్చింది తప్ప నిజామును లొంగ తీసుకునేందుకు కాదన్నారు. ఒకవేళ లొంగ తీసుకునేందుకు వస్తే రాజ్ ప్రముఖ్ హోదా ఇచ్చేది కాదన్నారు. రూ. లక్షల విలువైన భరణాలు ప్రసాదించేది కాదని తెలిపారు. కమ్యూనిస్టుల పోరాట ఫలితంగా 3,000 గ్రామాలకు విముక్తి లభించిందని తెలిపారు. నెహ్రూ సైన్యాలు 4000 మంది కమ్యూనిస్టులను పొట్టన పెట్టుకున్న విషయాన్ని గుర్తు చేశారు. సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న తీరును ‘ఏనుగు – గుడ్డివాళ్ల’ కథ ద్వారా వివరించారు. తెలంగాణలో ఎర్రజెండా ఎగురుతుంది అనే ఉద్దేశంతోనే నెహ్రూ సైన్యాలను పంపించినట్లు తెలిపారు. ఈ సభలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, రాష్ట్ర కమిటీ సభ్యులు మాచర్ల భారతి, మచ్చా వెంకటేశ్వర్లు, ఏజే రమేష్, బుగ్గ వీటి సరళ, కళ్యాణం వెంకటేశ్వరరావు, బండి రమేష్, వై. విక్రమ్, సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, ఎం. సుబ్బారావు, చింతలచెరువు కోటేశ్వరరావు, పి. సోమయ్య, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పార్టీ నాయకులు మాదినేని రమేష్, బండి పద్మ, అన్నవరపు సత్యనారాయణ, లిక్కి బాలరాజు, మదుపల్లి గోపాలరావు, శీలం సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. సభ ప్రారంభానికి ముందు సదానందం నేతృత్వంలో ప్రజానాట్యమండలి కళాకారులు ఆలపించిన ‘సాయుధ రైతాంగ పోరాట గీతాలు’ ఆకట్టుకున్నాయి.

# ప్లాస్టిక్ వద్దు వెదురు ముద్దు

## ఘనంగా ప్రపంచ వెదురు దినోత్సవం.

## ప్రభుత్వం మేదర్లకు ఉచితంగా వెదురు సరఫరా చేయాలి.

## మహేంద్ర (మేదరి) సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఇందూరి శ్రీనివాస్.







**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ప్రపంచ వెదురు దినోత్సవ సందర్భంగా ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తా వద్ద గురువారం ప్రపంచ వెదురు దినోత్సవ కార్యక్రమాన్ని మహేంద్ర (మేదరి) సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఇందూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, రాష్ట్ర మహేంద్ర (మేదరి) సంఘం అధ్యక్షులు జెర్రీ గల శ్రీనివాస్ హాజరయ్యారు. ముందుగా మహేంద్ర మేదరి కులగురువు సీతయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గురునాథ్ రెడ్డి మాట్లాడుతూ మేదరులు వెదురు కర్రలను ఉపయోగించి తయారు చేసే పరికరాలు మనిషి పుట్టినప్పటి నుండి కాటికెళ్లే వరకు ఉపయోగపడతాయని అన్నారు. ఈ ప్లాస్టిక్ వస్తువులు వాడకం వల్ల మేదరుల వృత్తి దెబ్బతీస్తుంది. కాబట్టి మేదరులు ప్లాస్టిక్ కు నిరోధించే తమ వస్తువులను తయారు చేసి మార్కెట్ చేయాలని అన్నారు. దీనికి కాంగ్రెస్ ప్రభుత్వం నుండి అన్ని రకాల సహాయ సహకారాలు అందే విధంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి దృష్టికి తీసుకెళ్లి సంఘ నిర్మాణానికి సహకరిస్తామన్నారు. ఇందూరి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడటం వల్ల మానవ జీవన ప్రమాణం 100 సంవత్సరాల నుండి 60 సంవత్సరాలకు తగ్గిందని ప్రభుత్వం చేతి వృత్తుల వారికి సహాయం అందించి ప్లాస్టిక్ ను నిరోధించే విధంగా చర్యలు చేపట్టాలని అలాగే ప్రభుత్వం మేదర్లకు ఉచితంగా వెదురు సరఫరా చేయాలన్నారు. శ్రీశైలంలో ఉన్న విధంగా మేధరులకు యాదగిరిగుట్ట పై సత్రం ఏర్పాటు చేయాలని, అలాగే రానున్న స్థానిక ఎన్నికలలో మేదరులకు ఎక్కువ సంఖ్యలో సీట్లు కేటాయించి వారి గెలుపుకు సంఘ సభ్యులు అందరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మైపాల్, పిఎసిఎస్ చైర్మన్ పాండురంగారెడ్డి, ఓబీసీ చైర్మన్ సుబ్బురు పాండు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లికా, మేదరి సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి రమకాంత్, రాష్ట్ర ఉద్యోగ సంఘం ప్రధాన కార్యదర్శి వ్యతిరే నాగరాజు, రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు పద్మ, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఇందూరి చెన్నయ్య, కోశాధికారి యనమల యాదగిరి, ప్రచార కార్యదర్శి నోముల మహావీర్, సంఘ నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రోబోటిక్ చికిత్సతో ఆపరేషన్లు విజయవంతం







## నోవా లైఫ్ హాస్పిటల్ వైద్యులు నవీన్ మాలు



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** జిల్లా కేంద్రంలోని నోవా లైఫ్ ఆసుపత్రిలో 200 ఆపరేషన్లు విజయవంతంగా పూర్తి చేసుకున్నట్లు ఆస్పత్రి వైద్యులు నవీన్ మాలు, దీపమాలు తెలిపారు. ఆసుపత్రిలో చికిత్స పొందిన పేషంట్లతో గురువారం గెట్ టు గెదర్ కార్యక్రమాన్ని ఆస్పత్రిలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్యులు నవీన్ మాలు, దీపమాలు మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో అత్యధికంగా రోబోటిక్ నూతన టెక్నాలజీ తో 200 ఆపరేషన్లు విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. కీళ్ల మార్పిడి, జనరల్ శస్త్ర చికిత్సలు, స్త్రీ వైద్య నిపుణులు, నెఫ్రాలజీ విభాగంలో అత్యంత సేవలు అందించడంలో వైద్యుల పాత్ర చాలా గొప్పదని అన్నారు. గెట్ టు గెదర్ పెట్టగానే ఆపరేషన్ చేయించుకున్న పేషంట్లు రావడం ఆటపాటలతో అందర్నీ అలరించడం ఎంతో సంతోషాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. వారితో పాటు డాన్సులు వేయడం తనకు ఎంతో బాధ్యతను గుర్తు చేసినట్లు అనిపించిందన్నారు. ఇంతటి ఆనందానికి కారణం ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యులు, సిబ్బంది వల్లే ఇది సాధ్యమైందన్నారు. నిజామాబాద్ ప్రజలు హైదరాబాద్ వరకు వెళ్లకుండా నిజామాబాద్ నగరంలోని నోవా ఆసుపత్రిలో అతి తక్కువ ఖర్చుతో ఆపరేషన్ చేయడం జరుగుతుందన్నారు. నిరుపేద ప్రజలను గుర్తుపెట్టుకొని వారి బడ్జెట్ తగ్గట్టుగా వారికి అండగా నిలబడడమే నోవా లైఫ్ ఆసుపత్రి లక్ష్యమన్నారు. హైదరాబాద్ కంటే నోవా ఆస్పత్రిలోనే అత్యుత్తమ నూతన టెక్నాలజీతో ఆపరేషన్లు చేస్తున్నారని బాధితులు చెప్పడం ఎంతో సంతోషం గా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టులపై కేసు నమోదు ను ముక్తకంఠం తో ఖండించిన అఖిలపక్షం












**టీ న్యూస్ సాంబశివరావు సాక్షి ఎడిటర్ ధనుంజయ్ పై కేసులు ఉపసంహరించుకోవాలి.**

**మీడియాపై అణచివేత ధోరణి మానుకోవాలి.సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి రంగారావు.**

**మీడియాకు స్వేచ్ఛ లేకుండా చేస్తున్నారు: సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు హేమంతరావు**

**అక్రమ కేసులు అనేవి మంచిది కాదు: పువ్వల దుర్గా ప్రసాద్ కాంగ్రెస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు**

**కేసు ఉపసంహరించుకునే వరకు ఉద్యమాన్ని ఆపేది లేదు: టియుడబ్ల్యూజే టి జె ఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ.**

**అక్షర విజేత ఖమ్మం:-** యూరియా కొరతతో రైతులు ఎదుర్కొంటున్న సమస్యను కవరేజ్ కోసం వెళ్ళిన ఖమ్మం జిల్లా టీ న్యూస్ బ్యూరోసాంబశివరావు,సాక్షి పత్రిక ఎడిటర్ ధనుంజయ్ రెడ్డి లపై కేసు నమోదు చేయడాన్ని అఖిలపక్ష పార్టీలు ముక్తకంఠంతో ఖండించాయి. తక్షణమే టీ న్యూస్ బృందంపై సాక్షి ఎడిటర్ పై కేసును తక్షణమే ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయంలో టియుడబ్ల్యూజే టీజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టులపై అక్రమ కేసుల అంశంపై టీజెఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి సమన్వయకర్తగా రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, సిపిఐ, కాంగ్రెస్, సిపిఎం, బి ఆర్ ఎస్, టీయూడబ్ల్యూజే ఐ సి యు , న్యూడెమోక్రసీ ఇతర ప్రజా సంఘాలను నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పాలకవర్గం దృష్టికి తీసుకెళ్లేందుకు వార్త కవరేజ్ కి వెళ్ళిన వారి జర్నలిస్టులపై ప్రభుత్వం నిర్బంధాలు కొనసాగించడం తగదన్నారు. టీవీ ఛానల్ ను పత్రికలను భజన మీడియా గా మార్చుకున్నందుకు పాలకవర్గం ఇలాంటి నిర్బంధాలు ప్రయోగిస్తుందని విమర్శలు చేశారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక జర్నలిస్టులపై రచయితలపై దాడులు మరింత పెరుగుతున్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యను వాస్తవమైన విషయాన్ని వార్తా కథనాలుగా రాస్తే తప్పేంటి అని వారు ప్రశ్నించారు? పాలకవర్గాలు మారిన జర్నలిస్టులపై నిర్బంధాలు యధావిధిగా కొనసాగుతున్నాయని భవిష్యత్తులో జర్నలిస్టులపై కేసు నమోదు చేయాలంటే భయపడేలా ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సాంబ, నాగరాజు రాజేష్, సాక్షి ఎడిటర్ ధనుంజయ్ లపై కేసులు ఉపసంహరించుకోకపోతే మరోసారి ప్రత్యక్ష ఆందోళనకు నిర్వహించాలని తీర్మానించారు. మీడియాపై అణచివేత ధోరణి మానుకోవాలి: సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పి రంగారావు స్వతంత్రంగా ఎదగాలనే మీడియా ఆలోచన నిర్బంధల ద్వారా లోపర్చుకోవాలని ఆలోచనను ప్రభుత్వం మానుకోవాలని రాష్ట్ర కార్యదర్శి పి .రంగారావు అన్నారు యూరియా వార్తలను వాస్తవమైన విషయాలను కవరేజ్ చేసినందుకు రాజ్య ద్రోహం కేసు నమోదు చేయడం అన్యాయమన్నారు. బిజెపి పాలిత ప్రాంతాలలో జర్నలిస్టులపై దాడులు మరింత పెరిగాయని ప్రస్తుతం కాంగ్రెస్ కూడా అదే అదే ధోరణితో వ్యవహరిస్తుందని అన్నారు. కేసును ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మీడియాకు స్వేచ్ఛ లేకుండా చేస్తున్నారు: సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు బి హేమంతరావు గత ప్రభుత్వం హయంలో కొనసాగిన నిర్బంధాలే కాంగ్రెస్ హయాంలో కూడా కొనసాగుతున్నాయని సిపిఐ జాతీయ నేత భాగం హేమంత్ రావు అన్నారు. మాకు వ్యతిరేకంగా వార్తలు రాస్తే కేసులు నమోదు చేస్తామని బెదిరించడం సరికాదన్నారు.బిజెపి పాలిత ప్రాంతంలో దాడులు ఎక్కువయ్యాయని, తెలంగాణలో యూరియా సమస్యను రాసిన నేతలపై రాజ ద్రోహం కేసులు పెట్టడం ప్రజాస్వామ్యం కాదన్నారు. అక్రమ కేసులు మంచి సంప్రదాయం కాదు: పువ్వల దుర్గా ప్రసాద్ కాంగ్రెస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు జర్నలిస్టులపై మా ప్రభుత్వం కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడదని, ఒకవేళ అక్రమ కేసులు బనాయిస్తే అది మంచి సంప్రదాయం కాదని డిసిసి ఖమ్మం జిల్లా అధ్యక్షులు పి.దుర్గ ప్రసాద్ అన్నారు. గోపవరం లో యూరియా సమస్యను ప్రభుత్వానికి వ్యతిరేకంగా చెప్పాలని అత్యుత్సాహం తో రైతులను రెచ్చగొట్టినట్టు మా దృష్టికి వచ్చిందని రైతు స్వ హస్తాలతో రాసి ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్టేషన్లో కేసు నమోదు అయిన విషయం తెలిసిందని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్న అధికార పార్టీలో ఉన్న జర్నలిస్టుల పక్షానే తమ పార్టీ ఉంటుందని పేర్కొన్నారు. జర్నలిస్టుల పై వెంటనే కేసు నమోదు చేసే పద్ధతి మానుకోవాలి: రామ్ నారాయణ ఐ జె యు రాష్ట్ర కార్యదర్శి జర్నలిస్టులు అనగానే వెంటనే కేసు నమోదు చేసి చర్యలు మానుకోవాలని ఐ జె యు రాష్ట్ర కార్యదర్శి రామ్ నారాయణ అన్నారు. జర్నలిస్టులపై కేసు కుటుంబం మీదనే ప్రభావం ఉంటుందని,కానీ దాని ప్రభావం అధికార పార్టీకి అధికారులకు భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. యూరియా కోసం మంత్రీ తుమ్మల నాగేశ్వరరావు చేస్తున్న కృషిని స్వాగతిస్తున్నాను అని అదే సందర్భంలో కేసులు నమోదు చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. యూరియా కొరత అంశాన్ని కప్పిపుచ్చుకునేందకె కేసులు: బి ఆర్ ఎస్ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు సకాలంలో రైతులకు యూరియా అందించే విషయంలో తెలంగాణ కాంగ్రెస్ సర్కార్ పూర్తిగా విఫలం అయిందని వాస్తవమైన విషయాలను ప్రసారం చేస్తే తప్పేంటి అని ప్రశ్నించారు? ప్రజలకు వాస్తవాలు తెలియకుండా అడ్డుకునేందుకే మీడియా ప్రతినిధులపై కక్ష సాధింపు కేసులో నమోదు చేసిందని ఆరోపించారు. 100శాతం కుట్రపూరితమైన కేసు నమోదు చేశారు: అడ్వకేట్ జె ఎ సి చైర్మన్ తిరుమల రావు రాజ్యాంగంలో ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడుతున్న జర్నలిస్టుపై 100 శాతం కుట్రపూరిత మైన కేసు నమోదు చేశారని అడ్వకేట్ జేసి చైర్మన్ తిరుమల రావు అన్నారు. గవర్నర్ ,దేశ ప్రధానిలపై దాడి చేస్తే నమోదు చేసే సెక్షన్స్ పెట్టి చట్ట విరుద్ధంగా నిర్బంధించే కుట్ర ప్రభుత్వం వైపు నుంచి జరిగిందని తక్షణమే కేసు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. దుర్మార్గమైన చర్య.. అధికారంలో కి రాగానే మారిపోతారా? సి పి ఎం కళ్యాణ వెంకటేశ్వరరావు యూరియా సమస్య కవరేజ్ కి వెళ్ళిన జర్నలిస్టులు పై కేసు నమోదు చేయడం దుర్మార్గమైన చర్యని సిపిఎం నాయకులు కళ్యాణ వెంకటేశ్వరరావు అన్నారు. ప్రతిపక్షం నుండి అధికారంలోకి రాగానే జర్నలిస్ట్ ను నిర్బంధిస్తారా అని ప్రశ్నించారు. సిపిఎం సిఐటియు నిరంతరం జర్నలిస్టుల పక్షాన ఉంటుందని తెలిపారు ఉన్నది ఉన్నట్లు రాస్తే ఉలుకెందుకు ? వృత్తిపరమైన ఆటంకాలు సృష్టిస్తే ఊరుకునేది లేదు : ఐ జె యు రాష్ట్ర నాయకులు మాటేటి వేణుగోపాల్ జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు ఏనుగు వెంకటేశ్వరరావు, మైసా పాపారావు ప్రభుత్వ వైఫల్యాలను ఉన్నది ఉన్నట్లుగా ప్రజలకు వివరిస్తుంటే ప్రభుత్వం ఎందుకు ఉలిక్కిపడుతుందని ఐజెయు నేతల ప్రశ్నించారు? బాధ్యత కలిగిన జర్నలిస్టులకు వృత్తిపరమైన అడ్డంకులు సృష్టిస్తే సహించేది లేదని తిరుగుబాటు ఉధృతం చేస్తామని వారు పేర్కొన్నారు. జర్నలిస్టుకు ఎక్కడ అన్యాయం జరిగిన తుది పోరుకు ఐజె యు సిద్ధంగా ఉంటుందని వారు తెలిపారు. జర్నలిస్టుల రక్షణ చట్టం తేవాలి:కనకం సైదులు చైర్మన్ స్థంబాద్రి మ్యూచివల్ కో - ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ వాస్తవమైన విషయాలు టెలికాస్ట్ చేస్తే ప్రభుత్వం ఇలాంటి నిర్ణయం తీసుకోవడానికి తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు పోలీసులు ఇతర రాజకీయ నాయకులు స్నేహపూరితంగా వ్యవహరిస్తూ దాడులు కేసులు పెడుతున్నారని. తక్షణమే జర్నలిస్టుల రక్షణ చట్టం తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. ఏకపక్ష నిర్ణయాలతో ప్రభుత్వానికి నష్టం:బొల్లం శ్రీనివాస్ కార్యదర్శి వార్త కవరేజీ విషయంలో ఏకపక్షంగా ఆలోచిస్తూ జర్నలిస్టులపై కేసులను నమోదు చేయడం సరైనది కాదని దీని పర్యావసనాలు రాష్ట్ర ప్రభుత్వంపై ఉంటుందని శ్రీనివాస్ హెచ్చరించారు. అధికార అహంకారంతో జర్నలిస్టులపై కేసుల నమోదు చేస్తే తిరుగుబాటు బలంగా ఉండేలా ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు మోహన్ రావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జితేందర్ రెడ్డి, క్లెయిమెంట్ తెలంగాణ విద్యావంతుల వేదిక నాయకుల నరేందర్, పిడిఎస్ యు జిల్లా కార్యదర్శి వెంకటేష్ జర్నలిస్టులకు మద్దతుగా మాట్లాడారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న వారిలో టీ జె ఎఫ్ టెంజు జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీ కాంత్, జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, ఐ జె యు రాష్ట్ర నాయకులు మురారి ఎలెక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు మామిడాల భూపాల్, కార్యదర్శి మహేందర్, ఐ జె యు నగర అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీనివాస్, నామా పురుషోత్తం,టి జె ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు దుంపటి భాస్కర్, మందుల ఉపేందర్,ఆర్ టీవీ ఉదయ్, 6టివి హరీష్, శ్రీధర్ శర్మ, చక్రవర్తి, అమరవరపు కోటేశ్వర రావు, రామిశెట్టి విజేత , ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, టెంజు నగర అధ్యక్షులు యాలమందల జగదీష్, కార్యదర్శి అశోక్ ఉపాధ్యక్షులు సాయి, కిరణ్, కల్యాణ్, సాయి, , కొమ్ము ఉపేందర్, జీవన్ రెడ్డి వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నాయకులు సుధాకర్, రంగా నాగేశ్వర రావు, బాబు,సతీష్, పృథ్వీ, శంకర్,ఫోటో గ్రాఫర్ యూనియన్ నాయకులు రాజు, మహేశ్, స్టార్ శ్రీను, రవి శంకర్ టి జె ఎఫ్ నాయకులు ముత్యాల కోటేశ్వరరావు అంతోటి శ్రీనివాస్,నరేందర్, మోదుగు శ్రీధర్, నల్లమోతు శ్రీనివాస్, ఇస్సాంపల్లి వెంకటేశ్వర్లు, కూరపాటి నరేష్, ఈశ్వరి, తోట గణేష్,బి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పోర్లదండాలతో జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న డైలీ వేజ్ కాంటినింజెంట్ వర్కర్లకు టైం స్కేల్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ




**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కొమురం భీమ్ జిల్లా కలెక్టరేట్ ఎదుట గిరిజన ఆశ్రమ పాఠశాలలు మరియు హాస్టల్స్ డైలీవేజ్ అవుట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్స్ జేఏసీ గా చేపడుతున్న సమ్మె ఏడవ రోజు చేరుకున్న సందర్భంగా పోర్లదండాలతో జిల్లా కలెక్టర్ ఎదుట నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేయడం జరిగింది ఈ సంధర్భంగా వెలిశాల క్రిష్ణమాచారి తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలలు హాస్టల్స్ డైలీవేజ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ గిరిజన హాస్టల్ వర్కర్లకు 7 నెలల నుండి వేతనాలు రాక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు అలాగే వేసవి కాలంలో వేతనాలు చెల్లించాలని ఇది వరకే సమ్మర్ క్యాంపు వేతనాలు కూడ పెండింగ్ లో ఉన్నాయని అధికారులు స్పందించి వెంటనే పెండింగులో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు నిరవధిక సమ్మె సంధర్భంగా గిరిజన హాస్టల్ వర్కర్లను పర్మినెంట్ టైం స్కేల్ చేయాలని అప్పటి వరకు జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం జీతాలు చెల్లించాలని. వేతనాలు తగ్గించే జివో నెంబర్ 64 రద్దు చేయాలని డిమాండ్ చేశారు మరణించిన వారి స్థానంలో కుటుంబ సభ్యులకు పని కల్పించాలని పూర్తి కాలం పని చేస్తున్న వారందరికి పూర్తి వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న వెంటనే హాస్టల్స్ లో పనిచేస్తున్న వర్కర్ల సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభల్లో మాట్లాడుతూ పేద ఆదివాసి పిల్లలు మంచి చదువులు చదువుకోవడానికి సకల సౌకర్యాలు కల్పిస్తున్నామని మాట్లాడుతున్నారు మా ప్రభుత్వ హాయంలో బడి పిల్లల్లో డ్రాప్ అవుట్ తగ్గాయని ప్రభుత్వమే పిల్లలకు మూడు పూటల భోజనం పెడుతుందని ఆరోగ్యంగా ఉండడానికి కారణం మా ప్రభుత్వమేనని గురువారం రోజు చదువుతున్నటువంటి పిల్లలు రేపటి రోజున డాక్టర్లు ఇంజనీర్లు కలెక్టర్లు కావడానికి కారణం పూర్తిగా ప్రభుత్వమేనని గొప్పలు చెప్పుకోవడం బాగుంది ఇది వాస్తవం కూడ కానీ గిరిజన హాస్టల్ వర్కర్లు మాత్రం పాఠశాలల్లో పిల్లలను తమ పిల్లలుగా భావించి ప్రతిరోజు మూడు పూటల భోజనం వండిపెడుతూ ఆరోగ్యంగా ఉండడానికి కారణం అవుతున్నారు ఒక సీఎం స్థానంలో ఉండి అసలు విషయాన్ని పక్క తోవ పట్టించి తమ ప్రభుత్వం యొక్క గొప్పలు చెప్పుకోవడం చాలా సిగ్గుచేటని నెలల తరబడి వేతనాలు రాకున్నా ఆ పిల్లలకు సకాలంలో భోజనాన్ని వండి పెడుతూ వారి బాగోవులు చూస్తున్న హాస్టల్ వర్కర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలని లేని పక్షంలో పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు నిర్వహిస్తున్న సమ్మెకు మద్దతు తెలుపుతూ నంది పద్మ ఐద్వా జిల్లా సహాయక కార్యదర్శి మరియు అంబాల ఓదెలు సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం బీ.ఆర్.ఎస్ కె.వి యూనియన్ బెల్లంపల్లి ఏరియా అధ్యక్షులు తమ పూర్తి మద్దతును తెలియజేశారు కార్యక్రమంలో తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలలు హాస్టల్స్ డైలీవేజ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు టేకం ప్రభాకర్ మరియు యూనియన్ జిల్లా అధ్యక్షులు తొడసం వసంత్ రావ్ కోశాధికారి మరప రాంబాయి, యూనియన్ ఉపాధ్యక్షులు అరికెలకోటయ్య మరియు యూనియన్ నాయకులు సదాశివ్ లక్ష్మణ్ భారత్ రమేష్ కుడుమెత సంతోష్ శశికళ ప్రమీల ఇందు రామదాస్ గంగుబాయి జంగుదేవి సీతారాం తిరుపతి రుక్మాబాయి దివ్య లక్ష్మి మాన్కు రాధబాయి మరియు ఇతరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో బతుకమ్మ వేడుకలు





**అక్షర విజేత గజ్వేల్ :** గజ్వేల్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో గురువారం రోజు ఉదయం బతుకమ్మ వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అనిత అబ్రహం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తెలంగాణలో బతుకమ్మ గొప్ప పండుగ అని పూలతో పూజించే పండుగ అని, ప్రకృతి పండుగ అని, ఎంగిలిపూల బతుకమ్మలతో ప్రారంభించి సద్దుల బతుకమ్మలతో ముగిసే 9 రోజుల రమనీయ సుందరమైన ప్రకృతి పండుగ అని, ప్రకృతికి ఎలాంటి హాని కలిగించని పండుగ బతుకమ్మ పండుగ యొక్క విశిష్టతను ఎంతో గొప్పగా చాటి చెప్పడం జరిగింది. కళాశాల వైస్ ప్రిన్సిఫాల్స్ మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచుల రమణీయ పండుగ బతుకమ్మ అని తెలియజేయడం జరిగింది. అధ్యాపకులు విద్యార్థినులు బతుకమ్మ ఆడారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జె ఉమారాణి, కమలా క్రిస్టియాన,ఐక్యూ ఏసి కో-ఆర్డినేటర్ ఎం ఎం లక్ష్మి, శ్రీలత, సౌజన్య ,జె.వి.ఆర్ అర్చన, శోభారాణి ,సిహెచ్ ఉమారాణి, సరోజ,సరోజిని, జ్యోతి ,స్వర్ణ, అనురాధ,శృతి ,సునీత మరియు విద్యార్థినిలు పాల్గొని బతుకమ్మ సంబరాలను అంబరాన్ని అంటించే విధంగా ఆడారు.

# ఆచార్య బన్న అయిలయ్యకు 'మనకాలపు జాషువా' సాహిత్య పురస్కారం

**28న ఖమ్మంలో ప్రదానం**

**జాషువా సాహిత్య వేదిక అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు**

**మువ్వా శ్రీనివాస్ రావు, పగిడిపల్లి వెంకటేశ్వర్లు**



**అక్షర విజేత ఖమ్మం:-** ఆచార్య బన్న అయిలయ్యకు ' మనకాలపు జాషువా' సాహిత్య పురస్కారాన్ని ఈ నెల 28న అందజేయనున్నట్లు జాషువా సాహిత్య వేదిక అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మువ్వా శ్రీనివాస రావు, పగిడిపల్లి వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు . ఖమ్మంలోని జెడ్పీ సమావేశం మందిరంలో 28న సాయంత్రం 6 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి గిరజా మనోహర్ బాబు, ఆచార్య వై. చిన్న అప్పయ్య, డాక్టర్ బి. రాములు, ముఖ్య అతిథులుగా హాజరు కానున్నట్లు తెలిపారు. ఇంకా ఈ సభకు కొత్తపల్లి గురుప్రసాద్, పంజాల ఐలయ్య, కిన్నెర వెంకటేశ్వర్లు, వురిమళ్ళ సునంద, డాక్టర్ బాలు నిర్మల గౌరవ అతిథులుగా హాజరు కానున్నట్లు తెలిపారు. జిల్లాలోని జాషువా అభిమానులు, కవులు, రచయితలు, కళాకారులు ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

# గుంతల రోడ్లతో వాహనదారులకు నరకయాతన





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** భారీ వర్షాల కారణంగా కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రధాన రహదారులు తీవ్రంగా దెబ్బతిన్నాయి. గుంతలతో నిండిన రోడ్లపై ద్విచక్రవాహనాలు, కార్లు ప్రయాణించడం కష్టసాధ్యమై వాహనదారులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్లను పునరుద్ధరించాల్సిన బాధ్యత బోర్డు అధికారులదే అయినప్పటికీ, ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం ప్రజల్లో ఆగ్రహానికి దారితీసింది. మరోవైపు, ట్రాఫిక్ పోలీసులు మాత్రం కాస్త చొరవ చూపి గుంతలను పూడుస్తూ వాహనదారులకు ఊరటనిచ్చినట్లు వారు తెలిపారు. ప్రత్యేకంగా ట్రాఫిక్ కూడళ్ళు, సిగ్నల్ ప్రాంతాల్లో గుంతల మయమైన రోడ్ల కారణంగా వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని ప్రజలు అంటున్నారు. గుంతలు, మట్టి, నీటి నిల్వల వల్ల పాదచారులు కూడా నరకయాతన అనుభవించాల్సి వస్తోందని తెలిపారు. రోడ్లను వెంటనే మరమ్మతు చేసి పునరుద్ధరించాలని అధికారులు వెంటనే స్పందించాలని స్థానికులు కోరుతున్నారు. ఇప్పటికైనా చర్యలు తీసుకుంటే ప్రయాణం సాఫీగా సాగుతుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేశారు.

# మృతురాలి కుటుంబానికి బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి ఆర్థిక సహాయం



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** మండల పరిధిలోని ఏ గ్రామంలోనైనా ఎవరైనా మృతి చెందిన వారి కుటుంబాలకు రాజకీయాలకతీతంగా ఆర్థిక సహాయం అందిస్తున్న మహోన్నత వ్యక్తి శ్రీకాంత్ రెడ్డి అని గ్రామస్తులు పేర్కొన్నారు గురువారం వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల ఘనపూర్ గ్రామం లో బి ఆర్ ఎస్ మ్యాతరీ రాజు అమ్మ మ్యాతరీ రత్నమ్మ చనిపోవడం జరిగింది ఇట్టి విషయాన్నీ తెలుసుకొని శ్రీకాంత్ రెడ్డి వారి కుటుంబానికి ప్రగాఢ సునుభూతి తెలుపుతూ వారి కుటుంబానికి 5000రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. మాజీ సర్పంచ్ కల్పన శంకర్ 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. మొత్తం 10000 రూపాయలను వారికి అందజేశారు. ఇట్టి కార్యక్రమం వారి నివాసనికి వెళ్లి సహాయాన్ని అందించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బిచ్చన్న, పార్టీ ప్రెసిడెంట్ పి. మచ్చేందర్ సంతోష్ రహీమ్. లాలయ్య హనుమంతు. నరేందర్. కలిమోద్దీన్. నాగయ్య స్వామి. జోగు మొగులయ్య యాదయ్య పెద్దేడ్ల అంజయ్య. యాదిగిరి తో పాటు నాయకులు కార్యకర్తలు పాల్గొని వారి నివాసం నకు వెళ్లి అందజేశారు.

# వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**బిఅర్ఎస్ పార్టీ సినియర్ నాయకులు తుమ్మల కనకయ్య ముదిరాజ్**




**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలంలోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని బిఅర్ఎస్ పార్టీ సినియర్ నాయకులు తుమ్మల కనకయ్య ముదిరాజ్ అన్నారు. మండల కేంద్రము లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తుమ్మల కనకయ్య ముదిరాజ్ మాట్లాడుతూ అధిక వర్షాల వల్ల ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని అత్యవసరం ఉంటే తప్పా వర్షాల సమయంలో రైతులు,ప్రజలు బయటికి రాకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ముఖ్యంగా పాఠశాలలకు వెళ్లే పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు.పిల్లలు ఎక్కడకి వెళ్లకుండా జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు,కుంటలు చెరువులు బాగా నిండి ఉన్నాయి. కాబట్టి పిల్లలు అక్కడికి వెళ్లకుండా చూడాలన్నారు. రైతులు కరెంటు బావుల దగ్గరికి వెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని వరద నీరు వెళ్లే నాలాలు మ్యాన్ హోల్స్ సమీపంలోకి వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. విద్యుత్ స్తంభాలు చెట్లు విరిగిపడే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది కాబట్టి ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. వర్షా కాలంలో విద్యుత్ ప్రమాదానికి గురికాకుండా ఉండాలంటే తడిసిన కరెంట్ స్థంబాలను ముట్టుకోరాదు , తడి చేతులతో స్టార్టర్లు, మోటార్లు పట్టుకోరాదు.కరెంట్ లైన్లకు తగులుతున్న చెట్లను ముట్టుకోరాదు ఇంట్లో ఉన్న స్విచ్ బోర్డులను తడి చేతులతో టచ్ చేయకూడదు అని అన్నారు.


# అధికారుల తప్పిదం . . .

**ఇందిరమ్మ లబ్దిదారుల నగదు ఒకరికి బదులు మరొకరి ఖాతాలో జమ**

**నెహ్రూనగర్ లో వెలుగులోకి**






OFFICE OF THE MANDAL PRAJA PARISHAD YEDAPALLY

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ళ పథకంలో అధికారుల తప్పిదాలు లబ్దిదారులకు ఆందోళనకు గురి చేస్తుంది. నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం నెహ్రూనగర్ లో లబ్దిదారులు ఇందిరమ్మ ఇళ్ళ కోసం దరఖాస్తు చేసుకుని ఇళ్ళ పనులు మొదలుపెట్టారు. దీనిలో భాగంగా మొదటి విడతలో లక్ష రూపాయలు విడుదల చేశారు. అయితే నెహ్రూనగర్ లోని తహసీన్ అనే మహిళ ఇంటి నిర్మాణం చేపట్టి బెస్ మిట్ కు పనులు పూర్తి కావడంతో నగదు జమ కాకపోవడంతో ఆందోళనకు గురయ్యారు. అధికారుల వద్దకు వెళ్లి ఆరా తీయగా తన పేరుతో ఉన్న మరో మహిళ అకౌంట్ లోకి రావడంతో అధికారుల తప్పిదం బయటపడింది. అలాగే అదే కాలనీకి చెందిన షేక్ సలీంకు సైతం తన పేరుతో ఉన్న మరో వ్యక్తి పేరుపై డబ్బులు జమ కావడంతో ఆందోళనకు గురయ్యారు. అధికారుల తప్పిదంతో లబ్దిదారులకు రావాల్సిన నగదు అదే పేర్లపై ఉన్న వారిపై జమ కావడం పట్ల స్థానిక మాజీ సర్పంచ్ అమానుల్లా జిల్లా కలెక్టర్ కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ అమనుల్లా మాట్లాడుతూ అధికారుల తప్పిదాన్ని స్థానికులు కొందరు తనపై నెట్టివేయడాన్ని ఖండించారు. సోషల్ మీడియాలో తనపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన తెలిపారు.

# దత్తాత్రేయను కలిసిన బజారు భిక్షపతి

ప్రముఖులను ఏకతాటిపైకి తీసుకొచ్చి సమైక్యతా భావనను బలోపేతం చేసే కార్యక్రమం 'అలయ్ బలయ్'.

ప్రముఖ సంఘ సేవకుడు బజారు భిక్షపతి.




**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయను ప్రముఖ సంఘ సేవకుడు బజారు భిక్షపతి మర్యాద పూర్వకంగా కలిశారు. దసరా పండుగ వేడుకల సందర్భంగా దత్తాత్రేయ నిర్వహిస్తున్న 'అలయ్ బలయ్' కార్యక్రమం నేపథ్యంలో పలువురి ఆధ్వర్యంలో దత్తన్నను కలిసి శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. అలయ్ బలయ్ కార్యక్రమం సామాజిక సమైక్యత, సేవా భావనలను ప్రోత్సహించి ఐక్యతా భావాన్ని బలోపేతం చేసే కార్యక్రమంగా అభివర్ణించారు. రాజకీయాలకు అతీతంగా వివిధ రంగాల ప్రముఖులను ఏకతాటిపైకి తీసుకొచ్చి సమైక్యతా భావనను బలోపేతం చేసే ఈ కార్యక్రమం అసాధారణమైనదని ప్రశంసించారు. బండారు దత్తాత్రేయ సేవలు దేశం, రాష్ట్రాల అభివృద్ధికి మరింత ఉపయోగపడాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి గణం నరసింహ కురుమ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సారెస్పీ వరద కెనాల్ లో మహిళా మృతదేహం







**అక్షర విజేత మల్యాల కొండగట్టు :** మల్యాల మండలం నూకపెల్లి ఎస్సారెస్పీ వరద కెనాల్ లో గురువారం గుర్తు తెలియని మహిళ మృతదేహం నీటిపై తేలియదుతు కొట్టుకు వచ్చింది సమాచారం అందుకున్న మల్యాల పోలీసులు ఫైర్ సిబ్బంది సహాయంతో మృతదేహాన్ని బయటికి తీశారు. డెడ్ బాడీ పూర్తిగా కుళ్ళిపోయి ఉండడంతో గుర్తుపట్టలేని స్థితిలో మృతురాలు వివరాలు తెలియకపోవడంతో మృతురాలి ఆనవాళ్లు తెలుపుతూ ఎవరైనా గుర్తుపడితే పోలీసులకు సమాచారం అందించాలని సోషల్ మీడియా మరియు వాట్సాప్ గ్రూప్ లలో షేర్ చేయడంతో మృతురాలు కొడుకు కాముని శ్రీనివాస్ మహిళ శవమును మరియు ఆమె ధరించిన దుస్తులు చూసి తన తల్లి గా నిర్ధారించుకుని పోలీస్ స్టేషన్ నందు దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు నరేష్ తెలిపాడు. మోర్తాడ్ గ్రామం,మండలం నిజామా బాద్ జిల్లా కి చెందిన కామణి ప్రభావతి(66) మతిస%ా

# చేవెళ్ళ మాజీ ఎంపీ గడ్డం రంజిత్‌రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షల తెలిపిన

కాంగ్రెస్ నాయకులు కప్పటి పాండురంగారెడ్డి, అందుగుల సత్యనారాయణ,



**అక్షర విజేత మహేశ్వరం :** చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్‌రెడ్డి, పుట్టిన రోజు సందర్భంగా రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి, సీనియర్ నాయకులు అందుగుల సత్యనారాయణ, ఎగ్గిడి కృష్ణ కురుమ, ఉండెల బాబు రావు తదితరులు ఆయన నివాసానికి వెళ్లి పుష్పగుచ్ఛాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరూ బాగుండాలిఅని కోరుకునే వ్యక్తిత్వం,అందర్నీ చిరునవ్వుతో పలకరించే తత్వం.కల్మషం లేని వ్యక్తి,చెరగనిచిరునవ్వు,చెదరని ఆత్మవిశ్వాసం, మాట ఇస్తే తప్పనితనం, పేదల గురించి ఆలోచించే తత్వం ఇవ్వన్నీ కలబోసిన నాయకుడు రంజిత్ రెడ్డి వారు ప్రజా సేవలో కొనసాగాలని అని అన్నారు.

# విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి

రేవల్లి మండల కేంద్రంలో ఘటన





**అక్షర విజేత ఉమ్మడి గోపాల్పేట్:** వనపర్తి జిల్లా రేవల్లి మండల కేంద్రంలోని తప్ప సత్యం (60) పంట పొలంలో పందుల బెడత కోసం ఏర్పాటుచేసిన విద్యుత్ షాక్ కు తగిలి గురువారం తెల్లవారుజామున అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటన వెలుగులోకి వచ్చింది. విషయం తెలుసుకున్న స్థానికులు మృతుని కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో. సమాచారం తెలుసుకున్న స్థానిక ఎస్సై రజిత సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఈ విషయంపై పోలీసులను వివరణ కోరగా ఎలాంటి ఫిర్యాదు అందలేదని వారు తెలిపారు.

# రైల్వేస్టేషన్లో సభ ఏర్పాట్లను పరిశీలించిన సిర్పూర్ ఎమ్మెల్యే



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** సిర్పూర్ కాగజ్ నగర్ రైల్వే స్టేషన్లో గురువారం సికింద్రాబాద్ - నాగపూర్ వందే భారత్ సెమీ హైస్పీడ్ రైలు అదనపు స్టాపేజీ సందర్భంగా ఏర్పాటు చేయనున్న సభ ఏర్పాట్లను సిర్పూర్ శాసనసభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు పరిశీలించారు. సాయంత్రం 3 గంటలకు జరిగే ఈ కార్యక్రమం కోసం ఆయన ఆర్పీఎఫ్ మరియు రైల్వే అధికారులకు పలు సూచనలు చేశారు.



# కాంగ్రెస్ పాలనలో పండగ పూట పస్తులు డల!

పెండింగ్ లో ఉన్న రెండు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలి!!

సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఏ మహేందర్ రెడ్డి!!!



**అక్షర విజేత, శివంపేట :** శివ్వంపేట మండలంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు పెండింగ్ లో ఉన్న రెండు నెలల వేతనాలు చెల్లించాలని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు ఏ, మహేందర్ రెడ్డి మాట్లాడుతూ దాదాపు మండల వ్యాప్తంగా వందమందికి పైగా గ్రామపంచాయతీ కార్మికులు పనిచేస్తున్నారని వీరిలో అత్యధికులు ఎస్సీ ఎస్టీ, బీసీ వారే ఉన్నారు అనిఅన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రధాన పండుగ దసరా అని వేతనాలు పెండింగ్లో ఉండడం వలన దసరాను జరుపుకోలేని పరిస్థితిలో గ్రామపంచాయతీ కార్మికులు ఉన్నారని. రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం తప్ప కనీసం గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించలేని పరిస్థితిలో ఉందని ఆయన అన్నారు. గొప్పలు చెప్పుకోవడం కాదు అన్ని ఆచరణలో కార్మికుల జీతాలు ఇతర సమస్యలు పరిష్కరించడంలో ఉండాలని ఆయన అన్నారు. వెంటనే గ్రామపంచాయతీ కార్మికుల రెండు నెలల వేతనాలు చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనేకసార్లు అధికారుల ద్వారా ప్రభుత్వానికి వేతనాల విషయాన్ని తెలియజేయడం జరిగిందని అయినా దున్నపోతు మీద వర్షం పడినట్లుగా ప్రభుత్వం వ్యవహారం ఉందని ఆయన అన్నారు. వెంటనే పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలని లేనిపక్షంలో అన్ని గ్రామాలలో విధులను బహిష్కరిస్తామని ఆయన హెచ్చరించారు. ధర్నానంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీడీవో కు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ మండల కార్యదర్శి శంకర్, బాలకృష్ణ, స్వామి, బిక్షపతి, నర్సింలు, పద్మ, శ్రీకాంత్, ఆగమయ్య, కిష్టయ్య మరియు మండలంలోని వివిధ గ్రామాల పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# గో విజ్ఞాన పరీక్షలు



**అక్షర విజేత బెల్లంపల్లి :** బెల్లంపల్లి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో గో విజ్ఞాన పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా గో విజ్ఞాన పరీక్షల మంచిర్యాల జిల్లా కో కన్వీనర్ గోలి శ్రీనివాస్, సభ్యులు విజయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల్లో గోమాత పట్ల సేవాభావం, ఆసక్తి పెంపొందించడమే ఈ పరీక్షల ముఖ్య ఉద్దేశం అని చెప్పారు. గోమాతకు ఔషధ రంగంలోనూ, ఆధునిక వైద్య శాస్త్రంలోనూ ఎంతో ప్రాధాన్యం ఉందని గుర్తు చేశారు.ఈ పరీక్షల ద్వారా విద్యార్థులు గోమాత సంరక్షణ, అభివృద్ధి కోసం కృషి చేయాలనే స్ఫూర్తి పొందుతారని పేర్కొన్నారు. గోవుల అవసరం, సేంద్రియ వ్యవసాయం, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.గోవులు మానవాళికి ఎన్నో విధాలుగా ఉపయోగపడుతున్నందున, వాటి ప్రాముఖ్యతను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు విద్యార్థులతో పాటు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.

# అంతర్ పాఠశాల క్రీడలను ప్రారంభించిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి







**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని జక్రాన్ పల్లి మండలం పడకల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, మండల అంతర పాఠశాల క్రీడలను ఎమ్మెల్యే భూపతి రెడ్డి ప్రారంభించారు. మొదట వివిధ గ్రామాల్లోని క్రీడా విద్యార్థులచే గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం క్రీడ జ్యోతిని వెలిగించి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలను కూడా ఆడాలని ఆయన తెలిపారు. క్రీడలలో గెలుపు ఓటములు సహజమని రెండిటిని సరి సమానంగా తీసుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు. పడకల్ గ్రామంలో నూతన పాఠశాల భవన నిర్మాణానికి సహకరిస్తానని, స్మశాన వాటికకు వెళ్లే మాలాగు వద్ద బ్రిడ్జి నిర్మాణానికి, పడకల్ పెద్ద చెరువు అలుగు నిర్మాణానికి తన వంతు సహకారాలు అందిస్తానని ఆయన తెలిపారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి , షాది ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్, హెచ్ఎం సురేందర్ రెడ్డి, పి ఈ టి శ్రీనివాస్, డీఈవో అశోక్, ఎమ్మార్వో కిరణ్ మై, ఎండిఓ సతీష్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిన్నారెడ్డి, పడకల్ వీడిసి కమిటీ మెంబర్స్, నిజామాబాద్ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ముప్పగంగారెడ్డి, డిసిఎంఎస్ మాజీ చైర్మన్, సాయి రెడ్డి, చిన్న సాయి రెడ్డి, ఆర్మూర్ గంగారెడ్డి, కొలి ప్యాక్ భాస్కర్ రెడ్డి, నిజామాబాద్ రూరల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సూపర్ వినోద్, నట్టా తిరుపతి, లక్ష్మణ్, ఆర్మూర్ గంగారెడ్డి, నాగుల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# చలో హైదరాబాద్

లంబాడీల ఆత్మగౌరవ సభకు తరలి రావాలి

బంజారా అడ్వకేట్ జెఏసి నాయకులు హరినాయక్




**అక్షర విజేత ఖమ్మం:-** ఓయూ విద్యార్థుల, లంబాడీల ఆత్మగౌరవ వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 19న శుక్రవారం హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే లంబాడీల ఆత్మగౌరవ సభకు ఖమ్మం జిల్లా నుండి బంజారా బిడ్డలు భారీగా తరలి రావాలని బంజారా అడ్వకేట్ జెఏసి నాయకులు హరినాయక్ విజ్ఞప్తి చేశారు. ఈ సభతో రాష్ట్ర ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా ప్రతి ఇంటికొక వ్యక్తి తరలి వచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో గురువారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్‌టిల మధ్య కొంతమంది చిచ్చు పెట్టి పబ్బం గడుపుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ ఎంఎల్‌ఏ తెల్లం వెంకట్రావ్‌పై చర్యలైనా తీసుకోవాలి లేదా సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్‌ను వెంటనే ఉపసంహరించుకునేలా చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒక జాతిపై ఘోరాతిఘోరమైన ఆరోపణలు జరుగుతుంటే ముఖ్యమంత్రి స్పందించకుండా చిన్న చూపు చూస్తున్నారని విమర్శించారు. అందుకే ప్రతి తండాలో, ప్రతి గ్రామంలో బంజారాలను మేల్కొలిపేందుకు సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వెంటనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెంటనే చొరవ తీసుకుని ఈ సున్నితమైన సమస్యను పరిష్కరించకపోతే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందన్నారు. ఓట్లు మావి, సీట్లు మీవా అంటూ ప్రశ్నించారు. అందుకే తాము ఉద్యమ బాట పట్టామని, అందులో భాగంగా జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. అలాగే ఈ నెల 28న మానుకోటలో జరుగనున్న సభనూ జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ధరావత్ వీరన్న, ధరావత్ ప్రసాద్, ధరావత్ ఉపేంద్రమ్మ, భూక్యా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం రైతన్నల రాస్తారోకో, మండల తహసిల్దార్ పాండు నాయక్ హామీతో ధర్నాను విరమించిన రైతులు







**అక్షర విజేత ఉమ్మడి గోపాల్పేట్: వనపర్తి జిల్లా :** గోపాల్ పేట్ లో యూరియా కోసం రైతులు సింగిల్ విండో కార్యాలయం ముందు రాస్తారోకో నిర్వహించడం జరిగింది.రైతులకు యూరియా ఇవ్వక పోవడంతో రైతులు, బిఆర్ఎస్ నాయకులు సింగిల్ విండో ముందు రైతులు రాస్తారోకో నిర్వహించడం జరిగింది. గోపాల్పేట తాహసిల్దార్ పాండు నాయక్ వచ్చి రైతులకు సరిపడా యూరియా ఇస్తానని హామీ ఇవ్వడం తో రైతులు రాస్తారోకో విరమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు రైతులు పాల్గొన్నారు.

# దశాబ్ద కాలం పూర్తివుతున్న ప్రారంభానికి నోచుకోని



నీలికుర్తి గోపాల మిత్ర భవనం..

సిపిఐ మరిపెడ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ..

**అక్షర విజేత మరిపెడ :** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని నీలికుర్తి గ్రామంలో గోపాలమిత్ర భవనం పూర్తయి దశాబ్ద కాలం అవుతున్న ప్రారంభానికి నోచుకోలేదని, వెంటనే గోపాలమిత్ర భవనాన్ని ప్రారంభించాలని జిల్లా పశు వైద్యాధికారి కిరణ్ కుమార్ కి పలు అంశాలతో కూడిన వినపత్రాన్ని అందజేశారు.మరిపెడ మండలంలోని నీలుకుర్తి పరిధిలోని నీలుకుర్తి, ఆనేపురం, బావోజీ గూడెం ఉమ్మడి గ్రామాల పరిధిలో ఉన్న గోపాల మిత్ర భవనం నీలికుర్తి గ్రామంలో దశాబ్ద కాలం క్రితం మంజూరై భవనం పూర్తయిన నేటి వరకు గోపాల మిత్ర భవనం ప్రారంభం కాకుండా శిథిల వ్యవస్థలోకి వెళ్ళింది కాబట్టి ఈ పరిధిలో ఉన్న గ్రామాలను, రైతాంగాన్ని, పశు సంపదని దృష్టిలో పెట్టుకొని తక్షణమే పశువు సంపదని కాపాడాలని గోపాల మిత్ర భవనాన్ని ప్రారంభించాలని, తమరి దృష్టి సాధించి సమస్యను పరిష్కరించాలని సిపిఐ మరిపెడ మండల సమితి తరపున తెలియజేస్తున్నాము, ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు ఎండి అబ్దుల్ రషీద్, పట్టణ కార్యదర్శి మల్లెపాక యాకన్న,నాయకులు వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఇంతవరకు 83 వేల 761 మెట్రిక్ టన్నుల ఎరువులు రైతులకు సరఫరా చేసాం

ఇంకా 29 వేల 512 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయి

259 మెట్రిక్ టన్నుల ఎరువులు రానున్నాయి

జిల్లాలో ఎక్కడా ఎరువుల కొరత లేదుజిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి






**అక్షరవిజేత., ఏలూరు:-** జిల్లాలో ఇంతవరకు 83 వేల 761 మెట్రిక్ టన్నుల ఎరువులను రైతులకు సరఫరా చేశామని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. జిల్లాలో ఇంకా 29 వేల 512 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని, శుక్రవారానికి మరో 259 మెట్రిక్ టన్నుల ఎరువులు రానున్నాయని, జిల్లాలో ఎరువులకు ఎటువంటి కొరతా లేదన్నారు. మోతాదుకు మించి ఎరువులు వినియోగించకుండా రైతులకు అవగాహన కలిగించాలని వ్యవసాయాధికారులకు కలెక్టర్ సూచించారు. ఉద్యానవన పంటలకు సంబంధించి ఏ పంటకు ఎంత మోతాదులో ఎరువులు వినియోగించాలన్న విషయాన్నీ రైతులకు గ్రామ స్థాయిలో ఉన్న వ్యవసాయ శాఖ సిబ్బంది, ఉద్యానవన సిబ్బంది తెలియజేయాలన్నారు. జిల్లాలో ప్రస్తుతం 2660 మెట్రిక్ టన్నుల యూరియా, 4664 మెట్రిక్ టన్నుల డిఏ పి , 4109 మెట్రిక్ టన్నుల మ్యూరియేట్ అఫ్ పోటాష్ (ఎం.పి), 12689 మెట్రిక్ టన్నుల ఎన్ పి కె., 5390 మెట్రిక్ టన్నుల ఎస్ ఎస్ పి ., అందుబాటులో ఉన్నాయన్నారు.

# ఈ జీవితం చేవెళ్ల ప్రజలకు అంకితం

మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి వెల్లడి.

ఘనంగా ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి జన్మదిన వేడుకలు.



**అక్షర విజేత, చేవెళ్ల :** రాజకీయ జీవితాన్ని ఇచ్చిన చేవెళ్ల ప్రజల రుణం ఎప్పటికి తీర్చుకోలేనిది. పదవి ఉన్నా లేకున్నా ప్రజా సేవలోనే ఉంటా. ఈ జీవితం చేవెళ్ల ప్రజలకు అంకితమని చేవెళ్ల మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం ఆయన జన్మదినంను పురస్కరించుకుని డీసీసీ ఉపాధ్యక్షులు బండారు ఆగిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డిల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నగరంలోని స్వగృహంకు వెళ్లి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పూల బొకేలిచ్చి, కేక్ కట్ చేయించి, శాలువాతో రంజిత్ రెడ్డిని సన్మానించారు. స్వీట్లు తినిపించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి మాట్లాడుతూ.. చేవెళ్ల పార్లమెంట్ పరిధి తన కుటుంభంలాంటిదని అన్నారు. ప్రజలకు ఎప్పుడూ ఏ ఆపద, అవసరం వచ్చినా తాను ముందుటానని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రజా పాలనలో ప

# తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి

జిల్లా అధ్యక్షులు షేక్ సర్దార్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి జంగిపల్లి రవి.



**అక్షర విజేత ఖమ్మం: –** తెలంగాణ జన సమితి పార్టీ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ సర్కిల్ సమీపంలో జరిగిన సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్నటువంటి పథకాల పైన సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది, ఇందులో ప్రధానంగా ఇందిరమ్మ ఇల్లు, యువతకు రాజీవ్ యువ వికాసం, తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు హామీ ఇచ్చిన 250 గజాల ఇంటి స్థలం గురించి చర్చించడం జరిగింది, ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల కాలంలో పథకాల అమలు జరుగుతున్నప్పటికీ అర్హులను గుర్తించడంలో అలసత్వం వహిస్తున్నారు,ఇందిరమ్మ ఇల్లు పథకం అమలైనప్పటికీ కింది స్థాయిలో గ్రామాలలో ఇందిరమ్మ కమిటీలు అర్హులను గుర్తించడంలో విఫలమయ్యారు, ఇంకా గ్రామాలలో క్రింది స్థాయి వర్గాల ప్రజలు కనీసం ఉండటానికి కూడా ఇల్లు లేనటువంటి వాళ్ళు చాలామంది ఉన్నారు వాళ్ళని గుర్తించటానికి గ్రామ అధికారులకి హక్కులు కల్పించాలి తక్షణమే ఇందిరమ్మ కమిటీలను రద్దుచేసి పేదలైన నిరుపేదలకు తమ ఇంటి కలలను నిజం చేసుకునే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాటుపడాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నాం, అలాగే తెలంగాణ ఉద్యమకారులకు హామీ ఇచ్చినట్టుగానే త్వరితిగతిన 250 గజాల ఇంటి స్థలం, పెన్షన్, గుర్తింపు కార్డు ఇచ్చి తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారుల కు 10 లక్షల వరకు హెల్త్ కార్డ్స్ ఏర్పాటు చేసి తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమానికి ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు వీలైనంత త్వరగా చేయాలని ప్రభుత్వానికి కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీజేఎస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తిప్పర్తి రామాచారి, టీజేఎస్ పార్టీ నగర నాయకులు దేవళ్ళ నాగేశ్వరరావు, టీజేఎస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ నాయకులు ఆరంపుల లక్ష్మణరావు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# వెల్జర్ల పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

నీటి సమస్యను ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్లిన పాఠశాల యాజమాన్యం

సమస్య పరిష్కారానికి హామీ ఇచ్చిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

వెల్జర్ల లో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

స్థానిక నాయకుల చేతులమీదుగా చెక్కులు అందజేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



**అక్షరవిజేత ,షాద్నగర్ :** పాఠశాలకు అవసరమైన సదుపాయాలను ఏర్పాటు చేయుటలో తప్పకుండా తనవంతూ సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు. ఫరుక్ నగర్ మండలం వెల్జర్ల గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో పర్యటించారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,ఈ సందర్భంగా పాఠశాలలో ఉన్న నీటి సమస్యను ఎమ్మెల్సి నవీన్ రెడ్డికి వివరించారు పాఠశాల యాజమాన్యం మరియు గ్రామస్తులు,సమస్యను విన్న నవీన్ రెడ్డి వీలైనంత త్వరగా విద్యార్థులకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా చూస్తానని పాఠశాల యాజమాన్యానికి మరియు విద్యార్థులకు హామీ ఇచ్చారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.అదే సందర్భంలో వెల్ జర్ల గ్రామానికి గ్రామానికి చెందిన అనిమి పద్మమ్మ,తుప్పరి శివకుమార్,టి రమేష్,బైండ్ల జంగమ్మలకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సిఫారసు ద్వారా మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను వెల్జర్ల స్థానిక నాయకుల చేతుల మీదుగా లబ్దిదారులకు అందజేశారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.అలాగే నూతనంగా నిర్మించిన శివాలయంలో ప్రత్యేక పూజాలో పాల్గొన్నారు ఎమ్మెల్సి నవీన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి అశోక్ రెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ శివరాజ్ గౌడ్, పాపిరెడ్డి గూడ మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి,కాకునూరు మాజీ సర్పంచ్ శేఖర్ రెడ్డి,పోమలపల్లి మాజీ సర్పంచ్ భూపాల్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ ఈశ్వర్ రాజు నాయకులు,నాగిళ్ళ వెంకటేష్,డాక్టర్ రవీందర్, సంతోష్ నాయక్ రఘు గౌడ్,యాదగిరి,లక్ష్మయ్య యాదయ్య,మహేష్,వెంకటేష్,సందీప్,శ్రీశైలం,సత్తి రెడ్డి, యుగంధర్,శివ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్సి ని అమలు చేయాలి పెండింగ్ లో ఉన్న డిఎలను విడుదల చేయాలి

సీపీస్ ను రద్దు చేసి పాత పెన్షన్ ను పునరుద్ధరించాలి.

టీఎస్ యుటిఎఫ్ డిమాండ్.




**అక్షర విజేత, చేవెళ్ల :** ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు రావలసిన 5పెండింగ్ డి ఎ లను తక్షణమే విడుదల చేయాలి. అలాగే 01/07/2023 నుండి రావాలసిన పి ఆర్ సి ని తక్షణమే అమలు చేయాలని టీఎస్యుటిఎఫ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది. చేవెళ్ల మండలంలో ని వివిధ పాఠశాల లను టీఎస్యుటిఎఫ్ చేవెళ్ల కమిటీ సందర్శించి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ సందర్భంగా టీఎస్యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి యం వెంకటప్ప విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టో లో ప్రకటించిన విధంగా సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి ఒపీఎస్ ను అమలు చేయాలని కోరారు. 30 నుండి 40సంవత్సరాలు సర్వీస్ చేసిన ఉద్యోగికి రిటైర్డ్ అయిన తరువాత పెన్షన్ లేకపోవడం అన్యాయం, ఆ కుటుంబం పరిస్థితి ఇబ్బందికరంగా ఉంటుంది.సిపిస్, యుపిఎస్ విధానాలు ఏవి కూడా కటుంబానికి భద్రతను ఇవ్వవు కావునా ఒపీఎస్ ను అమలు చేయాల్సిందేనాని అన్నారు. జిల్లా కార్యదర్శి మహమ్మద్ అక్బర్ మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న బిల్లులన్నింటిని వెంటనే ఉపాధ్యాయుల ఖాతాలో జమ చేయాలని అన్నారు.అన్ని పాఠశాలల్లో నాన్ టీచింగ్ స్టాఫ్ ను నియమించాలని కోరారు. ఉపాధ్యాయలకు బోధ నేతర పనులు కేటాయించవద్దు. ఆన్లైన్ పనులు చేయడానికి ప్రత్యేకమైన సిబ్బందిని కేటాయించి ఉపాధ్యాయులను తరగతి గదికే పరిమితం చేయాలని అప్పుడే పిల్లలకు నాణ్యమైన విద్య అందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి.అక్బర్ జిల్లా కమిటీ సభ్యులు కిరణ్ మహేందర్ రెడ్డి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ప్రవీణ్ కుమార్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై నిషేధానికి వర్కింగ్ జర్నలిస్టుల ఖండన



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కొమరం భీం జిల్లా వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్, కాగజ్ నగర్లోని ప్రభుత్వ దవాఖానాలో విలేకరుల ప్రవేశంపై విధించిన నిషేధాన్ని ఖండించింది. జర్నలిస్టులపై ఇలాంటి నిర్ణయాలు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పేర్కొంది. గురువారం నేతలు వడ్నాల వెంకన్న, వంగరి ప్రవీణ్, ఈర్ల సునీల్, శ్రీనివాస్ తదితరులు మాట్లాడుతూ, విలేకరులకు సమస్యలు వచ్చినప్పుడు యూనియన్లకు అతీతంగా సంఘటితంగా పోరాడుతామని స్పష్టం చేశారు.

# అన్ని ప్రభుత్వ కార్యాలయాలు మహేశ్వరం లో కొనసాగించాలి కర్రోళ్ళ చంద్రయ్య ముదిరాజ్

తెలంగాణ రాష్ట్ర అడిషనల్ ఐ జీ మొవ్వ వెంకట రాజేష్ కి వినతి పత్రం అందించిన బిఆర్ఎస్ నాయకులు



**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో గత 40 సంవత్సరాలుగా సేవాలందిస్తున్నటువంటి సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని తుక్కుగుడా మున్సిపాలిటీ పరిధిలోని మంఖాల్ కు తరలించే విషయమై జిల్లా అడిషనల్ ఐ జి ని కలిసి సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని మహేశ్వరం నుండి తరలించడం సబబు కాదని ఒక్కొక్కటిగా ప్రభుత్వ కార్యాలయాలను తరలించుకుంటు పోతే నియోజకవర్గ కేంద్రంలో ఒక్క ప్రభుత్వ కార్యాలయం కూడా మిగలదని దయచేసి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని విన్నవించు కుంటున్న నాయకులు,కాదుకుడదు తరలిస్తామంటే బిఆర్ఎస్ పార్టీ తరపున ఉద్యమిస్తామన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రోళ్ల చెంద్రయ్య ముదిరాజ్,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అంగోత్ రాజు నాయక్, సీనియర్ నాయకులు మునగపాటి నవీన్, పట్టణ శాఖ అధ్యక్షులు దుద్దు కృష్ణా యాదవ్, ఏం ఏ ఫరిద్, మిద్దింటి సిద్దు,బొమ్మనమోని మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# చలో హైదరాబాద్

లంబాడీల ఆత్మగౌరవ సభకు తరలి రావాలి

బంజారా అడ్వకేట్ జెఏసి నాయకులు హరినాయక్




**అక్షర విజేత ఖమ్మం :** ఓయూ విద్యార్థుల, లంబాడీల ఆత్మగౌరవ వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 19న శుక్రవారం హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే లంబాడీల ఆత్మగౌరవ సభకు ఖమ్మం జిల్లా నుండి బంజారా బిడ్డలు భారీగా తరలి రావాలని బంజారా అడ్వకేట్ జెఏసి నాయకులు హరినాయక్ విజ్ఞప్తి చేశారు. ఈ సభతో రాష్ట్ర ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా ప్రతి ఇంటికొక వ్యక్తి తరలి వచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఖమ్మంలోని ప్రెస్క్లబ్లో గురువారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్టిల మధ్య కొంతమంది చిచ్చు పెట్టి పబ్బం గడుపుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ ఎంఎల్ఏ తెల్లం వెంకట్రావ్పై చర్యలైనా తీసుకోవాలి లేదా సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్ను వెంటనే ఉపసంహరించుకునేలా చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒక జాతిపై ఘోరాతిఘోరమైన ఆరోపణలు జరుగుతుంటే ముఖ్యమంత్రి స్పందించకుండా చిన్న చూపు చూస్తున్నారని విమర్శించారు. అందుకే ప్రతి తండాలో, ప్రతి గ్రామంలో బంజారాలను మేల్కొలిపేందుకు సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వెంటనే ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి వెంటనే చొరవ తీసుకుని ఈ సున్నితమైన సమస్యను పరిష్కరించకపోతే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందన్నారు. ఓట్లు మావి, సీట్లు మీవా అంటూ ప్రశ్నించారు. అందుకే తాము ఉద్యమ బాట పట్టామని, అందులో భాగంగా జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. అలాగే ఈ నెల 28న మానుకోటలో జరుగనున్న సభనూ జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ధరావత్ వీరన్న, ధరావత్ ప్రసాద్, ధరావత్ ఉపేంద్రమ్మ, భూక్యా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల కుటుంబాలకు అండగా నేనున్నా మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి





**అక్షర విజేత పరకాల ప్రతినిధి :** గురువారం ఆత్మకూరు మండలంలో పర్యటించిన పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి ఇటీవల కాలం కటాక్షపురం గ్రామంలో బిఆర్ఎస్ అధ్యక్షులు శిరంశెట్టి సుమన్ తండ్రి నరసింహులు కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని కుటుంబ సభ్యులను పరామర్శించి చిత్రపటానికి పూలమాల వేశారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని మరోసారి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లేతాకుల సంజీవరెడ్డి గండు రామకృష్ణ బోలోజి కుమారస్వామి జాకీర్ అలీ బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మా నాన్నల తర్వాత మన జీవితానికి దారి చూపేది గురువు

అజ్ఞానాంధకారాన్ని తొలగించి, జ్ఞాన జ్యోతిని వెలిగించేది గురువు





**అక్షరవిజేత. దేవరకొండ :** దేవరకొండ పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో దేవరకొండ నియోజక వర్గంలోని మండల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రధానోత్సవ సన్మాన కార్యక్రమంలో హాజరైన దేవరకొండ ఎమ్మెల్యే ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఉపాద్యాయులు పిల్లల భవిష్యత్తుకు పునాదులు వేసి, ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతారని తెలిపారు.ఉపాధ్యాయ వృత్తి కేవలం ఉద్యోగం మాత్రమే కాదని, అది సమాజానికి చేసే ఒక గొప్ప సేవ అని ఆయన కొనియాడారు. ఉపాధ్యాయులు మరింత అంకితభావంతో పనిచేసి విద్యార్థులను గొప్ప పౌరులుగా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించడం తనకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి, ఉపాధ్యాయుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా మండలంలోని ఉపాధ్యాయులలో నూతన ఉత్సాహాన్ని నింపింది అని అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి విద్యార్థి ప్రపంచంతో పోటీ పడేలా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తోంది అని అన్నారు బడిబాట కార్యక్రమంలో భాగంగా ఈ ఒక్క సంవత్సరంలో లక్ష మంది విద్యార్థులు కొత్తగా అడ్మిషన్లు తీసుకున్నా ఉత్తమ ఉపాధ్యాయులకు జ్ఞాపికలు, శాలువాలు అందజేసి సన్మానించారు ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యునూస్, మాజీ ఎంపీపీ బిక్కు నాయక్,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్, తహశీల్దార్ మధుసూదన్ రెడ్డి,ఎంపీడీవో లు డానియల్, వెంకటయ్య, చంద్రమౌళి,ఎంఈవో లు మాత్రు నాయక్, నాగేశ్వర్ రావు, గోప్య నాయక్, నర్సింహా, శ్రీనివాస్, అంజయ్య, వెంకటయ్య, బ్రహ్మాచారి, అవార్డు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# మైనారిటీ గురుకుల ఔట్సోర్సింగ్ సిబ్బంది జీతాలు తగ్గించటం అమానుషం



**అక్షర విజేత ఖమ్మం :** మైనారిటీ సంక్షేమ గురుకులాల్లో ఔట్సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల జీతాలను 30 నుండి 40 శాతం తగ్గిస్తూ జీవో జారీ చేయడం చాలా బాధాకరమైన విషయమని ఉపాధ్యాయ సిబ్బంది విచారం వ్యక్తం చేశారు. ఎన్నో సంవత్సరాలుగా రెగ్యులర్ ఉపాధ్యాయులు తో సమానంగా కష్టపడి పనిచేస్తూ ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న తమరిని అకస్మాత్తుగా జీతాలు తగ్గిస్తూ జీవో జారీ చేసి రెండు నెలలుగా పెండింగ్లో ఉన్న జీతాల్ని ఎటువంటి సమాచారం లేకుండా తగ్గించి జమ చేయడం విస్మయానికి గురిచేసిందని వాపోయారు. ప్రస్తుత పరిస్థితులలో జీతాలు పెంచాలి తప్ప ఉన్న జీతాల్ని ఒకేసారి కోత పెట్టడం అమానుషమని వెంటనే దాన్ని సరిదిద్ది పాత జీతాన్ని పునరుద్ధరింప చేస్తూ జీవో జారీ చేయాలని అధికారులను కోరారు. ఈరోజు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మరియు ఆర్థిక శాఖ మాత్యులు అయినా మల్లు భట్టి విక్రమార్క ని ఖమ్మం లోని వారి కార్యాలయంలో కలిసి సమస్యను వారి దృష్టికి తీసుకెళ్లగా వారు ఆ సమస్యను పరిశీలించి తగిన న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఐడియల్ టీచర్స్ అసోసియేషన్ రీజినల్ సెక్రెటరీ మొహమ్మద్ ముజీబ్ మరియు మైనారిటీ ఔట్సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# నడికుడ మండల అధికార కాంగ్రెస్ పార్టీకి ఎదురుదెబ్బ



**అక్షర విజేత పరకాల ప్రతినిధి :** నడికుడ బి ఆర్ స్ గ్రామ పార్టీ అధ్యక్షునిగా మరియు మొదటిసారి ఎంపీటీసీ గా పోటీ చేసి ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుగా కొనసాగిస్తున్న అండీగా రాజేశ్వరరావు ని బిజెపి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బిజెపి రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎరుక దివాకర్ మండల ప్రధాన కార్యదర్శి తిప్పారపు సుధీర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ పి జయంత్ లాల్ జిల్లా కౌన్సిల్ మెంబర్ గోగుల రాజిరెడ్డి కుడిపాక కుమారస్వామి భోజ కిషోర్ రెడ్డి బండి నరసయ్య తదితరులు పాల్గొన్నారు

# పొలాలను సందర్శించిన శాస్త్రవేత్తలు



**అక్షర విజేత మల్యాల కొండగట్టు :** మల్యాల మండల కేంద్రంతోపాటు ముత్యంపేట గ్రామాలలో నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం కార్యక్రమంలో భాగంగా గురువారం అగ్రికల్చర్ యూనివర్సిటీ అందించిన వరి విత్తనాలు (జేజిఎల్ 24423) పొలాలను ప్రాంతీయ పరిశోధన స్థానం,జగిత్యాల శాస్త్రవేత్తలు డా రామకృష్ణ,డా సుమలత క్షేత్ర స్థాయిలో పొలాలను సందర్శించి తగు సూచనలు చేశారు.వరి విత్తనోత్పత్తి చేసేటపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు,మెళకువలు రైతులకి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏవో కే.చంద్ర దీపక్,ఏఈవోలు లు ఎన్ కారుణ్య కుమార్, మంజుల,శ్రీనివాస్,రైతులు కమలాకర్ రెడ్డి,గోవర్ధన్ రెడ్డి,సుదర్శన్ రెడ్డి, రమణారెడ్డి,బాపూరెడ్డి తదితరులు ఉన్నారు.

## దేవరకొండ పట్టణ మేదరి సంఘం ఆధ్వర్యంలో 18వ ప్రపంచ వెదురు దినోత్సవం వేడుకలు....





**అక్షర విజేత, దేవరకొండ :** దేవరకొండ పట్టణం లో మేధరు సంఘం నాయకులు, వెదురు కుల వృత్తి సభ్యులు, బిసి నాయకులు పాల్గొన్న ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సామాజిక వేత్త, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు తక్షణమే మేధరులకు 10 ఎకరాల భూమిని నియోజకవర్గస్థాయిలో స్థానిక ఎమ్మెల్యే అధికారులు కేటాయించాలని కోరారు.మేదర్ల యొక్క వృత్తిని పరిరక్షించాలని, కాలుష్య పూరితమైన ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణాన్ని రక్షించేటటువంటి వెదురు మొక్కలను పెంచి కాలుష్య రహితమైనటువంటి సమాజం కోసం ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వరికుప్పల ఆర్మీశీను, లౌడియా భాష చౌహన్, అప్పం వీరయ్య, రెడ్డి కోటేశ్వరరావు,సురకారం దశరథ గౌడ్ , మేదర సంఘం నాయకులు, కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జాతీయ అవార్డు గ్రహీతలకు ఘన సన్మానం...



**అక్షర విజేత, దేవరకొండ :** దేవరకొండ పట్టణం లోని టీటీడీ కల్యాణ మండపంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జాతీయ అవార్డు గ్రహీతలకు సన్మానం జరుపబడింది. సన్మాన గ్రహీతలు సెయింట్ మేరీ స్కూల్ ప్రిన్సిపాల్ బల్ల నక్షత్ర , వరికుప్పల ఆర్మీశ్రీను, లావుడియా భాష చౌహన్ నాయక్, రెడ్డి కోటేశ్వరరావు, కె.లక్ష్మి, ఎన్ భారతి అవార్డు గ్రహీతలకు శాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సామాజిక వేత్త రాష్ట్ర కార్యదర్శి డా ఎఎ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ముందుముందు ఇంకా ఎన్నో సేవకార్యక్రమాలు చేస్తూ ఇంకా ఎన్నో సత్కారాలు, అవార్డ్స్ పొందుతూ ముందుకు వెళ్ళాలి అని అందరిని కొనియాడారు.ఈ కార్యక్రమం లో చోళ్ళేటి భాస్కరా చారి , అప్పం వీరయ్య , సురకారపు దశరథ గౌడ్ , పెరికేటి శ్రీనివాస చారి తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా.. చల్లా ధర్మారెడ్డి,మాజీ ఎమ్మెల్యే..





**అక్షర విజేత/పరకాల ప్రతినిధి :** కార్యకర్తల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.గురువారం ఆత్మకూరు మండలం కటాక్షపూర్ గ్రామంలో బిఆర్ఎస్ అధ్యక్షులు శిరంశెట్టి సుమన్ తండ్రి నరసింహరాములు కొద్దిరోజుల క్రితం మృతిచెందగా నేడు కుటుంబ సభ్యులను చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మృతికిగల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం



**అక్షర విజేత గరిడేపల్లి :** గరిడేపల్లి భారతీయ జనతా పార్టీ సేవా పక్షం కార్యక్రమాల భాగంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్పటల్ ప్రాంగణంలో శుభ్రతా కార్యక్రమం చేపట్టారు. హాస్పటల్ బాత్రూం చాలా అపరిశుభ్రంగా ఉన్నదని, సిబ్బందికి సకాలంలో జీతాలు అందకపోవడం దారుణమని, కనీసం నీటి సౌకర్యం కూడా లేని పరిస్థితి ఉందని బీజేపీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఆర్టీసీ బస్టాండ్ అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని, వెంటనే బస్టాండ్‌ను పునఃప్రారంభించాలని జిల్లా కో కన్వీనర్ ఆనంతు గురువయ్య గౌడ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కుక్కడపు వెంకటేశ్వర్లు, మండల కన్వీనర్ తాళ్ల నరేష్, మండల ఉపాధ్యక్షుడు నర్సింగ్ నాగ సైదులు, మండల కార్యదర్శి కంపటి రాజు, జగన్నదము, హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళల ఆరోగ్యమే లక్ష్యం



**అక్షర విజేత గరిడేపల్లి :** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఎల్బీనగర్ గ్రామంలో ఆరోగ్య మహిళా శక్తివంతమైన కుటుంబం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో సరోజ పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ బి. నరేష్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమాన్ని అక్టోబర్ 2 వరకు ప్రతి గ్రామంలో నిర్వహించనున్నట్టు తెలిపారు. మహిళలు ఆరోగ్యపరంగా శ్రద్ధ వహించాలని, పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని సూచించారు. జీవనశైలిని మార్చుకుని చిన్నపాటి వ్యాయామం, నడక, యోగ చేయాలని, అలాగే ఆహారంలో ఉప్పు, నూనె పరిమాణాన్ని తగ్గించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీపీ, షుగర్, హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించడంతో పాటు నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్‌కు సంబంధించిన వ్యాధులకు స్క్రీనింగ్ చేపట్టారు. గ్రామంలోని 42 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. రేపు (19వ తేదీ) గరిడేపల్లి పీహెచ్‌సీ వద్ద చిన్నపిల్లల వైద్య నిపుణులు అందుబాటులో ఉంటారని, తల్లిదండ్రులు పిల్లలకు సంబంధించిన రుగ్మతల కోసం పరీక్షలు చేయించుకోవాలని డాక్టర్ నరేష్ కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు ఎన్. అంజయ్య గౌడ్, వెంకటరమణ, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఏఎన్ఎంలు కవిత, విజయ, ఆశా కార్యకర్తలు భవాని, వెంకటమ్మ, స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసుల ఆవేదన ఆకాంక్షలు

### తెలంగాణ లో ఆదివాసీ హక్కుల పరిరక్షణకు





**అక్షరవిజేత, బోథ్ :** అదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలము లోని ఆదివాసి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు జాతర్ల, మడగూడ సెంటర్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కు వినతిపత్రం అందజేశారు.ఒక ముఖ్యమైన ఘట్టం. ఎస్టీ జాబితా నుంచి లంబాడాలను తొలగించాలని, వారికి అక్రమంగా ఎస్టీ హోదా కల్పించడం వల్ల ఆదివాసులకు జరుగుతున్న అన్యాయాన్ని నిలువరించాలని వినతిపత్రం యొక్క ప్రధాన డిమాండ్ అని తెలిపారు. ఆదివాసీ సమాజంలో నెలకొన్న తీవ్ర అసంతృప్తిని, వారి హక్కుల కోసం చేస్తున్న పోరాటాన్ని స్పష్టంగా చాటి చెప్పింది.

**పోరాటానికి మూలం లంబాడాల ఎస్టీ హోదా**

1976లో లంబాడాలను జీవో 149 , ద్వారా డి ఎన్ టీ డినోటిపై ట్రైబ్స్ అది కూడా మైదాన ప్రాంతంలో చదువు కోసం తాత్కాలికంగా చేర్చినప్పటికి ఆదివాసులలో తీవ్ర వ్యతిరేకత ఉంది. నిజమైన అటవీ ఆధారిత జీవనం, సంస్కృతి కలిగిన ఆదివాసీలకు, లంబాడాల జీవనశైలికి గణనీయమైన తేడాలు ఉన్నాయని ఆదివాసీ సంఘాలు వాదిస్తున్నాయి. లంబాడాలకు ఎస్టీ హోదా కల్పించడం వల్ల ఎస్టీల కోసం ప్రభుత్వం అందిస్తున్న రిజర్వేషన్లు, విద్య, ఉద్యోగ ఉపాధ్యాయ ఉపాధి అవకాశాలలో లంబాడాలు అధిక వాటాను పొందుతున్నారని, తద్వారా అసలైన ఆదివాసీలు తీవ్రంగా నష్టపోతున్నారని వారి ప్రధాన ఆరోపణ. పంచాయితీ రాయి సెంటర్, తుడుం దెబ్బ, ఆదివాసీ సేన, అదివాసి సంక్షేమ పరిషత్. రాజ్ గోండ్ సేవ సమితి ఆదివాసీ విద్యార్థి సంఘం వంటి అనేక ఆదివాసీ సంఘాలు ఈ పోరాటంలో ఏకతాటిపై నిలిచాయి. లంబాడాల ఎస్టీ హోదాకు సంబంధించిన సుప్రీంకోర్టు తీర్పు వెలువడే వరకు వారికి ఎలాంటి ఎస్టీ కుల ధృవీకరణ పత్రాలు జారీ చేయకూడదని వారు డిమాండ్ చేశారు. ఇది ఒక న్యాయపోరాటంలో భాగమే కానీ, ఏ ఒక్క రాజకీయ పార్టీకి ఏ ఒక్క వర్గానికి వ్యతిరేకంగా వ్యక్తిగత పోరాటం కాదని వారు స్పష్టం చేశారు.

**ప్రభుత్వానికి నివేదనలు, డిమాండ్లు**

సందర్భంగా బజార్ హత్నూర్ తహసీల్దార్ గారికి సమర్పించిన మెమోరాండం అనేక ముఖ్యమైన డిమాండ్లను కలిగి ఉంది. అందులో ప్రధానమైనవి,సుప్రీంకోర్టు తీర్పు వచ్చేవరకు లంబాడాలకు ఎస్టీ కులధృవీకరణ పత్రాలు నిలిపివేయాలి: ఈ డిమాండ్ చట్టబద్ధమైన ప్రక్రియపై ఆదివాసీల నమ్మకాన్ని, ఆకాంక్షను తెలియజేస్తుంది. సుప్రీంకోర్టు తుది తీర్పు వచ్చేంతవరకు లంబాడాలకు ధృవీకరణ పత్రాల జారీని నిలిపివేయాలని వారు కోరారు.

**కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు సుప్రీంకోర్టుకు, ఉన్నత న్యాయస్థానానికి నివేదిక సమర్పించాలి:**

తెలంగాణ ప్రభుత్వం లంబాడాలకు ఏ విధంగా ఎస్టీ రిజర్వేషన్లు అందిస్తుందో, దాని వల్ల ఆదివాసులకు ఎలాంటి నష్టం జరుగుతుందో సమగ్ర నివేదిక రూపంలో కేంద్ర ప్రభుత్వాం రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు నివేదిక సమర్పించాలని వారు డిమాండ్ చేశారు.

**ఆదివాసుల పక్షాన నిలబడాలి:**

అక్రమంగా వలస వచ్చిన లంబాడాలకు కాకుండా, తరతరాలుగా అడవిని, భూమిని నమ్ముకొని జీవిస్తున్న అసలైన ఆదివాసుల పక్షాన ప్రభుత్వం నిలబడాలని, వారికి న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. అది ఆదివాసీల ఆవేదన, వారి భవిష్యత్తు కోసం చేస్తున్న పోరాటం. తమ హక్కులను, అస్తిత్వాన్ని కాపాడుకోవాలనే వారి బలమైన సంకల్పాన్ని ఈ పోరాటం ప్రతిబింబిస్తుంది. నిజమైన గిరిజనులైన ఆదివాసీలకు వారి న్యాయమైన వాటా అందేలా చూడటం, వారి సంస్కృతి, జీవన విధానాన్ని కాపాడటం ప్రభుత్వ బాధ్యత. ఈ పోరాటం ఆదివాసీ హక్కుల సాధనలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచిపోతుంది అనడంలో సందేహం లేదు. ప్రభుత్వం వారి డిమాండ్లను పరిగణనలోకి తీసుకుని, సమగ్ర న్యాయం చేకూరుస్తుందని ఆదివాసీ సంఘాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమం లో తుడుమ్ దెబ్బ రాష్ట్ర కార్య నిర్వహణ అధ్యక్షుడు గోడం గణేష్, తుడం దెబ్బా జిల్లా ప్రధాన కార్యదర్శి జనరల్ సెక్రటరీ వెట్టి మొనోజ్ , ఘోడం రేణుకా తుడుమ్ దెబ్బా మహిళా అధ్యక్షురాలు,ఉయిక ఇంద్ర, ఉపాధ్యక్షురాలు, ఉయికా సుదర్శన్ పర్ధన్ సంఘం జిల్లా అధ్యక్షుడు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నైతమ్ రమేష్,రాయ్ సెంటర్ ల పటేళ్లు, సర్మేడి ఈశ్వర్, నాగోరావు,లు మహాజన్లు దేవరీలు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ కేసులను త్వరగా క్లియర్ చేయాలని ఆదేశాలు










### పోక్సో, గ్రేవ్ కేసులలో త్వరగా దర్యాప్తు పూర్తి చేయాలి

### పోలీస్ అధికారులతో నెలవారి సమీక్ష సమావేశంలో సీపీ. పి. సాయి చైతన్య

**దీక్షణ విజ;త, నిజామాబాద్ ప్రతినిధి :** అసాంఘిక కార్యకలాపాలు గంజాయి, జూదం, పిడిఎస్ రైస్ అక్రమ రవాణలాంటి వాటిపై ప్రత్యేక దృష్టి,పెట్టి పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, సాధ్యమైనంత త్వరగా పెండింగ్ కేసులు క్లియర్ చేయాలని పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ఆదేశించారు. గురువారం నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ అధికారులతో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ఆధ్వర్యంలో పోలీస్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ హాల్ లో నెలవారి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. వినాయక చవితి, మిలాద్-ఉన్-నబీ పండుగలను శాంతియుతంగా నిర్వహించిన సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఉత్తమ విధులు నిర్వహించిన సిబ్బందికి "ప్రశంసా పత్రములను " అందజేశారు. పెండింగ్లో ఉన్న ( అండర్ ఇన్వేస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి అడిగి, గ్రేవ్, నాన్ గేవ్ కేసులలో ఇన్వేస్టిగేషన్ చేసేటప్పుడు ప్రతీ కేసులలో క్వాలిటీ ఇన్వేస్టిగేషన్తో పూర్తి పారదర్శకంగా చేయాలని అన్నారు. కేసు నమోదు నుండి చార్జిషీటు వరకు ప్రతివిషయాన్ని కూలంకుశంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలన్నారు. పోక్సో గ్రేవ్ కేసులలో త్వరితగతిన ఇన్వేస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీటు దాఖలు చేయాలన్నారు. ప్రతీ అధికారికి సి.సి.టి.ఎన్.ఎస్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఇన్వేస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంటు తెలిసి ఉండాలన్నారు. రాబోయే దేవి నవరాత్రి ఉత్సవాలు, దీపావళి పండుగలను ప్రజలందరూ శాంతియుతంగా నిర్వహించేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ అధికారులతో నిర్వహించిన నెలవారి నేర సమీక్ష సమావేశంలో పెండింగ్ కేసులు లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే పరిష్కరించేవిధంగా తగు చర్యలు తీసుకోవాలని, పెండింగ్ కేసుల విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, కొత్త కేసులతో పాటు చాలా కాలంగా ఉన్న పెండింగ్ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షించడం వలన కేసుల సంఖ్య. తగ్గించే విధంగా అన్ని స్థాయిల అధికారులు పనిచేయాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమర్ధవంతమైన సేవలు అందజేస్తూ సత్వరన్యాయం చేసే లా కృషి చేయాలన్నారు. గ్రామ పోలీస్ అధికారులు (వి.పి.ఓ) ప్రతీ రోజు గ్రామాన్ని సందర్శించి ప్రజలతో మమేకంమౌతూ నేర నియంత్రణకు కృషి చేయాలని అన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా గ్రామాలలో సి.సి కెమెరాల ప్రాముఖ్యత అవగాహణ కల్పిస్తూ ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగం పై విద్యార్థులకు ప్రజలకు అవగాహణ కల్పించాలని అన్నారు. ఆన్ లైన్ మోసాలకు గురి అయినట్లయితే 1930 కాల్ చేసి లేదా ఎన్.సి.ఆర్.పి హెచ్టీటీపిఎస్//డబ్ల్యూ. డబ్ల్యూ. డబ్ల్యూ కార్యాలయ పోర్టల్ యందు ఫిర్యాదు నమోదు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలలో బ్లాక్ స్పాట్లుగా గుర్తించి సైన్ బోర్డులను ఏర్పాటు చేయించాలని సూచించారు. హైవే రోడ్డులను కలుపుతుఉండే లింక్ రోడ్లకు స్పీడ్ కర్బ్స్ వేయించడం రోడ్డుకు అడ్డుగా ఉన్న పొదలను తొలగించే విధంగా చూడాలని అన్నారు. రోడ్డు ఇంజనీరింగ్లో లోపాలు ఉన్నట్లయితే నేషనల్ హైవే స్టేట్ హైవే అథారిటి ఇతర సంబంధిత అధికారులతో సమన్వయంతో ప్రమాదాల నివారణకు కృషి చేయాలని అన్నారు. అలాగే రోడ్డు ప్రమాదాలు జరుగకుండా ప్రతీ రోజు మీ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంకన్ డ్రైవ్ నిర్వహించి, ఓవర్ స్పీడ్, త్రిబల్ డ్రైవింగ్, మైనర్లు వాహనాలు నడుపుటలాంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలలో రోడ్డు భద్రత నిబం ధనల గురించి అవగాహణ కల్పించాలని అన్నారు. విజిబుల్ పోలిసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించ కుండా చర్యలు తీసుకోవాలని దొంగతనాలు జరగకుండా పాతనేరస్థుల కదలికలపై నిఘా ఉంచాలని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు గంజాయి, ఇతర మాదకద్రవ్యాల అక్రమరవాణ క్రయవిక్రయాల పైన, జూదం, పిడిఎస్ రైస్ అక్రమ రవాణలాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్టమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. రిపిటెడుగా ఇలాంటి నేరాలకు పాల్పడేవారిపై పిడి యాక్టు కోసం పంపాలని ఆదేశాలు జరిచేశారు. ఈ సందర్భంగా అదనపు డి.సి.పి (అడ్మిన్) బస్వారెడ్డి, నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ ఎ.సి.పి లు రాజా వెంకట్ రెడ్డి, జె. వెంకట్ రెడ్డి శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం, సి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ సతీష్, సి.ఐలు, ఎస్.ఐలు తదితరులు హాజరయ్యారు.

# మహేశ్వరం మోడల్ స్కూల్ లో ఎలాంటి అవకతవకలు జరగలేదు అంతా పారదర్శకం

### మహేశ్వరం మోడల్ స్కూల్ రాజకీయ కుట్రలు ఏంటి..?

### మోడల్ స్కూల్ పై రాజకీయ నాయకులకు అత్యుత్సాహం ఎందుకు

### గతంలో మోడల్ స్కూల్ నుండి ఫారన్ కి వెళ్లేవాళ్లు ఐదుగురు సర్పంచుల వీసా ఎలా వచ్చాయి

### గత ప్రిన్సిపాల్ ధనుంజయ ఉన్నప్పుడు భారీగా స్కాం జరిగినప్పుడు ఎందుకు పట్టించుకోలేదు

### మోడల్ స్కూల్లో ఇంకా ఎన్నో సమస్యలు ఉన్నాయి వాటిపై దృష్టి పెట్టాలి

### మోడల్ స్కూల్ కు గతంలో అమెజాన్ నుండి నిధులు ఇస్తామన్నా ఎందుకు పట్టించుకోలేదు

### మోడల్ స్కూల్లో స్కామ్ జరుగుతే డీఈవో ఎంఈఓ లేదా జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేయాలి

### మోడల్ స్కూల్ ని బద్నాం చేయడానికి కొందరు కావాలని చేస్తున్న కుట్రలు

### మహేశ్వరం బీజేవైఎం అధ్యక్షుడు వనంపల్లి శ్రవణ్






**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ మోడల్ స్కూల్ చుట్టూ రాజకీయాలు తిరుగుతున్నాయి, మోడల్ స్కూల్ పై వస్తున్న ఆరోపణలు తెలుసుకున్న మహేశ్వరం బీజేవైఎం అధ్యక్షుడు వనంపల్లి శ్రవణ్, విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహేశ్వరం మోడల్ స్కూల్ ని బద్నాం చేయడానికి కొందరు కావాలని చేస్తున్న కుట్రలు చేస్తున్నారని శ్రవణ్, అన్నారు.మహేశ్వరం మోడల్ స్కూల్ లో ఎలాంటి అవకతవకలు జరగలేదు అంతా పారదర్శకంగా ఉంది శ్రవణ్, అన్నారు.స్కావెంజర్లకు వేతనం గత ప్రిన్సిపాల్ 2024లో తీర్మానం ప్రకారం 7000 రూపాయలు ఇవ్వడం జరిగిందని అదేవిధంగా ఇప్పుడు కూడా ఇస్తున్నారని కానీ వారు జీతం సరిపోవటం లేదని 10000 రూపాయలు అడిగారు. విజ్ఞప్తి వల్ల 10,000 రూపాయలు ఇవ్వాలని తీర్మానం చేయడం జరిగింది. మాకు 7000 ఇచ్చారు. 10000 ఇవ్వాలని స్కావెంజర్ల కోరారు.స్కావెంజర్లకు 10000 ఇవ్వాలని కానీ 7000 మాత్రమే ఇచ్చారని ఇటీవల పేపర్లు రావడంతో డీఈఓ స్పందించి వెంటనే మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కు వెంటనే వారికి మిగతా మూడు వేలు ఇవ్వాలని ఆదేశించడంతో వారికి 3000 ఇచ్చి సంతకం తీసుకోవడం జరిగిందన్నారు. ఎక్కడా కూడా స్కామ్ జరగలేదని అందరి తీర్మానం ఆమోదంతో వారికి డబ్బులు ఇవ్వడం జరిగిందని ఇక్కడ పారదర్శకంగా ఉన్న కొందరు వ్యక్తిగతంగా రాజకీయాలు కుట్ర చేస్తూ మోడల్ స్కూల్ ను బదులం చేయాలని చూస్తున్నారని అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోడల్ స్కూల్ లో ఎలాంటి అవినీతి జరగలేదని గత ప్రిన్సిపాల్ ధనుంజయ అవినీతి చేసినా ఎందుకు పట్టించుకోలేదని శ్రవణ్ ప్రశ్నించారు. గత ప్రిన్సిపాల్ ధనుంజయ లక్షల రూపాయలు స్కామ్ జరిగిందని ఆధారాలతో సహా నిరూపిస్తానని ఎప్పుడు ఎక్కడైన చర్చకు సిద్ధమని శ్రవణ సవాల్ విసిరారు.గత ప్రిన్సిపాల్ ధనుంజయ విద్యార్థులను ఫారన్ కు తీసుకుపోవాలని విద్యార్థులతో పాటు స్కూలుకు సంబంధం లేని ఐదుగురు సర్పంచులు లకు ఎలా వీసా ఇచ్చారని ఆయన ప్రశ్నించారు. ఇతరులకు వీసా ఇవ్వడం పట్ల చేస్తూ వారికి ఎలా వచ్చాయి ఏం జరిగిందో పూర్తిగా విచారణ జరిపించాలని శ్రవణ్, డిమాండ్ చేశారు. సర్పంచులకే కాకుండా వీసాలు ఇంకా ఎవరెవరికి ఇచ్చారు అని పూర్తిగా విచారణ జరిపించి నిజ నిర్ధారణ చేయాలని అన్నారు.మహేశ్వరం ప్రభుత్వ కార్యాలయాలు ఒక్కొక్కటిగా మహేశ్వరం నుండి తరలిపోతుంటే ఎవరూ పట్టించుకోరు కానీ ఆదర్శవంతమైన మోడల్ స్కూల్లో కూడా ఇక్కడ నుండి తరలించాలని కుట్ర జరుగుతుందా అని ఆయన ప్రశ్నించారు. స్కూల్లో విద్యార్థులకు తినడానికి భోజన హాల్ లేక ఎండలో వానలో తింటున్నారని , భోజనాలు వండడానికి వంట గదిలేక ఇబ్బందులు పడుతున్న సమస్యలు పట్టించుకోరు, కానీ ఎలాంటి స్కాం జరగకుండా ప్రిన్సిపాల్ పై స్కాం జరిగిందని ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసమని శ్రవణ్,ప్రశ్నించారు. పాలిటెక్నిక్ కాలేజీకి గతంలో ఐదు కోట్లు మంజూరు అయితే ఇప్పటివరకు ఏం చేశారని ఆయన ప్రశ్నించారు. ఎన్నో సమస్యలు ఉన్నాయి వాటిని పరిష్కారం చేసే ఆలోచన చేయకుండా కేవలం మోడల్ స్కూల్లో బదులం చేయడానికి కొందరు కావాలని కుట్ర చేస్తున్నారు,వారిని వదిలి పెట్టమని , అన్నారు. మోడల్ స్కూల్ అభివృద్ధి కోసం అందరూ సహకరించాలని విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఒకవేళ నిజంగానే మోడల్ స్కూల్లో జరిగితే జిల్లా కలెక్టర్ డీఈఓ ఎంఈఓ ఇతర అధికారులకు ఫిర్యాదు చేయాలని అంతేకాని విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడకూడదని శ్రవణ,హితువు పలికారు.

# మహిళలను తీర్చిదిద్దే లక్ష్యంతో స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్

## లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన అర్బన్ ఎమ్మెల్యే





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** కేంద్ర ప్రభుత్వం ఆరోగ్యవంతమైన మహిళలను తీర్చిదిద్దే లక్ష్యంతో స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం చేపట్టడం జరిగిందని అర్బన్ ఎమ్మెల్యే జరిగిందన్నా ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం నిర్వహించిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు వివిధ కారణాలతో అనారోగ్యంతో బాధపడి చికిత్స చేసుకున్న బాధితులకు సీఎం సహాయ నిధి ద్వారా 110 మందికి 22,29,500 రూపాయల విలువ గల చెక్కులు అందించడం జరిగిందన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించడానికి, అత్యవసర ఆరోగ్య అవసరాలకు సీఎం సహాయ నిధి పేద, మధ్యతరగతి ప్రజలకు ఆర్థిక భరోసా లభిస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన పథకాలకు మంగళం పాడిందని అన్నారు. మహిళకు 2500, తులం బంగారం, ఎలక్ట్రికల్ స్కూటీలు ఎక్కడ అని ప్రశ్నించారు. తన నియోజకవర్గంలో ఎవరైనా ఆర్థికంగా ఇబ్బంది పడుతూ వైద్యం పొందలేని పరిస్థితిలో ఉంటే, వారికి ఈ పథకం ద్వారా ఆదుకోవడం తన బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు.ఇప్పటి వరకు అనేకమందికి సీఎంఆర్ఎఫ్ నిధులు మంజూరు చేయించామని, అర్హులైన ప్రతిఒక్కరికీ సహాయం అందేలా ప్రయత్నిస్తామని ఆయన తెలిపారు. సీఎంఆర్ఎఫ్ దరఖాస్తుల విషయంలో ఎటువంటి జాప్యం లేకుండా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి అప్లై చేసుకున్న ప్రతి లబ్ధిదారుని దరఖాస్తులను సెక్రటరేట్ కి పంపించడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బాధితులకు అప్లై చేసుకున్న మొత్తంలో 15 శాతం, 20శాతం మాత్రమే చెల్లిస్తుందని, లక్షల్లో ఖర్చు ఉంటే 15వేలు, 20వేలు ఇస్తే సామాన్యులకు చికిత్స ఖర్చు ఆర్థిక భారంగా మారుతుందని ఎమ్మెల్యే అన్నారు. బాధితులు అప్లై చేసుకున్న మొత్తంలో 50శాతం ప్రభుత్వం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్పొరేటర్లు,మండల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అనేక సమస్యలతో సతమతమవుతున్న నాగారం ప్రజలు









## జలదిగ్బంధంలో పలు కాలనీలు..

## పజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న అధికారులు..

## మురికి నీరు రోడ్లు డ్రైనేజీలు మరియు మంచి నీటిసమస్యలతో సతమతమవుతున్న నాగారం మున్సిపాలిటీ పలు కాలనీలు..

**అక్షర విజేత, కీసర నాగారం :** మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం మున్సిపాలిటీ పరిధిలో నీ పలు కాలనీలు మరియు మెయిన్ రోడ్డు అటు ఇటు అనే తేడా లేకుండా సమస్యలతో సతమతమవుతున్న నాగారం ప్రజలు. మురికి నీరు మరియు డ్రైనేజీలు సమస్యలతో కొన్ని కాలనీలో పరిస్థితి ఉదాహరణకు నాగారం ఎస్వి నగర్ రోడ్ నెంబర్ 4 ఎంట్రన్స్ లో డ్రైనేజీ లోపల నుండి మట్టి తీసి మట్టితో పాటు ఫ్లెక్సీ తీసింద్రు మెయిన్ రోడ్ లో షాపుల ముందు పెడితే వారు అనేక ఇబ్బందులు పడవలసి వచ్చింది ఈ సమస్యపై మున్సిపల్ సిబ్బందికి కూడా తెలియజేయడం జరిగింది . సమయానికి మున్సిపల్ సిబ్బంది స్పందించకపోవడంతో డ్రైనేజీ లో పని నుంచి తీసిన మట్టి సగం వర్షానికి కొట్టుకుపోయింది మిగతా సగం మట్టి చల్లచెదురై అక్కడ దుర్వాసనతో ఇబ్బంది పడవలసి వచ్చింది. కొన్ని కాలనీలలో మంచినీరు టైం కు రాక దీని ద్వారా ప్రజలు అనేక అవస్థలు పడవలసి వస్తుంది మురికి నీరు వరదలు, వర్షాలు పడినప్పుడు అనేక కాలనీలు జలదిబ్బంధంలో చిక్కుకుంటున్నాయి డ్రైనేజీలు సరిగా పని చేయకపోవడంతో ఇలాంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. కావున ఇలాంటి సమస్యలను మున్సిపల్ అధికారులు త్వరత్వరతగా స్పందించి ప్రజలకు సమస్య లేకుండా చేయాలి. నగరం మున్సిపల్ నుండి రాంపల్లి చౌరస్తా వెళ్లే మెయిన్ రోడ్డులో ఎస్వీ పెట్రోల్ బంకు ముందు నాల నుండి వచ్చే నీరు మెయిన్ రోడ్డు పై నుండి ప్రవహిస్తుంటే అక్కడ నదిని తలపిస్తుంది అప్పుడు వాహనదారులు అనేక ఇబ్బందులు పడవలసి వస్తుంది దీనికి మోక్షం ఎప్పుడు నిధులు వస్తున్నాయి అంటున్నారు వచ్చిన అంటున్నారు పని మాత్రం మొదలు కావడం లేదు దీని ద్వారా ప్రజలు అనేక ఇబ్బందులు పడవలసి వస్తుంది. రోడ్ల విషయానికొస్తే రాంపల్లిచౌరస్తా నుండి ఘట్కేసర్ వెళ్లే దారిలో అనేక యాక్సిడెంట్లు జరిగినవి కొంతమంది ప్రాణాలు వదిలారు కావున ఈ రోడ్డు త్వరగా పూర్తి చేయాలి. నాగారం శిల్ప రోడ్ నుండి సత్యనారాయణ కాలనీకి వచ్చే రోడ్డుకి ఇరువైపులా గుంతలు త్రవ్ వదిలిపెట్టిన దృశ్యం ఎదురుగా రెండు వాహనాలు వస్తే ఎక్కడికి వెళ్లలేని పరిస్థితి అవి వదిలిపెట్టి రోజులు గడుస్తున్న దాని పూర్తి చేయడానికి ఇన్ని రోజులు పట్టింది దీని ద్వారా అనేక మంది ఇబ్బందులు పడవలసి వచ్చింది. మున్సిపల్ అధికారులు ఇప్పటికైనా ఈ సమస్యలపై స్పందించి సత్వరం పనులను పూర్తి చేయాలని ప్రజలు వేడుకుంటున్నారు.

# సైబర్ క్రైమ్ పోలీసుల అదుపులో యువకులు




**అక్షర విజేత మల్యాల కొండగట్టు :** సైబర్ నేరగాళ్లు కొల్లగొట్టిన నగదును మండలానికి చెందిన యువకుల ఖాతాలోకి నగదును మళ్లించారనే అనుమానంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తిరుపతికి చెందిన సైబర్ క్రైమ్ పోలీసులు బుధవారం రాత్రి అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై నరేష్ తెలిపారు.

# దండు మైలారం పిఎసిఎస్ చైర్మన్ గా మంచాల అంజమ్మ

## తొలి దళిత, మహిళ నూతన చైర్మన్ గా అంజమ్మ నియామకం.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం మండలం దండుమైలారం ప్రాథమిక సహకార సంఘం (పిఎసిఎస్) తొలి దళిత మహిళ నూతన చైర్మన్ గా మంచాల అంజమ్మ భర్త లింగం గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... నాపై నమ్మకంతో నాకు ఈ బాధ్యతను అప్పగించినందుకు రైతులందరికీ అందుబాటులో ఉండి రైతు సమస్యల పరిష్కార దిశగా పనిచేస్తానన్నారు. నాకు సహకరించిన గ్రామ కాంగ్రెస్ నాయకులకు ముఖ్యంగా ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ సీఈఓ ధనరాజ్, బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పీఆర్టీయూ మోపాల్ మండల అధ్యక్షుడిగా కొట్టూర్ దేవదాస్



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** పీఆర్టీయూ మోపాల్ మండల నూతన అధ్యక్షుడిగా కొట్టూరు దేవదాస్, ప్రధాన కార్యదర్శిగా ఎం. రాజశేఖర్, మహిళ ఉపాధ్యక్షురాలుగా నీరజలు ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. గురువారం జరిగిన ఎన్నికల్లో పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగోనీ కిషన్, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్ గౌడ్ మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు కొట్టూరు దేవదాస్ మాట్లాడుతూ మోపాల్ మండల ఉపాధ్యాయుల సమస్యలపై తన వంతు పాత్ర పోషిస్తానని, అలాగే మండలంలో పీఆర్టీయూ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షునితో పాటు ఏకగ్రీవంగా ఎన్నికైన వారిని మోపాల్ మండల, జిల్లా ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

# మామడలో బాబాసాహెబ్ విగ్రహ ఆవిష్కరణ ఏర్పాట్లు... గోడ ప్రతుల విడుదల



**అక్షరవిజేత మామడ:** మండల కేంద్రంలో ఈనెల 22వ తేదీన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నూతన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్ అన్నారు ఈ సందర్భంగా ట్యాంక్ బండ్ వద్ద వాల్ పోస్టర్ లని విడుదల చేశారు, అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుంటోల్ల వెంకటస్వామి మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి వస్తున్నారని జిల్లాలోని బహుజన ప్రజలంతా హాజరు కావాలని అన్నారు. కార్యక్రమంలో నాయకులు,మండల అధ్యక్షులు దేవుళ్ళ మధుకర్, ప్రధాన కార్యదర్శి కె, సురేష్, కోశాధికారి నరేందర్, భూమన్నా,సాగర్, కిరణ్, పాల్గొన్నారు

# దొంచంద గ్రామంలో రైతు నేస్తం కార్యక్రమ



**అక్షర విజేత, ఏర్గట్ల :** మండలంలోని దోంచంద గ్రామంలో చెరుకు, వరి పరిశోధన స్థానం రుద్రూర్ శాస్త్రవేత్తల బృందం పర్యటించడం జరిగింది. 'నాణ్యమైన విత్తనం – రైతు నేస్తం' కార్యక్రమంలో భాగంగా కొరిపెల్లి లింగారెడ్డి పొలంలో సాగుచేస్తున్న ఆర్ డి ఆర్ 1200 రకం వరి క్షేత్రాన్ని వీక్షించి రైతులకు పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు, సమతా పరమేశ్వరి, రాకేష్, కృష్ణ చైతన్య, సాయి చరణ్ , వ్యవసాయ సహాయ సంచాలకులు భీంగల్ సాయి కృష్ణ , ఏ.ఎమ్.సి డైరెక్టర్ లింగారెడ్డి , మండల వ్యవసాయ అధికారి వైష్ణవ్, విస్తరణాధికారి సాయి సచిన్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ నగర్ వరద బాధితులకు 2 లక్షల నష్టపరిహారం చెల్లించాలంటూ టీఆర్ఎస్ నాయకుల డిమాండ్





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** కంటోన్మెంట్ నియోజకవర్గం 150వ మొండా డివిజన్ అంబేద్కర్ నగర్ వరద బాధితులకు తక్షణ నష్టపరిహారం అందించాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. భారీ వర్షం కారణంగా బస్తీలలో నీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, ఒక్కో కుటుంబానికి రూ.2 లక్షలు నష్టపరిహారంగా చెల్లించాలని వారు కోరారు. బోయినపల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టి.ఎన్. శ్రీనివాస్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి గజ్జల నగేష్ సంయుక్తంగా ఈ డిమాండ్‌ను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లారు. వరద ముప్పుతో కంటిమీద కునుకు లేక ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో 150వ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు ఆకుల రూపా హరికృష్ణ, మాజీ మార్కెట్ డైరెక్టర్ నారాయణ, అంబేద్కర్ నగర్ స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరంగల్ బిజెపి అధ్యక్షులు గంట రవికుమార్ కు రాజ్ న్యూస్ ఎక్స లెన్స్ అవార్డు...




**అక్షర విజేత వరంగల్ ప్రతినిధి :** స్వయం శక్తితో ఎదిగి తను ఎదగటమే కాదు సామాజిక బాధ్యతగా సమాజం కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్న మానవతావాది, స్ఫూర్తి ప్రదాత వరంగల్ బిజెపి జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ ను రాజ్ న్యూస్ బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డుతో సత్కరించింది.. వరంగల్ కు చెందిన గంట రవికుమార్ స్వయం శక్తితో, కృషి పట్టుదలతో ఉన్నత శిఖరాలు అధిరోహించి నేటి యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు.. ఎందరో యువతి యువకులకు కంప్యూటర్ పరిజ్ఞానాన్ని అందించి వారికి స్వయం ఉపాధి పొందే లాగా ఉద్యోగాలు పొందే లాగా వారిని ప్రయోజకులగా వారిని తీర్చిదిద్దడం జరిగింది. మెరుగైన నాణ్యమైన విద్య అందించాలని గోల్డెన్ ఓక్ పాఠశాలలను స్థాపించి ఎందరో విద్యార్థులను మేటి బావి భారత పౌరులుగా ఉన్నత విలువలతో తీర్చిదిద్దుతున్నారు. నిర్మాణరంగంలో కూడా విలువలు విశ్వసనీయతకు కట్టుబడి తనకంటూ ఒక మంచి గుర్తింపు అయన పొందారు. తను ఎదగటమే కాదు తనతో పాటు తన చుట్టూ ఉన్న సమాజం కోసం నిత్యం తపించే ఒక గొప్ప మనసున్న వ్యక్తి గా అయన గుర్తింపు పొందారు పలు రంగాలలో సేవలు అందిస్తూ మంచి గుర్తింపు పొంది ..ప్రజల హృదయాల్లో నిలిచిపోయిన గంట రవికుమార్ సేవలకు గాను తెలుగు రాష్ట్రాల్లోని ప్రజాదరణ కలిగిన రాజ్ న్యూస్ తెలుగు బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డుతో అయన ఘనంగా సత్కరించింది..

# ఆర్.వి.యం హాస్పిటల్లో ఉచిత రక్తదాన శిబిరం



**అక్షర విజేత గజ్వేల్:** చేవెళ్ల మాజీ పార్లమెంటు సభ్యులు గడ్డం రంజిత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆర్.వి.యం హాస్పిటల్లో ఉచిత రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా ఈ శిబిరం లో అధిక సంఖ్యలో యువకులు పాల్గొన్నారు.యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆర్.వి యం హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ యాకయ్య, డైరెక్టర్ గోపి కృష్ణ , రవీందర్, సీఈఓ దేవరకొండ శ్రీనివాసరావు, ఈటెల భద్రయ్య, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మార్కెట్ అభివృద్ధి కోసం కార్యసాధకుడిని అవుతా

## రైతు సంక్షేమం కోసం పాటు పడతా!!.

## గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి.




**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ సాధారణ సమావేశం గురువారం ఉదయం బాటసింగారం పండ్ల మార్కెట్ లో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో పలు అంశాల పై చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ సిహెచ్.బాస్కర చారి, మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి ఎల్.శ్రీనివాస్, సభ్యులు అంజయ్య, లక్ష్మి, బండి మధుసూదన్ రావు, జైపాల్ రెడ్డి, రఘుపతి రెడ్డి, నర్సింహ, గోవర్ధన్ రెడ్డి, గణేష్ నాయక్, మచ్చేందర్ రెడ్డి, నవరాజ్, వెంకటేశ్వర్లు గుప్తా, ఇబ్రహీం తోపాటు పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మామడ ఎంపీవో ను సన్మానించిన జిల్లా రేషన్ డీలర్ల సంఘం ప్రధానకార్యదర్శి షేక్ మౌలానా..



**అక్షరవిజేత మామడ:** మండల ఎంపీవో గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఉపేందర్ ను మండల పరిషత్ కార్యాలయం లో నిర్మల్ జిల్లా రేషన్ డీలర్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మౌలానా మర్యాదపూర్వకం గా కలిసి ముచ్చటించినన అనంతరం శాలువా కప్పి అభినందనలు తెలియజేయడం జరిగింది.

# తాండూర్ ప్రాంతంలో అక్రమంగా నాపరాతి,ఎర్రమట్టి,ఇసుక రవాణా

## చోద్యం చూస్తున్న అధికారులు

## అక్రమంగా ప్రభుత్వ ఖజానాకు గండి








**అక్షర విజేత, తాండూరు :** వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గం లో అక్రమాలకు అక్రమ సంపాదన కు నిలయంగా మారింది తాండూర్ ప్రాంతం. తాండూర్ ప్రాంతంలో ఉన్న సుద్ధ, నాపరాతి, ఎర్రమట్టి ,ఇసుక ను అక్రమార్కులు అక్రమ రవాణా చేస్తూ ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ అక్రమ సంపాదన చేస్తున్నారు. అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు. దీంతో విసిగిపోయిన గ్రామస్తులు అక్రమార్కుల అక్రమ రవాణాను అడ్డుకట్ట వేస్తున్నారు. తాండూర్ నియోజకవర్గం యాలాల మండల కేంద్రంలో నేడు దాదాపుగా రెండు ట్రాక్టర్ల ఇసుక పర్మిషన్ తీసుకొని 20 ట్రాక్టర్ల అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టర్లను గోవిందరావుపేట గ్రామస్తులు అడ్డుకున్నారు. నిన్న అదే మండల పరిధి లోని దౌలాపూర్ గ్రామ అక్రమంగా ఎర్రమట్టి తరలిస్తుండడంతో అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు అడ్డుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఇలా తాండూర్ నియోజకవర్గంలో నిత్యం అక్రమార్కులు అక్రమ దనార్జన కోసం అక్రమంగా సుద్ద, ఎర్ర మట్టి, ఇసుక ఇలా తరలిస్తున్న ప్రభుత్వ యంత్రాంగం మాత్రం చోద్యం చూస్తుందని గ్రామస్తులు మండిపడుతున్నారు.

# లయన్స్ క్లబ్ ఆ సహస్ర దేవరకొండ ఆధ్వర్యంలో బాయ్స్ హై స్కూల్ యువ వికాస్ ప్రోగ్రాం...



**అక్షర విజేత, దేవరకొండ :** దేవరకొండ బాయ్స్ హై స్కూల్ లో యువ వికాస్ ప్రోగ్రాం భాగంగా మోటివేషనల్ స్పీకర్ పూర్ణ శశికాంత్ పిల్లలకు చదువు పట్ల శ్రద్ధ అదేవిధంగా చెడు అలవాట్లకి దూరంగా ఎలా ఉండాలి ఫోన్స్ చెడు అలవాట్లు వాటిని ఎలా మనం నిర్మూలించాలి అనే కార్యక్రమం మీద వారు స్పీచ్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో 250 మంది విద్యార్థులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు సిరందాసు భాగ్యలక్ష్మి, సిరందాసు శివపార్వతి, డిసి పున్న శైలజ, డిసి గాజుల ఉషారాణి, సముద్రాల వనజ, వనం యాదమ్మ, జెడ్ సి వనం శ్రీనివాస్, జెడ్ సి ఝాన్సీ రాణి బిసి పి ఎం జె ఎఫ్ ఎర్ర మాద శ్రీనివాస్,ఎం జె ఎఫ్ గాజుల రాజేష్, గవర్నర్ పి ఎం జె ఎఫ్ రేపాల మదన్ మోహన్ ప్రధానోపాధ్యాయులు నరసింహారెడ్డి వారి ఉపాధ్యాయ బృందం తదితరులు పెద్దలు పాల్గొన్నారు.

# రైతు విద్యుత్ షాక్‌తో మృతి - ఉబ్బగుంట గ్రామం



**అక్షర విజేత షాబాద్ :** షాబాద్ మండలంలోని గుబ్బగుంట గ్రామంలో దారుణ ఘటన చోటుచేసుకుంది. రైతు బుడంల చంద్రయ్య (60) ఉదయం పొలంలో పనులు చేస్తుండగా అనుకోకుండా విద్యుత్ తీగ తగిలి గాయపడి మృతి చెందాడు. కుమారుడు రాజు ఈ సంఘటనను గమనించి తల్లికి సమాచారం అందించగా, కుటుంబ సభ్యులు వెంటనే చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే చంద్రయ్య మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. ఈ ఘటనతో గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమవుతుండగా, స్థానికులు సాంత్వన చెప్పారు. భార్య పోలీసులకు ఫిర్యాదు చేయగా, షాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. గ్రామస్తులు విద్యుత్ శాఖ నిర్లక్ష్యం వల్లే ఈ దుర్ఘటన జరిగిందని ఆరోపిస్తూ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మృతుడు రైతు కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉండడంతో ప్రభుత్వమే తగిన నష్టపరిహారం ప్రకటించాలని గ్రామస్తులు కోరుతున్నారు

# విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడాలి

**ఫిర్యాధులకు తక్షణమే స్పందించి పరిష్కరించాలి**

**టిజీఎస్పిడిసిఎల్ సిఎండి ముషారఫ్ ఫారుకి**







**అక్షర విజేత రాజేంద్రనగర్ :** రాజేంద్రనగర్ ప్రజలకు ఎలాంటి విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ప్రజల నుండి అందిన ఫిర్యాదులకు తక్షణమే స్పందించి పరిష్కరించాలని టిజీఎస్పిడిసిఎల్ సిఎండి ముషారఫ్ ఫారుకి అధికారులకు సూచించారు.బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా రాజేంద్రనగర్ సర్కిల్లోని శివరాంపల్లి, రాజేంద్రనగర్ విద్యుత్ సెక్షన్ లో విద్యుత్ అధికారులు సిబ్బందితో కలసి ఆయన పర్యటించారు.క్షేత్రస్థాయిలో పర్యటించి విద్యుత్ వినియోగదారుల సమస్యలను తెలుసుకొని వెనువెంటనే సమస్యలను పరిష్కరించుట కొరకు బస్తీబాట కార్యక్రమాన్ని ప్రతి వారంలో మూడు రోజులు నిర్వహిస్తున్నామని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు.ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించడమే తమ లక్ష్యం అన్నారు. బాధ్యతయుతంగా పనిచేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. శివరాంపల్లి గ్రామంలో పర్యటిస్తూ తక్కువ ఎత్తులో ఉన్నటువంటి ఎల్టి లైన్లను ఏబి కేబుల్ తో,11 కెవి,33 కెవి, లైన్లను భూగర్భ కేబుల్ తో మార్చడానికి కావలసిన ఎస్టిమేషన్లను వెంటనే రూపొందించి సాంకేతిక అనుమతులను పొంది పనులను ప్రారంభించవలసిందిగా విద్యుత్ అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా విద్యుత్ ఇంజనీర్లు సిబ్బందిని అన్నివేళలా వినియోగదారులకు అందుబాటులో ఉండి నాణ్యమైన విద్యుత్తును అందించేలా సమిష్టిగా కష్టపడి పని చేయాలని సూచించారు. అదేవిధంగా రాజేంద్రనగర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ దగ్గర నూతనంగా నిర్మిస్తున్న తెలంగాణ హైకోర్టు భవన స్థలంలోని విద్యుత్ లైన్ల తొలగింపు పనులను ఆయన పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో టిజిఎస్పీడీసీఎల్ ఆపరేషన్ డైరెక్టర్ నరసింహులు, రాజేంద్రనగర్ సర్కిల్ సూపర్ఇండెంట్ ఇంజనీర్ డిఎస్ మోహన్, రాజేంద్రనగర్ డివిజనల్ ఇంజనీర్ పి.రత్నాకర్ రావు, రాజేంద్రనగర్ సబ్ డివిజనల్ ఇంజనీర్ జి.సత్యనారాయణ, రాజేంద్రనగర్ సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ఎం.దుర్గాప్రసాద్, శివరాంపల్లి సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ఆర్.నవీన్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఫ్యాషన్ రంగవల్లిక బంజారా అల్లిక





దుస్తులంటే నాగరికత. ఆ దుస్తులే అస్తిత్వ పతాకలు. రంగులే అభిరుచుల వ్యక్తీకరణ. ఆహార్యమే గుర్తింపు, గౌరవం, వారసత్వం. అవన్నీ కోల్పోతే పరాయీకరణే. రంగురంగుల హంగులు ఉండే వస్త్రశ్రేణితో అలరించిన నిన్నటి తరం బంజారాలు.. కాల ప్రవాహంలో తమ ఆహార్యాన్ని కోల్పోయారు. ఈ నేపథ్యంలో గతించిన వైభవాన్ని తిరిగి తీసుకురావడమే కాదు.. ఆ బంజారాల వస్త్ర సౌందర్యాన్ని ఆధునిక దుస్తులకు ఆపాదిస్తున్నది బంజారా కసూతి సంస్థ. లంబాడీ మహిళలను ఆత్మన్యూనత నుంచి ఆత్మగౌరవం వైపు నడిపిస్తున్నది. తెలంగాణలో లంబాడీలు ఉన్నట్టే.. కర్ణాటకలోనూ ఉన్నారు. వీరిని లంబానీలు అని పిలుస్తారు. ప్రాంతం వేరైనా వీరి కట్టూ, బొట్టూ ఒకేలా ఉంటుంది. విజయపుర ప్రాంతంలో లంబాడీ సామాజిక వర్గానికి చెందినవాళ్లు అధిక సంఖ్యలో ఉంటారు. ఇక్కడి మహిళలు చూపు తిప్పుకోలేనంత అందమైన దుస్తులు, ఆభరణాలను నిండుగా ధరించేవారు. ఒకప్పుడు వీరి ఆహార్యం చూడగానే బంజారాలని గుర్తుపట్టేవాళ్లు. కానీ, ఇప్పుడు తలపై నుంచి జారుతూ ఉండే అద్దాల అంచుల టుక్రీ మెరుపులు లేవు. సంప్రదాయ గాగ్రీ (లెహంగా) కూడా ధరించట్లేదు. కాంక్లీ (రవిక లాంటిది), దాని పైనుంచి వేసుకునే ఆభరణాలు కూడా దాదాపు కనుమరుగయ్యాయి. గాగ్రీ బదులు చీర కట్టుకుంటున్నారు. ఒకప్పుడు వస్త్రధారణ వల్ల ప్రత్యేకంగా కనిపించే ఈ బంజారా బిడ్డలు సాధారణ ప్రజల్లో కలిసిపోయారు. అందరిలా ఉండాలన్న కోరిక వాళ్లకు లేదు. సంప్రదాయ వస్త్రధారణ పట్ల ప్రేమ తప్ప వ్యతిరేకత లేదు. వారసత్వ కళ మీద మమకారమే కానీ ఛీత్కారం లేదు. వారికి లేనిదల్లా ఉపాధే! డబ్బే అన్నిటినీ శాసిస్తున్న ఈ కాలంలో వారి జీవన సౌందర్యం కనుమరుగైపోయింది.

### కనువిందు చేసే అందాలు

చేతిలో డబ్బుల్లేని కాలం దాపురించడంతో బతుకు దెరువు కోసం కూలీనాలీ చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. గూడేల్లో దర్జాగా ఉన్న బంజారా బతుకులు పట్నాల్లో పరుగులు తీయడం మొదలుపెట్టాయి. ఈ క్రమంలో వాళ్లకే సొంతమైన అల్లికలు చిక్కుల్లో పడ్డాయి. అలా మెరిసే అద్దాలు దారాల కుట్లకు దూరమయ్యాయి. రంగురంగుల అతుకులు ఆదరించేవాళ్లు లేక గతుక్కుమన్నాయి. అల్లి'కళ'కు దూరమై సంప్రదాయ వస్త్రశ్రేణిని కాదని సింథటిక్ చీరలు చుట్టుకుంటున్నారు బంజారా మహిళలు. ఆరోగ్యవంతమైన వస్త్రధారణ వదిలి రోగాల్ని అంటించే వస్త్రాలను ఆదరిస్తున్నారు. ఈ దయనీయమైన స్థితిని ఆశా పాటిల్ గుర్తించింది. విజయపురలో పుట్టిన ఆమె చిన్నప్పటి నుంచి లంబానీల దుస్తులు, వాటి ప్రత్యేకతలను ముచ్చటపడి చూస్తూ ఉండేది. కాలక్రమంలో వచ్చిన మార్పుల వల్ల లంబాడీల దుస్తులు మాయమవడం ఆమెను కలచి వేసింది. ఆ సామాజిక వర్గంలో ఎంబ్రాయిడరీ మెలకువలు తెలిసిన మహిళల్ని చేరదీసి ఆ కళను బతికించే పనికి పూనుకున్నది. బంజారా కసూతి అనే సంస్థను ప్రారంభించింది. సృజనాత్మకమైన అల్లికల్లో చేతి వృత్తుల వారి నైపుణ్యాలను, సంప్రదాయ దుస్తులను కాపాడుకోవడం ఈ సంస్థ లక్ష్యం.

### పల్లెల్లో ఫ్యాషన్ పాఠాలు

హస్తకళలు, సంస్కృతిని కాపాడుకోవడం కోసం పాటుపడితే కడుపునిండట్లేదనే హస్తకళాకారులు ఇతర వృత్తులకు మారిపోతున్నారు. ఈ రెండు పరిణామాలతో ఎన్నో హస్తకళలు అంతరించి పోతున్నాయి. అవసాన దశలో ఉన్న లంబాడీ ఎంబ్రాయిడరీ, చేనేత హస్తకళలను కాపాడుకోవాలంటే ఆర్థిక స్వావలంబన, సామాజిక భద్రత కల్పించడం కూడా బంజారా కసూతి లక్ష్యంగా పెట్టుకుంది. విజయపుర సమీప గ్రామాలను ఒక యూనిట్‌గా ఆశా పాటిల్ ఎంపిక చేసుకుంది. ఆ గ్రామాల్లో అల్లిక నైపుణ్యం ఉన్న 18 మంది బంజారా మహిళలను గుర్తించింది. వారంతా కలిసి పనిచేసేందుకు, కొత్త పనులు నేర్చుకునేందుకు సిద్ధపడ్డారు. మార్కెట్‌కి అనుగుణంగా ఆధునిక దుస్తులపై లంబాడీల అల్లికల డిజైన్లు వేసేందుకు వాళ్లకు శిక్షణ ఇచ్చారు. ఎంబ్రాయిడరీలో వాళ్లకు ఉన్న నైపుణ్యంతోపాటు అందులో రాటుదేలేలా, పనిచేసేలా ప్రోత్సాహాన్ని అందించింది ఆశా. వర్క్‌షాప్‌లు నిర్వహించి ఆధునిక దుస్తులు, మార్కెట్ గురించి అవగాహన కల్పించింది. బంజారా కసూతి ప్రయాణం మొదలైన తర్వాత ఆశా పాటిల్‌తో కలిసి పనిచేసేందుకు సీమా కిశోర్ చేయి కలిపింది. ఇద్దరూ కలిసి లంబాడీ కళను, సంప్రదాయాలను కాపాడుతూ రేపటి కోసం కొత్త ప్రయోగాలకు శ్రీకారం చుట్టారు.

### అద్దాల మెరుపులెన్నో

బంజారా కసూతి లక్ష్యం నెరవేర్చేందుకు ఖాదీ, కాటన్, లినెన్, మిక్స్ ఫ్యాబ్రిక్‌లతో రూపొందించిన

# నూతన టెక్నాలజీతో ఖమ్మంలో బడ్జెట్ బార్బర్ సేవలు






ఖమ్మం మమత రోడ్ లో నూతన బడ్జెట్ బార్బర్ ద్వితీయ బ్రాంచ్ ను ప్రారంభించి నిర్వాహకులు కొంగర రమేష్ ను అభినందించిన డాక్టర్ తుమ్మల యుగంధర్ .

డాక్టర్ తుమ్మల యుగ ధర్ కు , యలమందల జగదీష్, శ్రీనివాస్, కొంగర రమేష్ ల కృతజ్ఞతలు.




**అక్షర విజేత ఖమ్మం:-** ఏఐ నూతన టెక్నాలజీతో యువకులకు న్యూ ఫ్యాషన్ తో కూడిన హెయిర్ క్రాఫ్ లను తక్కువ సమయంలో అందంగా తయారు చేస్తున్న నూతన బడ్జెట్ బార్బర్ నిర్వాహకులు కొంగర రమేష్ సేవలు అభినందనీయమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ పేర్కొన్నారు. ఖమ్మంలోని గొల్లగూడ రోడ్ మమతా హాస్పిటల్ ఎదురుగా బడ్జెట్ బార్బర్ ద్వితీయ బ్రాంచ్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. టెక్నాలజీని అందిపుచ్చుకుంటూ యువతకు కావాల్సిన ఫ్యాషన్లను తక్కువ సమయంలో తక్కువ ధరతో సేవలందించడం హర్షణీయమని ఆయన అన్నారు. గత 30 ఏళ్లుగా ఈ వృత్తిలో రాణిస్తూ లక్షలాదిమంది యువతను ఉపాధి వైపుకు ప్రోత్సహిస్తూ.రమేష్ సేవలను తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బ్రాంచిల ఏర్పాటు జరగాలని అనేక మందికి ఉపాధిని చూపుతూ రమేష్ ఆదర్శంగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. తొలుత డాక్టర్ తుమ్మల యుగంధర్ కు నాయి బ్రాహ్మణ సంఘం నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎలమందల జగదీష్ , గు%శీ%డవల్లి శ్రీనివాసరావు స్వాగతం పలుకగా, నిర్వాహకులు కొంగర రమేష్ పుష్పగుచ్చం అందజేశారు. అనంతరం కొంగర రమేష్ ఆధ్వర్యంలో




యూనియన్ నాయకులు బడ్జెట్ బార్బర్ సిబ్బంది డాక్టర్ తుమ్మల యుగంధర్ ను షాలువాతో ఘనంగా సత్కరించారు. బడ్జెట్ బార్బర్ సెలూన్ ను సందర్శించి శుభాకాంక్షలు తెలిపిన సయ్యద్ సాదిక్ అలి. వినూత్న పద్ధతులు, నూతన టెక్నాలజీతో ఖమ్మం నగరానికి బడ్జెట్ బార్బర్ సెలూన్ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చి వారి సేవలు, బ్రాంచ్ లను విస్తరించేస్తున్న నిర్వాహకులు కొంగర రమేష్ ను. రాజ్యాంగ పరిరక్షణ వేదిక సంస్థ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలి గురువారం సెలూన్ ను సందర్శించి వారికి శుభాకాంక్షలు తెలిపారు.. అనంతరం కొంగర రమేష్.. ఆర్పివి జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలి కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఖమ్మం సిటీ సెంటర్ లైబ్రరీ ఛైర్మెన్ మహమ్మద్ అష్రీఫ్, నాయకులు కన్నం ప్రసన్న కృష్ణ, కుక్కల మహేష్, టిఆర్ఎస్ నాయకులు చిరుమామిళ్ల నాగేశ్వరరావు, దుబ్బాకుల వినయ్, జర్నలిస్ట్ జానీపాషా, రియల్టర్ ఉపేందర్, బిటిఎస్ రాజేష్, ఆర్పివి పాండురంగాపురం 4వ డివిజన్ గౌరవ సలహాదారులు యాసిన్ తదితరులు పాల్గొన్నారు.

# బంజారా జోలికొస్తే ఖబార్ధార్

**తెల్లం వెంకట్రావు, సోయం బాబురావులకు తగిన బుద్ధి చెప్తాం**

**ఏ ఐ బి ఎస్ ఎస్ మండల అధ్యక్షుడు, బాధవత్ శర్మ నాయక్ హేచ్చరిక**

**అక్షర విజేత, ఏర్గట్ల:** మండల కేంద్రం భీంగల్ లోని బంజారా భవన్ లో ఏఐబిఎస్ఎస్ మండల అధ్యక్షుడు గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ మాజీ ఎంపీ సోయం బాబురావు, కాంగ్రెస్ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావులు ఇద్దరు గోండు తెగకు సంబంధించిన వారు లంబాడీలను ఎస్టీ రిజర్వేషన్ జాబీత నుండి తొలగించాలని కోరుతూ సుప్రీంకోర్టు లో పిటిషన్ దాఖలు చేయడాన్ని మండల బంజారా సేవా సంఘ్ నాయకులు తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఖండించారు. తమ లంబాడిల (బంజారుల ) జనాభా దామాషా ప్రకారం 1976 లోనే రిజర్వేషన్ ఏర్పాటు చేసారని, అ రీజర్వేషన్ ను 2022 లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అప్పట్టి సీ యం కే సీ ఆర్ 10 శాతం రిజర్వేషన్ కల్పించారని అన్నారు. మా బంజారుల ఎదుదల ఓర్వలేకనే మమ్మల్ని ఎస్టీ జాబీతా నుండి తొలగించాలని చిల్లర రాజకీయాలు చేస్తున్నారని, పిటీషన్ దాఖలు చేసే అర్హత మీకు అసలే లేదని అయన ఏద్దేవా చేశారు. మీ రాజకీయ స్వప్రయోజనాల కోసం, మీ రాజకీయ పబ్బం గడుపుకోవడం కోసం మాత్రమే లంబాడి గిరిజనుల ఎస్టీ రిజర్వేషన్ జాబీత నుండి తొలగించాలని ప్రయత్నం చేస్తున్నారని, ఇది మంచి పద్ధతి కాదని వారు హెచ్చరించారు. మీరు దేశ రాష్ట్ర, చట్ట సభలో ఉండీ కూడా ఇంత దిగజారుడు మాటలు మాట్లాడడం సమంజసం కాదని అన్నారు. తెలంగాణ రాష్ట్రం లో తమ జనాభా శాతం 31 నుండి 40 లక్షలని, మీ గోండు తెగకు చెందిన జనాభా శాతం కేవలం 2 లక్షలు మాత్రమేనని కానీ సోయా లేకుండా , తెలుసుకోకుండా మాట్లడితే బంజారా సమాజం ఊరుకోదని,తగిన సమయం లో మీకు తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. మా బంజారుల మనోభావాలనుదేబ్బదీస్తున్న ఈ సందర్భం లో మా సహనాన్ని మా ఓపికను పరిక్షీంచడం మంచి పద్ధతి కాదని, రానున్న రోజుల్లో మీకు మంచి గుణపాఠం చేబుదామని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఇప్పటికైన మా బంజారుల జోలికి వస్తే, మా రీజర్వేషన్ గురించి మాట్లాడితే ఖబార్ధార్ మీరు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.ఇప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రేండు



సంవత్సరాలు కావస్తోంది ఒక్క గిరిజన ఎమ్మెల్యేకు మంత్రి వర్గంలో స్థానం లేదని దిని గురించి మాట్లాడే సోయిలేదు కానీ అన్న దమ్ములు వలే ఉన్న వారిని ఎస్టీ జాబీత నుండి తోలగించాలని జాతిని భంగం కల్పిస్త ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో బంజారా నాయకులు మాజీ ఎంపీపీ రామావత్ తుక్యాజీ నాయక్ , మాజీ కౌన్సిలర్ ధరావత్ లింగయ్య నాయక్, మాజీ సర్పంచ్లు భూక్యా సంతోష్ నాయక్, బాదవత్ తిరుపతి నాయక్ ,మాజీ ఎంపీటీసీ భూక్యా రాజు నాయక్, బంజారా సేవా సంఘ్ మండల ఉపాధ్యక్షులు భూక్యా బాబులాల్ నాయక్ బంజారా సీనీయర్ నాయకులు భూక్యా బుచ్చయ్య నాయక్,మాలవత్ మంగ్యానాయక్ బానావత్ శ్రీనివాస్ నాయక్, తదితరులు, పాల్గొన్నారు.

# చిరు వ్యాపారుల కల నెరవేరేనా..!?




**అక్షరవిజేత మహబూబాబాద్ :** కూరగాయలు,మాంసం, చేపలు,పూలు,పండ్లు ఒకే చోట అమ్మకం జరిపేందుకు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిరుపయోగంగా మారింది.ఇంకెన్నాళ్లీ నిర్లక్ష్యం మార్కెట్ నిర్మాణం రెండు సంవత్సరాల క్రితం ప్రారంభించిన నాటికీ చిరు వ్యాపారులకు స్టాళ్లను కేటాయించిన అధికారులు గాంధీ పార్కులోనే జరుగుతున్న క్రయవిక్రయాలు కొనసాగిస్తున్నారు. కూరగాయలుమాంసం, చేపలు, పూలు, పండ్లు ఒకే చోట అమ్మకం జరిపేందుకు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిరుపయోగం ఇప్పటి వరకు అందులోకి చిరు వ్యాపారులను రప్పించడంలో జిల్లా యంత్రాంగం పూర్తిగా విఫలమైంది.గత ప్రభుత్వం హయాంలో కోట్ల రూపాయలతో వెజ్,నాన్ వెజ్,పూలు,పండ్ల మారెట్ల సముదాయాలను కార్పొరేట్ స్థాయిలో ఒకేచోట నిర్మించారు.మార్కెట్‌లో ఏర్పాటు చేసిన స్టాళ్లను చిరు వ్యాపారులకు కేటాయించాలని ఆదేశించారు.అయితే మున్సిపల్ అధికారులు ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటివరకు కొత్త మారెట్లలోకి చిరు వ్యాపారులను అనుమతించడం లేదు.గాంధీ పార్కులో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన స్టాళ్లలోనే ఎండకు ఎండుతూ,వానకు తడుస్తూ క్రయ విక్రయాలు లియడం లేదు అని చిరు వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటివరకు స్టాళ్లను చిరు వ్యాపారులకు కేటాయించకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదురొంటున్నారు.చిరు వ్యాపారులు సైతం మున్సిపల్ శాఖ అధికారుల తీరుపై మండిపడుతున్నారు.గత ప్రభుత్వ హయాంలోనే మారెట్లను నిర్మించినా తమకు ఎందుకు అప్పగించడం లేదని ఆందోళన చెందుతున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను చిరు వ్యాపారులకు కేటాయించి వినియోగంలోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.

# శిశుమందిరాల సైన్స్ పేర్ ను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన

**డిఆర్డివో మాజీ చెర్మెన్ డాక్టర్ సతీష్ రెడ్డి**






**అక్షర విజేత రాజేంద్రనగర్ :** రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్ల గూడ జాగీర్ మున్సిపల్ లోని శ్రీ శారదధామం సరస్వతి విద్యాపీఠం యందు మూడు రాష్ట్రాల దక్షిణ మధ్య క్షేత్ర శిశుమందిరాల సైన్స్ పేర్ ను గురువారం డిఆర్డివో మాజీ చెర్మెన్ డాక్టర్ సతీష్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. డిఆర్డివో మాజీ చెర్మెన్ డాక్టర్ సతీష్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మూడు రాష్ట్రాల కర్ణాటక,ఆంధ్రప్రదేశ్, తెలంగాణ,లకు చెందిన సుమారు 350 మంది విద్యార్థిని విద్యార్థులు వైజ్ఞానిక నమూనాలను తయారు చేసుకొని ప్రదర్శనలో ఉంచారు.విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఫెర్ ను సతీష్ రెడ్డి తిలకించి విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సరస్వతి శిశుమందిర్ లో జరుగుతున్న విజ్ఞాన మేళా సైన్స్ ఫెర్ లో పాల్గొనడం సంతోషాన్ని కలిగించిందని అన్నారు.శిశు మందిరాలలో విలువలతో కూడిన విద్య తోపాటూ సంస్కారం కుటుంబ వ్యవస్థ క్రమశిక్షణతో కూడిన విద్యను విద్యార్థులకు బోధన సాధ్యమన్నారు.విద్యార్థులు గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదిగి మన దేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటాలనీ అభిప్రాయం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో విద్యాభారతి దక్షిణ మధ్య క్షేత్ర అధ్యక్షులు చామర్తి ఉమామహేశ్వరరావు దక్షిణ మధ్య ప్రశిక్షణ ప్రముక్ రావుల సూర్యనారాయణ ప్రాంత సంఘటన కార్యదర్శి పథకమూరి శ్రీనివాస్ రావు ప్రాంత కార్యదర్శి వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

# రాత్రి భోజనం అనంతరం కడుపు ఉబ్బరంగా ఉంటుందా అయితే అందుకు కారణాలు ఇవే



ప్రస్తుత తరుణంలో జీర్ణ సమస్యలు అనేవి చాలా మందికి కామన్ అయిపోయాయి. అప్పుడే పుట్టిన శిశువులు కూడా జీర్ణ సమస్యల బారిన పడుతున్నారు. గ్యాస్, అజీర్తి, కడుపు ఉబ్బరం, మలబద్దకం, గుండెల్లో మంటగా అనిపించడం.. ఇలాంటివన్నీ జీర్ణ సమస్యలుగా చెప్పవచ్చు. అయితే వీటిల్లో ఒకటి వచ్చిందంటే మిగిలినవి కూడా ఆటోమేటిగ్గా వచ్చేస్తాయి. కనుక ఏ జీర్ణ సమస్య వచ్చినా దాన్ని తగ్గించుకోవాలి. లేదంటే సమస్య మరింత తీవ్రతరం అవుతుంది. ఇక చాలా మందికి రాత్రి పూట భోజనం చేసిన అనంతరం కడుపు ఉబ్బరంగా ఉంటుంది. దీంతోపాటు ఇతర జీర్ణ సమస్యలు కూడా వస్తుంటాయి. అయితే ఇందుకు పలు ప్రధాన కారణాలు ఉంటాయి. అవేమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

### కొవ్వు పదార్థాలను తినడం..

రాత్రి పూట చాలా మంది కొవ్వు పదార్థాలను తింటుంటారు. అయితే వీటిని రాత్రి పూట తినకూడదు. రాత్రి భోజనంలో కొవ్వు పదార్థాలను తింటే అవి సరిగ్గా జీర్ణం కావు. పేగుల్లో కదలికలు సరిగ్గా ఉండవు. జీర్ణాశయంలోనే కొవ్వు పదార్థాలు ఎక్కువ సమయం పాటు ఉంటాయి. ఇలా దీర్ఘకాలంలో రాత్రి పూట కొవ్వు పదార్థాలను తినడం వల్ల కడుపు ఉబ్బరం వస్తుంది. దీన్ని అజీర్తి కారణంగా వచ్చిన కడుపు ఉబ్బరం అని చెప్పవచ్చు. ఆహారం సరిగ్గా జీర్ణం కాకపోతే ఈరకంగా కడుపు ఉబ్బరం వస్తుంది. ఇక కొందరికి పాలు లేదా పాల ఉత్పత్తులు పడవు. పాలలో ఉండే లాక్టోజ్ అనే పదార్థం కారణంగా ఆయా ఉత్పత్తులను తీసుకున్నప్పుడు సరిగ్గా జీర్ణం కావు. ఇవి గ్యాస్ ట్రబుల్ ను కలగజేస్తాయి. దీంతో కడుపు ఉబ్బరం వస్తుంది. మీరు పాలు లేదా పాల ఉత్పత్తులను తీసుకున్నప్పుడు కడుపు ఉబ్బరం వస్తుంటే వాటి వల్లే ఆ సమస్య వస్తుందని గమనించాలి.

### ఫైబర్‌ను తీసుకోవడం..

కొందరికి ఫైబర్ ఉండే ఆహారాలను తీసుకుంటే పడదు. అజీర్తి, గ్యాస్ ఏర్పడుతాయి. దీంతో కడుపు ఉబ్బరం వస్తుంది. ఫైబర్ ఉన్న ఆహారాలను తీసుకుంటే కడుపు ఉబ్బరం ఏర్పడితే ఆయా ఆహారాలను తీసుకోవడం తగ్గించాలి. లేదా పూర్తిగా మానేయాలి. దీంతో సమస్య నుంచి బయట పడవచ్చు. అలాగే శీతల పానీయాలు, సోడాలను తాగడం వల్ల కూడా కొందరికి పడవు. ఫలితంగా గ్యాస్ ట్రబుల్ సమస్య ఏర్పడుతుంది. ఇది పొట్ట ఉబ్బరాన్ని కలగజేస్తుంది. అదేవిధంగా సోడియం అధికంగా ఉండే ఆహారాలను తింటున్నా కూడా సరిగ్గా జీర్ణం అవకపోతే గ్యాస్ ఏర్పడి పొట్టలో ఉబ్బరం వస్తుంది. దీంతోపాటు ఇతర జీర్ణ సమస్యలు కూడా వస్తాయి.

### అతిగా భోజనం చేయడం..

కొందరు అతిగా భోజనం చేస్తుంటారు. రాత్రిపూట సహజంగానే వారు ఎక్కువ ఆహారం తింటుంటారు. అయితే ఇలా చేయడం మంచిది కాదు. ఇది గ్యాస్, అజీర్తిని కలగజేస్తుంది. దీంతో కడుపు ఉబ్బరం కూడా వస్తుంది. రాత్రి పూట తేలిగ్గా జీర్ణం అయ్యే ఆహారాలను తినాలి. అలాగే వీలైనంత త్వరగా భోజనం చేయాలి. ఇలా పలు సూచనలు పాటిస్తూ ఆయా ఆహారాలను తీసుకోవడం మానేస్తే కడుపు ఉబ్బరం సమస్య నుంచి బయట పడవచ్చు. భోజనం చేసిన అనంతరం సోంపు గింజలను తింటుంటే కడుపు ఉబ్బరం నుంచి బయట పడవచ్చు. దీంతో గ్యాస్ సమస్య కూడా తగ్గుతుంది. జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగుపడుతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది.

# జీడీపీ 6.4 శాతమే!



### 2024-25లో అంచనాలను విడుదల చేసిన కేంద్ర ప్రభుత్వం గత నాలుగేండ్లలో ఇదే కనిష్ఠ స్థాయి..

దేశ ఆర్థిక రంగానికి బీటలుపడుతున్నాయా! ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే ఇది నిజమేననిపిస్తున్నది. ప్రపంచంలో అత్యంత వేగవంతమైన వృద్ధిని నమో దు చేసుకుంటున్నదని భారతేనని నరేంద్ర మోదీ సర్కార్ చేస్తున్న ప్రచారం అంతావుత్తదేనని తేలిపోయింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దేశ వృద్ధిరేటు 6.4 శాతానికి పరిమితంకానున్నదని స్వయంగా కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. కరోనా తర్వాత ఇదే కనిష్ఠ స్థాయి వృద్ధిరేటు కానున్నదని అంచనా. తయారీ, సేవల రంగాలు నిరాశాజనక పనితీరు కనబర్చడం వల్లనే వృద్ధి మందగిస్తున్నదని నివేదికలో వెల్లడించింది. కరోనా దెబ్బకు 2020-21లో దేశ వృద్ధిరేటు మైనస్ 5.8 శాతంగా నమోదైన విషయం తెలిసిందే.

### ముందస్తు అంచనా ఇదే తొలిసారి..

దేశ వృద్ధిరేటు అంచనాను కేంద్ర ప్రభుత్వం విడుదల చేయడం ఇదే తొలిసారి కావడం విశేషం. గతంలో ఎప్పుడూ ముందస్తు అంచనాలను విడుదల చేయలేదు. మరోవైపు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రిజర్వు బ్యాంక్ అంచనావేసిన 6.6 శాతం కంటే ఇది తక్కువగా ఉన్నది. అలాగే ఆర్థిక మంత్రిత్వశాఖ కూడా 6.5 శాతం నుంచి 7 శాతంగా ఉంటుందని అంచనాను వెల్లడించాయి. వచ్చే నెల 1న పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టనున్న సార్వత్రిక బడ్జెట్ కంటే ముందు విడుదలైన ఈ ముందస్తు జీడీపీ అంచనాలు ఉపయోగపడనున్నాయి. తయారీ రంగ వృద్ధి 9.9 శాతం నుంచి 5.3 శాతానికి పడిపోనున్నదని ఈ అంచనాల్లో పేర్కొంది. అలాగే ట్రేడ్, హోటళ్లు, రవాణా, కమ్యూనికేషన్ రంగాలు కలుపుకొని 5.8 శాతం వృద్ధిని సాధించనున్నాయని వెల్లడించింది. మరోవైపు, వ్యవసాయ రంగం 3.8 శాతం వృద్ధిని నమోదు చేసుకోనున్నదని అంచనా. దేశ జీడీపీ 2024-25లో రూ.324.11 లక్షల కోట్లకు చేరుకుంటుందని అంచనా. 2023-24లో రూ.295.36 లక్షల కోట్లుగా ఉన్నది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఆశించిన స్థాయిలో నమోదు చేసుకోనున్న వృద్ధి.. వచ్చే ఏడాది మాత్రం అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చిత పరిస్థితులు తీవ్రస్థాయిలో ప్రభావం చూపనున్నాయి.

| సంవత్సరం | వృద్ధిరేటు(శాతంలో) |
|---|---|
| 2020-21 | -5.8 |
| 2021-22 | 9.7 |
| 2022-23 | 7 |
| 2023-24 | 8.2 |

## భారత్‌లో వన్‌ప్లస్ 13 సిరీస్ ఫోన్లు లాంచ్ ఇవీ స్పెషిఫికేషన్స్



టెక్ ప్రియులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న వన్ ప్లస్ 13 ఫోన్‌ను భారత్‌లోకి వచ్చేశాయి. మంగళవారం నిర్వహించిన వింటర్ లాంచ్ ఈవెంట్‌లో తన ఫ్లాగ్ షిప్ ఫోన్ వన్‌ప్లస్ 13 ను సంస్థ గ్రాండ్‌గా లాంచ్ చేసింది. క్వాల్ కామ్ స్నాప్ డ్రాగన్ 8 ఎలైట్ ప్రాసెసర్‌తో వచ్చిన తొలి స్మార్ట్ ఫోన్ ఇది. 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటుతోపాటు 6.82 అంగుళాల క్వాడ్ హెచ్డీం అమోలెడ్ స్క్రీన్ (1440 3168 పిక్సెల్స్) కలిగి ఉంటుంది. 4500 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్‌తో వస్తుంది. 32 ఎంపీ సెల్ఫీ కెమెరా, వెనుకవైపు 50 ఎంపీ, 50 ఎంపీ అల్ట్రావైడ్, 50 ఎంపీ ట్రైప్రిజమ్ టెలిఫొటో కెమెరాలు ఉన్నాయి. 6000 ఎంఏహెచ్ బ్యాటరీతో 100 వాట్ సూపర్‌వూక్ ఫాస్ట్ ఛార్జింగ్, 50 వాట్ వైర్‌లెస్ ఛార్జింగ్ సపోర్ట్ చేస్తుంది. వన్‌ప్లస్ 13 ఫోన్ 12%+దీ =ూవీ ం 256+దీ% స్టోరేజ్ వేరియంట్ ప్రారంభ ధర రూ.69,999, 16%+దీ ం 512+దీ% స్టోరేజ్ మోడల్ ధర రూ.76,999గా నిర్ణయించారు. ఇక 24 ధర రూ.89,999గా ఉంది. ఈ ఫోన్లు అమెజాన్ సహా ఇతర ఆన్‌లైన్/ఆఫ్‌లైన్ ప్లాట్‌ఫామ్స్‌లో జనవరి 10 నుంచి ఈ ఫోన్లు అందుబాటులోకి రానున్నాయి. ఇక ఐసీఐసీఐ బ్యాంక్ కార్డ్ ద్వారా రూ.5 వేలు ఆఫర్ పొందొచ్చు. అదేవిధంగా రూ.7వేల వరకూ అదనపు ఎక్స్ఛేంజ్ ఆఫర్లు కూడా ఉన్నాయి.

## మహీంద్రా ఈవీ వచ్చేసింది

### గరిష్ఠ ధర రూ.30.50 లక్షలు



మహీంద్రా అండ్ మహీంద్రా.. మార్కెట్లోకి సరికొత్త ఈవీలను పరిచయం చేసింది. వీటిలో బీఈ6, ఎక్స్‌వీ 9ఈ పేర్లతో విడుదల చేసిన ఈ కార్లు రూ.18.9 లక్షల నుంచి రూ.30.5 లక్షల గరిష్ఠ స్థాయిలో లభించనున్నాయి. వీటిలో బీఈ6 సింగిల్ చార్జింగ్‌తో 682 కిలోమీటర్లు ప్రయాణించనుండగా, ఎక్స్ఈవీ 9ఈ ఫీచర్ కలిగిన మాడల్ 656 కిలోమీటర్లు ప్రయాణించనున్నదని కంపెనీ వర్గాలు వెల్లడించాయి. భద్రత ప్రమాణాలు మెరుగుపరచడంలో భాగంగా ఈ కారులో తొమ్మిది ఎయిర్‌బ్యాగ్‌లు 12.3 ఇంచుల టచ్‌స్క్రీన్ వంటి అధునాతన ఫీచర్స్‌తో తీర్చిదిద్దింది. 175 కిలోవాట్ల డీసీ ఫాస్ట్ చార్జింగ్‌తో కేవలం 20 నిమిషాల్లోనే 80 శాతం బ్యాటరీ రీచార్జికానున్నది. బీవైడీ ఆటో 3, టాటా హారియర్ ఈవీ, టాటా సఫారీ ఈవీలకు పోటీగా సంస్థ ఈ వాహనాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది

## మైక్రోసాఫ్ట్ 3 బిలియన్ డాలర్ల పెట్టుబడి

### 2030 నాటికి కోటి మందికి ఏఐలో శిక్షణ

### కంపెనీ చైర్మన్, సీఈవో సత్య నాదెళ్ల వెల్లడి



మైక్రోసాఫ్ట్..భారత్‌లో క్లౌడ్ కంప్యూటింగ్, కృత్రిమ మేధస్సును విస్తరించడానికి 3 బిలియన్ డాలర్లు(రూ.25 వేల కోట్లకు పైగా) పెట్టుబడులు పెట్టబోతున్నట్లు కంపెనీ చైర్మన్, సీఈవో సత్య నాదెళ్ల ప్రకటించారు. అలాగే 2030 నాటికి కోటి మందికి కృత్రిమ మేధస్సుపై శిక్షణ ఇవ్వనున్నట్లు బెంగళూరులో జరుగుతున్న కార్యక్రమంలో వెల్లడించారు. ఈ భారీ పెట్టుబడులతో ఏఐ ఆవిష్కరణలకు మరింత ఊతమివ్వనున్నదన్న ఆయన..ఎప్పటిలోగా పెట్టుబడులు పెడుతారనే విషయాన్ని స్పష్టంచేయలేదు. ప్రస్తుతం మైక్రోసాఫ్ట్..అజూరు బ్రాండ్‌తో క్లౌడ్ కంప్యూటింగ్ సేవలు అందిస్తున్నది. భారత్‌లో భవిష్యత్తులో ఏఐ నిపుణుల అవసరం పెద్ద సంఖ్యలో ఉంటుందని, కొత్త నైపుణ్యాలు నేర్చుకోవడానికి యువత సిద్ధంగా ఉండాలని ఆయన సూచించారు. ఇతర దేశాలతో పోలిస్తే భారత్ అత్యధిక వృద్ధిని నమోదు చేసుకుంటున్నదన్నారు. దేశవ్యాప్తంగా వరల్డ్‌క్లాస్ ఏఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ఏర్పాటు చేయడానికి సంస్థ సిద్ధంగా ఉన్నదని, దీంతో పరిశోధన రంగం పూర్తిగా మారిపోతున్నదని చెప్పారు.

## 17 నుంచి ఆటో పండుగ




వాహన పండుగ మళ్లీ వచ్చేసింది. ప్రతియేడాది ఢిల్లీ వేదికగా జరిగే ఈ వేడుక ఈసారి ఈ నెల 17 నుంచి 22 వరకు ఆరు రోజుల పాటు నిర్వహిస్తున్నారు. భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2025లో భాగంగా జరుగుతున్న ఈ ఆటో ఎక్స్‌పోలో పలు ఆటోమొబైల్ సంస్థలు 40కి పైగా నూతన వాహనాలను విడుదల చేయడానికి సిద్ధిమవుతున్నాయని కేంద్ర వాణిజ్య, పరిశ్రల మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ విమల్ ఆనంద్ తెలిపారు. ఈసారి భారత్ మండపంతోపాటు యశోభూమి(ఇండియా ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్-ద్వార్కా), ఇండియా ఎక్స్‌పో సెంటర్ అండ్ మార్ట్, గ్రేటర్ నోయిడాలో జరుగుతున్నట్లు చెప్పారు. ఈసారి జరుగుతున్న ఆటో షోలో బ్యాటరీలు, టైర్లు కూడా ప్రదర్శించనున్నారు.

## పాస్‌బుక్ లైట్ అనే కొత్త ఫీచర్‌ను తీసుకొచ్చిన దాని ప్రత్యేకతలు ఉపయోగాలు ఏంటంటే?




ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్‌వివరాలను సులభంగా తనిఖీ చేయడంలో సహాయపడటానికి 'పాస్‌బుక్ లైట్' అనే కొత్త ఫీచర్‌ను ప్రారంభించింది. పీఎఫ్ విత్‌డ్రాలు, బ్యాలెన్స్ చెకింగ్ వంటి వాటిని సభ్యుల పోర్టల్‌లోనే వీక్షించడానికి ఈ కొత్త ఫీచర్ ఉపయోగపడనుంది. ఇకపై మీ వివరాలను తనిఖీ చేయడానికి పాత పాస్‌బుక్ పోర్టల్‌ను విడిగా సందర్శించాల్సిన అవసరం లేదు. ఈ కొత్త సౌకర్యంతన సభ్యులకు మరింత పారదర్శకంగా, యూజర్ ఫ్రెండ్లీగా, సమర్థవంతమైన సేవలను అందించేందుకు తీసుకొచ్చారు. ఒకే లాగిన్ ద్వారా అన్ని కీలక లక్షణాలను అందించడం ద్వారా, సభ్యులు ఇప్పుడు వారి ఖాతాలను నిర్వహించడానికి వేగవంతమైన, సులభమైన మార్గాన్ని ఆస్వాదించవచ్చు. వారి పాస్‌బుక్ వివరణాత్మక, గ్రాఫికల్ వీక్షణను కోరుకునే వారికి, ఇప్పటికే ఉన్న పాస్‌బుక్ పోర్టల్ ఇప్పటికీ అందుబాటులో ఉంటుంది.

'పాస్‌బుక్ లైట్' అంటే ఏమిటి?

'పాస్‌బుక్ లైట్'తో సభ్యులు ఇప్పుడు అన్ని ముఖ్యమైన సమాచారాన్ని ఒకే చోట యాక్సెస్ చేయవచ్చు. ఇది గందరగోళాన్ని తగ్గిస్తుంది, మొత్తం ప్రక్రియను సులభతరం చేస్తుంది. కొత్త వ్యవస్థ పాత పాస్‌బుక్ పోర్టల్‌పై భారాన్ని కూడా తగ్గిస్తుంది, డిజిటల్ సేవలను సులభతరం చేస్తుంది. ఈ సంస్కరణ జాప్యాలను తగ్గించడం, సభ్యుల సంతృప్తిని పెంచడంపై దృష్టి పెడుతుంది.

ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్‌ను డైరెక్ట్‌గా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు..

ఈ అప్‌డేట్‌లో మరో పెద్ద మార్పు ఏమిటంటే సభ్యులు ఇప్పుడు వారి బదిలీ సర్టిఫికేట్‌ని సభ్యుల పోర్టల్ నుండి నేరుగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఖాతాను ఒక యజమాని కార్యాలయం నుండి మరొక యజమానికి బదిలీ చేసినప్పుడు ఈ సర్టిఫికేట్ జారీ చేస్తారు. గతంలో సభ్యులు ఈ సర్టిఫికేట్‌ను విడిగా అభ్యర్థించాల్సి ఉండేది, కానీ ఇప్పుడు అది ఎప్పుడైనా రూపంలో సులభంగా అందుబాటులో ఉంటుంది. ఈ కొత్త ఫీచర్ సభ్యులు తమ బదిలీ స్థితిని ఆన్‌లైన్‌లో ట్రాక్ చేయడానికి సహాయపడుతుంది. కొత్త ఖాతాలో వారి బ్యాలెన్స్, పని వ్యవధి సరిగ్గా నవీకరించబడిందో లేదో ధృవీకరించడానికి కూడా ఇది వీలు కల్పిస్తుంది. ఇది పారదర్శకతను జోడిస్తుంది, బదిలీ ప్రక్రియపై నమ్మకాన్ని పెంచుతుంది.

### ఆరు సేఫ్టీ బ్యాగులు.. పలు సేఫ్టీ

## నూతన అవతార్‌లో టాటా సుమో..!



దేశీయ ఆటోమొబైల్ రంగం త్వరలో ప్రారంభం కానున్న భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో -2025 కోసం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. పలు పెద్ద కంపెనీలు కొత్త, మోడ్రన్ వాహనాల ఆవిష్కరణకు సిద్ధం అయ్యాయి. అందులో టాటా మోటార్స్ కూడా చేరింది. ఆటో ఎక్స్‌పోలో తన టాటా సుమో -2025 కారును ఆవిష్కరించనున్నది. సుదీర్ఘకాలంగా టాటా సుమో కోసం అందరూ ఎదురు చూస్తున్నారు. టాటా సుమో -2025 కారు ధర కోసం పలువురు సెర్చింగ్ చేశారు కానీ టాటా మోటార్స్ దాని గురించి బయట పెట్టలేదు. టాటా సుమో-2025 ఎస్‌యూవీ నూతన అవతార్‌లో ప్రజల ముందుకు వస్తోంది. ఆరుకు పైగా సేఫ్టీ బ్యాంకు, అడాస్ టెక్నాలజీ, ఈబీడీతోపాటు ఏబీఎస్, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ కంట్రోల్, హిల్ హోల్డ్ అసిస్ట్ వంటి సేఫ్టీ ఫీచర్లు జత చేశారు. టాటా సఫారీ, టాటా హారియర్ తరహాలో టాటా సుమో-2025 స్టైల్ ఉంటుందని భావిస్తున్నారు. ఎల్ఈడీ హెడ్ ల్యాంప్స్‌తోపాటు పలు కలర్ ఆప్షన్లలో రానున్నది. ఎల్ఈడీ టెయిల్ ల్యాంప్స్, ఎల్ఈడీ డీఆర్ఎల్స్ ఉంటాయి. టాటా సుమో 2025 ధర రూ.12 %-% 15 లక్షల (ఎక్స్ షోరూమ్) మధ్య ఉంటుందని వార్తలొస్తున్నాయి. టాటా సుమో %-% 2025 కారు పెట్రోల్ లేదా డీజిల్ ఇంజిన్లతో వస్తుందని తెలుస్తున్నది. ఈ ఏడాది ఆవిష్కరించిన కొత్త కార్లలో టాటా సుమో %-% 2025 గొప్ప కారుగా ఉంటుందని భావిస్తున్నారు. ఈ కారు ధరను వెల్లడించడానికి టాటా మోటార్స్ కొంత సమయం తీసుకుంటుందని సమాచారం.

## రూపాయి బలహీనంతో బంగారం వెండి ధగధగలు



ఫారెక్స్ మార్కెట్లో అమెరికా డాలర్‌పై రూపాయి మారకం విలువ పతనం కావడంతో దేశీయ బులియన్ మార్కెట్లో బంగారం, వెండి ధరలు ధగధగ మెరిశాయి. మంగళవారం దేశ రాజధాని ఢిల్లీలో 99.9 శాతం స్వచ్ఛత గల తులం బంగారం రూ.700 వృద్ధి చెంది రూ.79,700లకు చేరుకున్నది. సోమవారం తులం బంగారం (99.9 శాతం స్వచ్ఛత) ధర రూ.79 వేల వద్ద ముగిసింది. మరోవైపు కిలో వెండి ధర రూ.1300 పుంజుకుని మూడు వారాల గరిష్ట స్థాయి రూ.92,000 వద్ద స్థిర పడింది. సోమవారం కిలో వెండి ధర రూ.90,700 వద్ద నిలిచింది. ఇక 99.5శాతం స్వచ్ఛత గల బంగారం ధర మంగళవారం రూ.700 వృద్ధితో రూ.79,300 వద్ద ముగిసింది. సోమవారం రూ.78,600 వద్ద నిలిచింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో ఫిబ్రవరి డెలివరీ బంగారం తులం ధర రూ.122 పెరిగి రూ.77,280లకు చేరుకున్నది. మార్చి డెలివరీ కిలో వెండి ధర రూ.551 పుంజుకుని రూ.91,105 వద్ద ముగిసింది. అంతర్జాతీయ మార్కెట్లో కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్‌లో ఔన్స్ బంగారం ధర 0.28 శాతం వృద్ధితో 2654.90 డాలర్లు పలికింది. కామెక్స్ సిల్వర్ ఫ్యూచర్స్‌లో ఔన్స్ వెండి ధర 0.73 శాతం పెరిగి 30.81 డాలర్లకు చేరింది.

## ఎంజీ విండ్సార్ ఈవీ ధరలు పెంచిన ఎంజీ మోటార్ ఫ్రీ చార్జింగ్‌కూ ఇక రాంరాం



జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా తన పాపులర్ ఈవీ విండ్సార్ ధరలు పెంచేసింది. అన్ని వేరియంట్లపై రూ.50 వేల చొప్పున పెంచుతున్నట్లు ప్రకటించింది. దీంతో విండ్సార్ ఈవీ ఇంట్రడ్యూసరీ ధరలకు తెర దించింది. అలాగే ఫ్రీ-చార్జింగ్ బెనిఫిట్లకు కూడా రాంరాం చెప్పేసింది. విండ్సార్ ఈవీ కారును మార్కెట్లో ఆవిష్కరించినప్పుడే తొలి 10 వేల కార్లు / డిసెంబర్ నెలాఖరు వరకూ ఇంట్రడ్యూసరీ ధరలను జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటార్స్ ప్రకటించింది. 2024 డిసెంబర్ నెలాఖరుకల్లా పది వేల యూనిట్లు విక్రయించిన మైలురాయిని చేరుకుంది. తాజాగా ధరల సవరణతో జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటార్స్ విండ్సార్ ఈవీ కారు ధర ఎక్సైట్ వేరియంట్ రూ.13.99 లక్షల (ఎక్స్ షోరూమ్) నుంచి ప్రారంభమవుతుంది. మిడ్ లెవల్ ఎక్స్‌క్లూజివ్ ట్రిమ్ రూ.14.99లక్షలు, టాప్ స్పెక్ ఎస్సెన్స్ వేరియంట్ రూ.15.99 లక్షలు (ఎక్స్ షోరూమ్) పలుకుతుంది. కాంప్లిమెంటరీ చార్జింగ్ ఆఫర్‌లో భాగంగా విండ్సార్ ఈవీ కార్లు తొలుత కొనుగోలు చేసిన కస్టమర్లకు ఎంజీ ఈ-హబ్ యాప్ ద్వారా ఫ్రీగా చార్జింగ్ వసతి కల్పించింది జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటార్. కానీ ఈ ఆఫర్‌ను ఉపసంహరిస్తున్నట్లు స్పష్టం చేసింది. తొలి విండ్సార్ ఈవీ కారు యజమానికి జీవిత కాల వారంటీ అందిస్తున్నట్లు తెలిపింది. తదుపరి కొనుగోలు చేసిన వారికి ఎనిమిదేండ్లు లేదా 1.60లక్షల కి.మీ వరకూ వారంటీ అందిస్తున్నది. 38 కిలోవాట్ల బ్యాటరీతో 136 పీఎస్ విద్యుత్, 200 ఎన్ఎం టార్క్ వెలువరిస్తుంది. సింగిల్ చార్జింగ్‌తో 331 కి.మీ దూరం ప్రయాణిస్తుంది. బహుళ చార్జింగ్ ఆప్షన్లకు విండ్సార్ ఈవీ కారు మద్దతుగా ఉంటుంది. డీసీ ఫాస్ట్ చార్జింగ్ తో కేవలం 55 నిమిషాల్లో 10-80 శాతం చార్జింగ్ అవుతుంది. కన్వీనియంట్ చార్జింగ్ కోసం పోర్టబుల్ చార్జర్ అండ్ ఆప్షనల్ హోం వాల్ బాక్స్ ఉంటాయి. మార్కెట్లో ఆవిష్కరించిన మూడు నెలల్లోనే 10,045 యూనిట్ల విక్రయంతో విండ్సార్ ఈవీ పాపులారిటీ సంపాదించుకుంది. గత నెలలోనే 7,516 యూనిట్లు విక్రయించింది. 2023తో పోలిస్తే 55శాతం వృద్ధి సాధించినట్లయింది. కంపెనీ మొత్తం ఈవీ కార్ల విక్రయంలో ఇది 70 శాతం పై చిలుకే

## లిస్టింగ్‌లోనే అదరగొట్టిన ఇండోఫామ్ సంస్థ షేర్ 20.18 శాతం వృద్ధి



వ్యవసాయ పరికరాల తయారీ సంస్థ ఇండో ఫామ్ ఎక్విప్‌మెంట్ షేర్లు మంగళవారం దేశీయ స్టాక్ మార్కెట్లలో లిస్టయ్యాయి. గత వారం ఐపీఓ ద్వారా ఇండో ఫామ్ ఎక్విప్‌మెంట్ దేశీయ స్టాక్ మార్కెట్లలో ఎంటరైంది. ఇష్యూ షేర్ ధర రూ.215 కాగా, మంగళవారం దేశీయ స్టాక్ మార్కెట్లలో 20 శాతానికి పైగా విలువతో ట్రేడయింది. బీఎస్ఈలో 20.18 శాతం వృద్ధితో రూ.258.60 వద్ద ట్రేడ్ ప్రారంభమైంది. తదుపరి 33.44 శాతం వృద్ధితో షేర్ రూ.289.60 పలికింది. మరోవైపు, ఎన్ఎస్ఈలో 19 శాతం పుంజుకుని రూ.256 వద్ద ప్రారంభమైంది. కంపెనీ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.1,355.30 కోట్ల వద్ద స్థిర పడింది. గత వారం ముగిసిన ఇండోఫామ్ ఎక్విప్‌మెంట్ ఐపీఓలో ఇన్వెస్టర్లు 227.57 రెట్లు బిడ్లు దాఖలు చేశారు. గురువారం నాడు ఈ సంస్థ ఐపీఓ ముగిసింది. రూ.204-215 మధ్య ఖరారైన షేర్ ప్రైస్ బాండ్‌తో రూ.260 కోట్ల నిధుల సేకరణ లక్ష్యంతో ఇండోఫామ్ ఎక్విప్‌మెంట్ ఐపీఓకు వెళ్లింది. ఇందులో తాజాగా 86 లక్షల వాటాల జారీ ద్వారా, ప్రమోటర్ రణ్‌బీర్ సింగ్ ఖాండ్వాలియాకు చెందిన 35 లక్షల షేర్లను ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) ద్వారా విక్రయించింది. ఐపీఓ ద్వారా సేకరించిన నిధులను కంపెనీ విస్తరణకు వినియోగిస్తామని తెలిపింది ఇండోఫామ్.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com